CELEBRATING 11TH YEAR ANNIVERSARY

ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 38 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : హైదరాబాద్ శనివారం 20 డిసెంబర్ 2025 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 38 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : HYDERABAD SAT 20 DECEMBER 2025 PRICE : 1/- RS

Simultaneously Published form : Hyderabad, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur

# తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టండి

## నెదర్లాండ్స్ ఎన్ఆర్ఐలకు ఎంపీ వంశీకృష్ణ పిలుపు

- తెలంగాణ ప్రపంచదేశాలకు మార్గదర్శకం
- దేశాభివృద్ధిలో 'విశాక' కీలకపాత్ర
- బిల్డింగ్ నిర్మాణ మెటీరియల్, రూఫ్స్,
- సోలార్ రంగంలోనూ అద్భుతాలు
- సృష్టిస్తున్నామన్న పెద్దపల్లి ఎంపీ



**హైదరాబాద్ పెన్ పవర్:**పెట్టుబడుల రంగంలో భవిష్యత్ ఇండియాదేనని అన్నారు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ. పారిశ్రామిక, ఇతర రంగాల్లో పెట్టుబడులకు గమ్యస్థానం భారత్ అని అన్నారు. వికసిత్ భారత్ -2047 రోడ్ మ్యాప్ ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా మారిందని.. ఈ దశలో తెలంగాణ రైజింగ్ సమ్మిట్ ఇన్వెస్టర్లను ఆకర్షించిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. శుక్రవారం (డిసెంబర్ 19) ఢిల్లీలో నెదర్లాండ్స్ NRI లు స్థాపించిన ఫౌండేషన్ ఫర్ క్రిటికల్ ఛాయిసెస్ ఫర్ ఇండియా(FCCI) ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ కు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన.. ఎన్నారైలను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలనీ ఈ సందర్భంగా ఎన్నారైలకు పిలుపునిచ్చారు ఎంపీ వంశీకృష్ణ. నెదర్లాండ్స్- భారత్ బంధం విడదీయలేనిదని.. పారిశ్రామిక విప్లవాన్ని సృష్టిస్తున్న FCCI సభ్యుల శ్రమ మరవలేనిదని కొనియాడారు. FCCI ద్వారా దేశ రుణం తీర్చుకునేలా కార్యక్రమాలు చేపట్టడం గర్వ కారణమని అన్నారు. దేశ అభివృద్ధిలో విశాఖ ఇండస్ట్రీస్ సైతం తనవంతు పాత్ర పోషిస్తోందని ఈ సందర్భంగా ఎంపీ చెప్పారు. ప్రస్తుతం దేశంలో కాలుష్యం తో పాటు పర్యావరణ సమస్యలు ఇబ్బంది పెడుతున్నాయని అన్నారు. పర్యావరణ హితమైన ఉత్పత్తులనే విశాఖ ప్రోత్సహిస్తోందని తెలిపారు. బిల్డింగ్ నిర్మాణ మెటీరియల్, రూఫ్స్, సోలార్ రంగంలోనూ అద్భుతాలు సృష్టిస్తున్నామని చెప్పారు. విశాఖ ఇండస్ట్రీస్ సోలార్ టైల్స్ యూఎస్ పేటెంట్ ను దక్కించుకుందని గుర్తు చేశారు.

**వికసిత్ భారత్‌లో మా వంతు పాత్ర పోషిస్తున్నాం..**

వికసిత్ భారత్ లో తమ వంతు పాత్ర ను పోషిస్తున్నట్లు చెప్పారు ఎన్నారైలు. FCCI ఏర్పాటు చేసి 45 ఏండ్లు అవుతోందని.. అలాగే ఈ ఏడాదికి ఇండియా- నెదర్లాండ్స్ మైత్రికి 75 ఏండ్లు నిండనున్నాయని తెలిపారు. ఈ దిశలో భారత సంతతి వారిగా దేశ అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని ఈ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసినట్లు FCCI వైస్ ప్రెసిడెంట్ ప్రమోద్ అగర్వాల్ తెలిపారు. పెట్టుబడుల్లో భారత్, ప్రధానంగా తెలంగాణలు గమ్యస్థానాలుగా నిలిచాయని ఆయన అన్నారు. ఎంపీ గడ్డం వంశీకృష్ణ సైతం ప్యానెల్ చర్చలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వ పెట్టుబడి పాలసీని వివరించినట్లు చెప్పారు. పర్యావరణ హితంగా విశాఖ సంస్థ తీసుకువచ్చిన ఉత్పత్తులు అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు.తెలంగాణ బిడ్డగా FCCI లో భాగస్వామ్యం కావడం గర్వంగా ఉందన్నారు FCCI సభ్యులు సముద్రాల సాయి కిరణ్. నెదర్లాండ్స్ లో పారిశ్రామిక వేత్తగా రాణిస్తున్నట్లు చెప్పారు. మారుతున్న కాలంలో తెలంగాణ పెట్టుబడులకు గమ్య స్థానంగా నిలుస్తోందని కొనియాడారు.

ఢిల్లీలో జరుగుతున్న రెండు రోజుల (డిసెంబర్ 19,20) కాన్ఫరెన్స్ లో నెదర్లాండ్స్ ఎన్నారైలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణను సత్కరించారు ఎఫ్ సీసీఐ ప్రెసిడెంట్ అడ్వకేట్ జస్బీర్ సింగ్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రమోద్ అగర్వాల్. ఇండియా డయస్పోరా: డెడికేటెడ్ టు ది ప్రోగ్రెస్ ఆఫ్ ఇండియా.. అంజెడ అంశంపై ప్రసంగించారు ఎంపీ గడ్డం వంశీకృష్ణ.

## బెట్టింగ్ యాప్స్ కేసు...

### క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఊతప్ప ఆస్తులు అటాచ్ చేసిన ఈడీ



- అక్రమ బెట్టింగ్ యాప్ కేసులో పలువురు ప్రముఖుల ఆస్తులు జప్తు
- మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఊతప్ప ఆస్తులను అటాచ్ చేసిన ఈడీ
- నటుడు సోనూ సూద్, మాజీ ఎంపీ మిమీ చక్రవర్తి ఆస్తులు కూడా సీజ్
- రూ.1000 కోట్లకు పైగా విలువైన 1%ఇ-ఎవ్% మనీలాండరింగ్ కేసులో చర్యలు

వివరాలు 2లో..

## వయనాడ్ అడవుల్లో దొరికే మూలికను వాడుతున్నాను:

### మోదీ సహా ఎంపీలతో ప్రియాంక గాంధీ చర్చ



- సమావేశాలు ముగిసిన అనంతరం ఎంపీలకు స్పీకర్ తేనీటి విందు
- ఆ మూలిక వల్ల తనకు అలర్జీ సమస్యలు పూర్తిగా తగ్గిపోయాయన్న ప్రియాంక
- వీబీ-జీ రామ్ జీ బిల్లును అర్ధరాత్రి ఆమోదించడంపై ఎంపీల ప్రశ్న
- ప్రతిపక్షాల గొంతులు అలసిపోవద్దని తాను కోరుకున్నానని మోదీ సరదా వ్యాఖ్య

వివరాలు 2లో..

### అదే నిజమైతే 10 మంది ఎమ్మెల్యేలతో

## రాజీనామా చేయించు

### రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్



- 66 శాతం ప్రజలు కాంగ్రెస్‌తోనే ఉన్నారని రేవంత్ రెడ్డి చెప్పారన్న కేటీఆర్
- అదే నిజమైతే 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు రావాలని సవాల్
- ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సిరిసిల్లలో కాంగ్రెస్ 10 సీట్లు గెలవలేదన్న కేటీఆర్
- ఇప్పుడు బీఆర్ఎస్ 80 గ్రామాల్లో గెలిచిందన్న కేటీఆర్

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. రాష్ట్రంలో 66 శాతం ప్రజలు కాంగ్రెస్‌తోనే ఉన్నారని రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనను ఆయన తప్పుబట్టారు. నిజంగా అంత మద్దతు ఉంటే, బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో

వివరాలు 2లో..

## ఆస్ట్రేలియాలో కాల్పులతో హైదరాబాద్‌కు సంబంధం లేదు




- బోండీ బీచ్‌లో కాల్పులు జరిగిన సాజిద్ అక్రమ్
- సాజిద్ అక్రమ్ హైదరాబాదీయే కానీ ఉగ్ర ఘటనతో నగరానికి సంబంధం లేదన్న శివధర్ రెడ్డి
- 1998లో ఉన్నతవిద్యాభ్యాసం కోసం వెళ్లి అక్కడే స్థిరపడినట్లు వెల్లడి

వివరాలు 2లో..

## బంగ్లాదేశ్‌లో దారుణం..

### హిందూ యువకుడిని కొట్టి చంపి, దహనం చేసిన అల్లరిమూక



- బంగ్లాదేశ్ వ్యాప్తంగా కొనసాగుతున్న హింసాత్మక ఘటనలు
- దైవదూషణ ఆరోపణలతో హిందూ యువకుడి హత్య
- మమతా బెనర్జీపై బీజేపీ తీవ్ర వ్యాఖ్యలు

**హైదరాబాద్ పెన్ పవర్:**బంగ్లాదేశ్‌లో దారుణ ఘటన చోటుచేసుకుంది. దైవదూషణకు పాల్పడ్డాడన్న ఆరోపణలతో దీపు చంద్ర దాస్ అనే హిందూ యువకుడిని అల్లరిమూక అత్యంత కిరాతకంగా కొట్టి చంపింది. అనంతరం అతని మృతదేహాన్ని ఓ చెట్టుకు కట్టేసి నిప్పంటించింది. మైమెన్‌సింగ్ జిల్లాలోని భలుకా ప్రాంతంలో జరిగిన ఈ అమానుష ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో తీవ్ర కలకలం రేగింది.వివరాల్లోకి వెళితే... భలుకా ప్రాంతంలో నివాసముంటున్న దీపు చంద్ర దాస్ స్థానికంగా ఓ గార్మెంట్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్నాడు. గురువారం రాత్రి మహమ్మద్ ప్రవక్తపై అతడు అనుచిత వ్యాఖ్యలు చేశాడనే ఆరోపణలు వ్యాపించాయి. దీంతో ఎలాంటి విచారణ చేపట్టకుండానే,

వివరాలు 2లో..

## మావోయిస్టు పార్టీకి బిగ్ షాక్..

### తెలంగాణ పోలీసుల ఎదుట 41 మంది లొంగుబాటు



**హైదరాబాద్ పెన్ పవర్:**మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. శుక్రవారం (డిసెంబర్19) తెలంగాణ కేడర్ కు చెందిన 41 మంది మావోయిస్టులు పార్టీని వీడి జనజీవన స్రవంతిలో కలిసిపోయారు. తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయారు. 41 మంది కేడర్లు ఒకేసారి లొంగిపోవడం ఆ పార్టీకి తీరని లోటుగా అభివర్ణిస్తున్నారు. డివిజనల్ కమిటీ సభ్యులు (DVCMs), PLGA కంపెనీ కమిటీ సభ్యులు లొంగుబాటులో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మొత్తం 24 ఆయుధాలు పోలీసులకు అప్పగించారు. అందులో స్వాధీనం చేసుకున్న ఆయుధాల్లో AK-47, INSAS, SLR, LMG, BGL గన్స్ ఉన్నట్లు

వివరాలు 2లో..

## గ్రీన్ కార్డ్ లాటరీని నిలిపివేసిన ట్రంప్..

### కాల్పుల ఘటనతో సంచలన నిర్ణయం




- వలస విధానంపై ట్రంప్ మరో కఠిన వైఖరి
- అమెరికాలో గ్రీన్ కార్డ్ లాటరీ కార్యక్రమాన్ని నిలిపివేసిన ట్రంప్
- చాలా కాలంగా గ్రీన్ కార్డ్ లాటరీని వ్యతిరేకిస్తున్న ట్రంప్

**హైదరాబాద్ పెన్ పవర్:**వలస విధానంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. బ్రౌన్, ఎంఐటీ యూనివర్సిటీల్లో కాల్పులకు పాల్పడిన నిందితుడు లాటరీ వీసా ద్వారానే దేశంలోకి ప్రవేశించాడని

వివరాలు 2లో..

## హైదరాబాద్ ఓల్డ్ సిటీలో రూ.400 కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా



- పాతబస్తీలో 7 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం
- భూమి విలువ రూ.400 కోట్లు ఉంటుందని అంచనా
- దశాబ్దాలుగా కబ్జాలో ఉంచిన వారిని ఖాళీ చేయించిన అధికారులు
- హైడ్రా చర్యలపై స్థానిక ప్రజల హర్షం
- చెరువు, నాలాలను కూడా పునరుద్ధరించాలని విజ్ఞప్తి

వివరాలు 2లో..

## ఉద్యోగ అభ్యర్థుల నిజాయతీకి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి




- హైదరాబాద్‌లో పీఎస్‌సీ చైర్మన్ల జాతీయ సదస్సును ప్రారంభించిన రాష్ట్రపతి ముర్ము
- నైపుణ్యం లేకపోయినా శిక్షణతో మెరుగుపరచవచ్చు, నిజాయతీ లోపిస్తే కష్టమని వ్యాఖ్యలు
- అణగారిన వర్గాలకు సేవ చేయాలనే దృక్పథం అభ్యర్థుల్లో ఉండాలని సూచన

వివరాలు 2లో..

## అదృష్టం ఉంటే త్వరలోనే మంచి పదవి వస్తుంది

- మంత్రి పదవిపై మరోసారి కీలక వ్యాఖ్యలు చేసిన రాజగోపాల్ రెడ్డి
- పదవి రావడం లేదని గతంలో పలుమార్లు అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే
- తాజా వ్యాఖ్యలతో అధిష్ఠానం నుంచి సంకేతాలు అందాయా అనే చర్చ

వివరాలు 2లో..



# హైదరాబాద్ ఓల్డ్ సిటీలో రూ.400 కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా

హైదరాబాద్ పాతబస్తీలో దశాబ్దాలుగా కబ్జాలో ఉన్న అత్యంత విలువైన ప్రభుత్వ భూమికి విముక్తి లభించింది. సుమారు రూ.400 కోట్ల విలువైన 7 ఎకరాల స్థలాన్ని హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ అండ్ రీసెర్చ్ అథారిటీ (హైడ్రా) శుక్రవారం స్వాధీనం చేసుకుంది. కోర్టు కేసులు, పోలీసు ఫిర్యాదులను సైతం లెక్కచేయకుండా ఆక్రమణదారులు ఏర్పాటు చేసిన ఇనుప రేకుల ప్రహరీని తొలగించి, ఆ స్థలం ప్రభుత్వానిదని బోర్డులు ఏర్పాటు చేశారు.బండ్లగూడ మండలం, కందికల్ గ్రామంలోని మహమ్మద్‌నగర్-లలితాబాగ్ ప్రాంతంలో సర్వే నంబర్ 28లో మొత్తం 9.11 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో ఇప్పటికే 2 ఎకరాలు కబ్జాకు గురై నివాసాలు వెలిశాయి. మిగిలిన 7 ఎకరాలను ఆర్. వెంకటేష్ కుటుంబ సభ్యులు, వారి నుంచి కొనుగోలు చేశానని

చెబుతున్న పట్టాభి రామిరెడ్డి తమ ఆధీనంలో ఉంచుకున్నారు. సర్వే ఆఫ్ ఇండియా మ్యాపుల ప్రకారం ఇక్కడ ఒక చెరువు ఉండేదని, దానిని కబ్జాదారులు మట్టితో పూడ్చివేశారని అధికారులు గుర్తించారు.ఈ ఆక్రమణలపై గతంలో రెవెన్యూ అధికారులు భవానీ నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేశారు. ప్రభుత్వ భూమిని తమదని వాదిస్తూ కోర్టు సమయాన్ని వృథా చేసినందుకు ఆక్రమణదారులకు న్యాయస్థానం కోటి రూపాయల జరిమానా కూడా విధించింది. అయినప్పటికీ వారు భూమిని ఖాళీ చేయలేదు.తాజాగా హైడ్రా అధికారులు పోలీసు బందోబస్తు మధ్య కబ్జాదారుల చెర

నుంచి భూమిని విడిపించారు. ఈ చర్యపై స్థానికులు, కుమ్మరివాడి పీస్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్‌కు వారు ధన్యవాదాలు తెలిపారు. ఆక్రమణ దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇక్కడి చెరువు, నాలాలను పునరుద్ధరిస్తే వరద ముప్పు తప్పుతుందని స్థానికులు కోరుతున్నారు.

# ఎడిటర్ వ్యూ

## గెలిచినా.. ఓడినా అప్పులే మిగిలాయి

తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్ ఎన్నికలు ముగిశాయి. గ్రామాల్లో నినాదాలు ఆగిపోయాయి. విజయసంబరాలు కూడా చేశారు. కానీ ఎన్నికల తర్వాత గ్రామాల్లో నెలకొన్న నిశ్శబ్దం ఆనందాన్ని కాదు, ఆందోళనను ప్రతిబింబిస్తోంది.ఆ నిశ్శబ్దంలో వినిపిస్తున్నది అభివృద్ధి చర్చ కాదు అప్పుల లెక్కల మాట.... ఎవరితో ఎన్ని దబ్బులు తెచ్చినాము, ఎంత బంగారం తాకట్టు పెట్టినాము, అనే ఆలోచన వెంటాడుతున్నది.. ఈ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచినా ఓడినా అభ్యర్థులందరూ ఇప్పుడు ఒకే మానసిక వేదన ఎదుర్కొంటున్నారు. గెలిచినా ఓడినా ఎన్నికల్లో పెట్టిన పెట్టుబడి భారమే కళ్లకు కనిపిస్తుంది. గ్రామానికి సేవ చేయాలనే ఆశయం వెనక్కి నెగ్గి, "పెట్టుబడి ఎలా భరించాలి" అనే మానసిక ప్రశ్నే రాజకీయ చర్చల కేంద్రంగా మారింది. గెలిచిన సర్పంచ్‌లకు పదవి లభించినా, ఆ పదవితో పాటు వచ్చినది ఊరట కాదు. ఎన్నికల్లో పెట్టిన ఖర్చును తిరిగి చెల్లించాలనే ఒత్తిడి గ్రామ పాలనపై మొదటి నీడగా పడుతోంది. అభివృద్ధి ప్రణాళికలు ఆలోచించేలోపే, అప్పులు చేసిన లెక్కలే ముందుకు వస్తున్నాయి. ఫలితంగా గ్రామ అవసరాల కంటే ఆర్థిక ఒత్తిడే నిర్ణయాలను ప్రభావితం చేసే పరిస్థితి ఏర్పడుతోంది. ఓడిపోయిన అభ్యర్థుల పరిస్థితి మరింత బాధాకరం. ఎన్నికల్లో పెట్టిన పెట్టుబడి తిరిగి రాకపోవడం, అప్పుల ఒత్తిడి, గ్రామంలో తల ఎత్తుకోలేని పరిస్థితి ఇవన్నీ వారిని లోపల నుంచి నలిపేస్తున్నాయి. పోలింగ్ కంటే ముందు రోజులు, పోలింగ్ జరిగిన తర్వాత కూడా అభ్యర్థుల దగ్గరకి వెళ్లి దబ్బులు అడిగి తీసుకెళ్లిన సంఘటనలు ప్రతి గ్రామంలో ఉన్నాయి. ఇది రాజకీయ ఓటమి కాదుబీ సామాజిక సంక్షోభం. తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి ఖమ్మం జిల్లా సహా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఎన్నికల తర్వాత ఇదే దృశ్యం కనిపిస్తోంది. గ్రామాల్లో అభివృద్ధి ప్రణాళికల చర్చలు క్రమంగా కనుమరుగవుతున్నాయి. వాటి స్థానంలో అప్పుల చర్చలు, ఖర్చుల లెక్కలే వినిపిస్తున్నాయి. ప్రజలు కూడా గెలిచిన నాయకుడి వద్ద అభివృద్ధిని ప్రశ్నించడానికి సంకోచిస్తారు. ఈ పరిస్థితి వ్యక్తుల వైఫల్యం కాదు. ఇది పెట్టుబడి రాజకీయాల ప్రత్యక్ష ఫలితంగా భావించాలి. ఎన్నికల్లో పెట్టుబడి పెట్టినప్పుడు, ఆ పెట్టుబడికి లాభం రావాలనే ఆలోచన సహజంగా ప్రతి మనిషికి వస్తుంది. ఆ లాభం అభివృద్ధి ద్వారా కాదు లావాదేవీల ద్వారా వచ్చే ప్రమాదమే ఎక్కువ. సర్పంచ్ ఎన్నికలు ముగిసిన తర్వాత గెలిచినవారు, ఓడినవారు ఇద్దరూ బాధితులైతే, ఈ ఎన్నికల్లో నిజంగా ఓడిపోతున్నది గ్రామాభివృద్ధే అనేది నిజం. గ్రామ రాజ్యం అప్పుల భారంతో క్రమంగా క్షీణిస్తోంది. సర్పంచ్ ఎన్నికలు సేవకు వేదికగా తిరిగి మారాలంటే, ఖర్చుల రాజకీయాలకు ముగింపు పలకాల్సిందే. లేకపోతే ప్రతి ఎన్నిక తర్వాత ఇదే దీనగాథ గెలుపు లేని ఓటమి గ్రామాల మీద , ఆ గ్రామాల అభివృద్ధి మీద ఉంటుంది. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ఒక సర్పంచ్ అభ్యర్థి తన ప్రత్యర్థి విపరీతంగా దబ్బులు పంచుతున్నాడని, తనకు ఓటమి తప్పదని భావించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన ప్రజాస్వామ్యంలో ఎన్నికల పరిస్థితిని కళ్లకు కట్టేలా ఉంది. ... ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో నేను ఒక జర్నలిస్టుగా ప్రత్యక్షంగా చూసాను. కనుక వారి ఆవేదన అర్థం చేసుకున్నాను. గ్రామ ప్రజాస్వామ్యం నేడు అప్పుల భారంతో కుంగిపోతోంది. సర్పంచ్ ఎన్నికల్లో పెరుగుతున్న పెట్టుబడి రాజకీయాలు అభివృద్ధి ఆలోచనను మూలకు నెట్టేస్తున్నాయి. రాజకీయ నాయకులు, పాలకులు ఈ వాస్తవాన్ని నిర్లక్ష్యం చేస్తే దాని మూల్యం గ్రామాలే చెల్లించాలి. ఎన్నికల ఖర్చులపై కఠిన నియంత్రణలు అమలు చేయడం, అక్రమాలకు రాజకీయ రక్షణను పూర్తిగా తొలగించడం, ఖర్చులపై పారదర్శకత తీసుకురావడం తప్పనిసరి కావాలి. రాబోయే ఎంపీటీసీ, జెడ్ పి టి సి, మునిసిపల్ ఎన్నికలలో మార్పు తెచ్చే దిశగా అధికారులు, పాలకులు చొరవ తీసుకోవాల్సిన తరుణ ఆసన్నమైంది. ఎన్నికలు ముగిశాక గెలిచినవారు,ఓడినవారు ఇద్దరూ బాధితులుగా మారితే, అది ప్రజాస్వామ్యానికి పరాజయం. ఈ పరిస్థితి మారాల్సిందే. మార్పు మాటల్లో కాదు నిర్ణయాల్లో కనిపించాలి. గ్రామ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే, ఈ హెచ్చరికను ఇప్పుడే గంభీరంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఆస్ట్రేలియాలో కాల్పులతో హైదరాబాద్‌కు సంబంధం లేదు

ఆస్ట్రేలియాలోని బోండీ బీచ్‌లో కాల్పులకు పాల్పడిన సాజిద్ అక్రమ్ హైదరాబాద్‌కు చెందినవాడే అయినప్పటికీ, ఆ ఉగ్ర ఘటనతో హైదరాబాద్‌కు సంబంధం లేదని తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆస్ట్రేలియాలో యూదులపై కాల్పులు జరిపిన వారిలో సాజిద్ అక్రమ్‌కు హైదరాబాద్ మూలాలు ఉన్నట్లు బయటపడింది. పాతబస్తీకి చెందిన అతడు 1998లో ఉన్నత విద్యాభ్యాసం కోసం ఆస్ట్రేలియా వెళ్లి, అక్కడే యూరోపియన్ మూలాలున్న వెనెరా గ్రాసో అనే మహిళను వివాహం చేసుకొని స్థిరపడ్డాడు.సాజిద్‌కు హైదరాబాద్ మూలాలు ఉండటంతో, ఈ కాల్పుల ఘటనపై డీజీపీ మరోసారి స్పందించారు. 1998లో ఉపాధి కోసం ఆస్ట్రేలియా వెళ్లిన సాజిద్ అక్రమ్ ఆరుసార్లు భారత్ వచ్చాడని, ఆస్ట్రేలియాలోనే యూరోపియన్ యువతిని వివాహం చేసుకున్న తర్వాత 1998లో భార్యతో పాటు ఒకసారి హైదరాబాద్‌కు వచ్చాడని వెల్లడించారు. 2004, 2009, 2011, 2016లో ఆయన వచ్చాడని అన్నారు. 2016లో ప్రాపర్టీ సెటిల్‌మెంట్ కోసం వచ్చాడని, 2022లో చివరిసారి తల్లి, సోదరిని చూడటం కోసం వచ్చాడని తెలిపారు.

కాగా, బోండీ బీచ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 16 మంది మృతి చెందారు.

# అదృష్టం ఉంటే త్వరలోనే మంచి పదవి వస్తుందని కోమటిరెడ్డి ధీమా

కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన మంత్రి పదవి ఆశలపై మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అదృష్టం ఉంటే తనకు త్వరలోనే మంచి పదవి లభిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇన్ని రోజులు ఓపిక పట్టానని, త్వరలోనే మంత్రిని అవుతానని ఆయన అన్నారు. ఆయన తాజా వ్యాఖ్యలతో మంత్రి పదవి అంశం మళ్లీ చర్చనీయాంశంగా మారింది.చాలాకాలంగా మంత్రి పదవిని ఆశిస్తున్న రాజగోపాల్ రెడ్డి, ఈ విషయంపై పలుమార్లు బహిరంగంగానే తన అసంతృప్తిని వెళ్లగక్కారు. కాంగ్రెస్ పార్టీలో చేరే సమయంలో అధిష్ఠానం తనకు మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చిందని, కానీ ఇప్పటివరకు అది నెరవేరలేదని గతంలో మీడియా సమావేశాల్లో వ్యాఖ్యానించారు. పార్టీలోని పరిణామాలపై కూడా కొన్ని సందర్భాల్లో ఆయన వివాదాస్పదంగా మాట్లాడారు.

ఎమ్మెల్యేగా తన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నానని, అదే మంత్రి పదవి లభిస్తే నియోజకవర్గాన్ని మరింత వేగంగా అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయపడుతున్నారు. అయితే, గతంలో అసహనంతో మాట్లాడిన ఆయన, ఇప్పుడు సానుకూల ధోరణితో మాట్లాడుతుండడంతో రాజకీయ వర్గాల్లో కొత్త చర్చ మొదలైంది. అధిష్ఠానం నుంచి మంత్రి పదవిపై ఆయనకు ఏమైనా సానుకూల సంకేతాలు అందాయా? అనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

# అదే నిజమైతే 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించు

- మొదటి పేజి తరువాయి

చేరిన 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. అప్పుడు తెలంగాణ ప్రజానీకం ఎవరి వైపు ఉందో తెలుస్తుందన్నారు.

సిరిసిల్ల నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కనీసం 10 సీట్లు కూడా గెలవలేదని గుర్తు చేశారు. కానీ, ఇప్పుడు బీఆర్ఎస్ 80 గ్రామాల్లో విజయం సాధించిందన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిశాయి కాబట్టి, ఎన్నికల నాటి విభేదాలను పక్కన పెట్టి కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.సిరిసిల్లలో ఉన్న 57 ఎంపీటీసీ స్థానాలను గెలుచుకునేలా కార్యకర్తలు కృషి చేయాలని కేటీఆర్ సూచించారు. కాంగ్రెస్‌పై ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ గెలుపును చూసి కాంగ్రెస్ ఆందోళన చెందుతోందని ఆయన అన్నారు. ఓటమి పాలైన అభ్యర్థులు ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట మార్చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలాగే ఫిరాయింపు ఎమ్మెల్యేలు కూడా మాటలు మారుస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లో చేరానని కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి చెప్పారని గుర్తు చేశారు. ఇప్పుడు మాటమార్చి బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నామని చెబుతున్నారని విమర్శించారు. ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని పరిస్థితిలో కడియం, పోచారం ఉన్నారని ఎద్దేవా చేశారు. స్వార్థపూరిత పదవుల కోసం వారు పాకులాడుతున్నారని ఆరోపించారు.గెలుపు కోసం కాంగ్రెస్ ఎన్ని అరాచకాలు చేసినా ప్రజలు మాత్రం బీఆర్ఎస్ వెంటే ఉన్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా రెపరెపలాడటమే దీనికి నిదర్శనమని పేర్కొన్నారు. సర్పంచ్ అయినా, ఎమ్మెల్యే, ఎంపీలు అయినా ప్రజల కోసమే పనిచేయాలని సూచించారు. ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు చేయాలన్నారు. గ్రామ పంచాయతీ నిధులు ఫైనాన్స్ కమిషన్ నుంచి వస్తాయని, వాటిని ఆపే అధికారం ముఖ్యమంత్రితో సహా ఎవరికీ లేదని తేల్చి చెప్పారు.ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు వచ్చినప్పుడు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మాదిరిగానే పోరాడదామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జనవరిలో ఎన్నికలు వస్తే ఆ దిశగా ముందుకు సాగుదామని, లేదంటే బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు, కొత్త గ్రామ, మండల, జిల్లా కమిటీలను వేసుకుందామని తెలిపారు. యువతకు, సీనియర్లకు సమానంగా అవకాశాలు కల్పిద్దామని ఆయన పేర్కొన్నారు.

# మావోయిస్టు పార్టీకి బిగ్ షాక్.. తెలంగాణ పోలీసుల ఎదుట 41 మంది లొంగుబాటు

- మొదటి పేజి తరువాయి

పోలీసులు తెలిపారు.దశాబ్దాలుగా అజ్ఞాతంలో పనిచేసిన కేడర్లు జన జీవన స్రవంతిలో కలిసిపోవడం మంచి పరిణామంగా పోలీసులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇది సీపీఐ (మావోయిస్టు) పార్టీకి భారీ ఎదురుదెబ్బగా పోలీసుల అంచనా వేస్తున్నారు.గత కొద్దిరోజులుగా మావోయిస్టు పార్టీలో సంస్థాగత వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. క్యాడర్లలో మనోధైర్యం తగ్గిపోవడం లొంగుబాట్లకు ప్రధాన కారణం., నాయకత్వంపై నమ్మకం కోల్పోవడం వల్లే వరుస లొంగుబాట్లు జరుగుతున్నట్లు పోలీసులు చెబుతున్నారు. 2025 అక్టోబర్ 21న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు సభ్యులు జనజీవనస్రవంతి లో చేరాలని పిలుపునిచ్చారు. ఆ పిలుపుకు సానుకూల స్పందనగా మావోయిస్టు పార్టీకి చెందిన PLGA బెటాలియన్, ఇతర సాయుధ దళాల్లో పనిచేస్తున్న కేడర్లు లొంగిపోయారు. మొత్తం 41 మంది అజ్ఞాత మావోయిస్టు కేడర్లు పార్టీని విడిచిపెట్టి ప్రధాన జనజీవనంలో కలిశారు. లొంగుబాటు చేసినవారు హింసాత్మక మార్గాన్ని విడిచి, ప్రజాస్వామ్య వ్యవస్థలో భాగస్వాములయ్యేందుకు సిద్ధమయ్యారు. ఈ చర్య రాష్ట్ర అభివృద్ధి, శాంతి భద్రతలు, ప్రజల సంక్షేమ కార్యక్రమాలకు బలాన్ని చేకూర్చే కీలక ముందడుగుగా భావిస్తున్నామని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు.

# వయనాడ్ అడవుల్లో దొరికే మూలికను వాడుతున్నాను

వయనాడ్ అడవులలో లభించే ఒక మూలికను తాను వాడుతున్నానని, దానివల్ల తన అలర్జీ సమస్యలు పూర్తిగా తగ్గిపోయాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, స్పీకర్ ఓం బిర్లా, పలువురు కేంద్ర మంత్రులతో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ అన్నారు. డిసెంబర్ 1న ప్రారంభమై 19 రోజుల పాటు సాగిన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు వాడీవేడి చర్చలు, విపక్షాల ఆందోళనలతో హోరెత్తాయి. ఈ సమావేశాలు ముగిసిన అనంతరం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఎంపీలకు తేనీటి విందు ఇచ్చారు.

ఇందులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడు, పలువురు అఖిలపక్ష ఎంపీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రియాంక వయనాడ్ మూలికల గురించి మాట్లాడారు.ఆమె ఇంకా మాట్లాడుతూ, ఏడాదిలో 125 రోజుల పాటు పని కల్పించే వికసిత్ భారత్ గ్యారెంటీ పర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్) (వీబీ-జీ రామ్ జీ) బిల్లును గురువారం అర్ధరాత్రి ఆమోదించిన విషయంపై అఖిలపక్ష ఎంపీలు ప్రధానితో చర్చించారు.అర్ధరాత్రి చట్టాన్ని ఆమోదించడం ఆదర్శవంతంగా ఉండదని, కాబట్టి శీతాకాల సమావేశాలను పొడిగించి ఉండాల్సిందని ప్రధానమంత్రితో అన్నారు. అయితే ఈ బిల్లుపై ప్రతిపక్షాలు తరుచూ నిరసనలు చేపట్టడం వల్ల పార్లమెంట్ సమావేశాల్లో అంతరాయాలు ఏర్పడ్డాయని, అరిచి అరిచి వారి గొంతులు అలసిపోవద్దని తాను కోరుకుంటున్నానని మోదీ సరదాగా వ్యాఖ్యానించారు. దీంతో అక్కడున్న వారంతా చిరునవ్వులు చిందించారు.

## క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఊతప్ప ఆస్తులు అటాచ్ చేసిన ఈడీ

అక్రమ బెట్టింగ్ యాప్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈ కేసులో భాగంగా భారత మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఊతప్పతో పాటు ప్రముఖ నటుడు సోనూ సూద్, తృణమూల్ కాంగ్రెస్ మాజీ ఎంపీ మిమీ చక్రవర్తి ఆస్తులను అటాచ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం అధికారిక వర్గాలు వెల్లడించాయి.ఈ జాబితాలో నటి నేహా శర్మ, మోడల్ ఊర్వశీ రౌతేలా తల్లి, బెంగాలీ నటుడు అంకుశ్ హజ్రాల ఆస్తులు కూడా ఉన్నాయి. మనీలాండరింగ్ నిరోధక చట్టం ) కింద ఈడీ తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేసింది. జప్తు చేసిన ఆస్తుల్లో యువరాజ్ సింగ్‌కు చెందిన రూ.2.5 కోట్లు, సోనూ సూద్‌కు చెందిన రూ.1 కోటి, మిమీ చక్రవర్తికి చెందిన రూ.59 లక్షలు, నేహా శర్మకు చెందిన రూ.1.26 కోట్లు, రాబిన్ ఊతప్పకు చెందిన రూ.8.26 లక్షలు, ఊర్వశీ రౌతేలా తల్లికి చెందిన రూ.2.02 కోట్ల ఆస్తులు ఉన్నాయి.విదేశాల్లో రిజిస్టర్ అయిన '1xbet' అనే అక్రమ బెట్టింగ్ యాప్ ద్వారా రూ.1000 కోట్లకు పైగా మనీలాండరింగ్ జరిగినట్లు ఈడీ గుర్తించింది. ఈ కేసులో గతంలోనే ఈ సెలబ్రిటీలందరినీ ఈడీ విచారించింది. వారి ఆస్తులను 'అక్రమ సంపాదన'గా (ప్రొసీడ్స్ ఆఫ్ క్రైమ్) పరిగణించి తాజా చర్యలు తీసుకుంది. ఇదే కేసులో గతంలో మాజీ క్రికెటర్లు శిఖర్ ధావన్, సురేశ్ రైనాలకు చెందిన రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసిన విషయం తెలిసిందే.

# గ్రీన్ కార్డ్ లాటరీని నిలిపివేసిన ట్రంప్.. కాల్పుల ఘటనతో సంచలన నిర్ణయం

- మొదటి పేజి తరువాయి

తేలడంతో, గ్రీన్ కార్డ్ లాటరీ కార్యక్రమాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు.

ట్రంప్ ఆదేశాల మేరకు యునైటెడ్ స్టేట్స్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ ఈ కార్యక్రమాన్ని నిలిపివేయాలని ఆదేశించినట్లు హోంల్యాండ్ సెక్యూరిటీ సెక్రటరీ క్రిస్టీ నోమ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో తెలిపారు. "ఇంతటి ఘోరానికి పాల్పడిన వ్యక్తిని మన దేశంలోకి అసలు అనుమతించాల్సింది కాదు" అని ఆమె పేర్కొన్నారు.

పోర్చుగల్ జాతీయుడైన క్లాడియో నెవెస్ వాలెంటె (48), బ్రౌన్ యూనివర్సిటీలో కాల్పులు జరిపి ఇద్దరు విద్యార్థులను చంపి, మరో తొమ్మిది మందిని గాయపరిచాడు. అలాగే ఎంఐటీలో ఒక ప్రొఫెసర్‌ను కూడా హత్య చేశాడు. ఆ తర్వాత గురువారం సాయంత్రం తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. నిందితుడు 2017లో డైవర్సిటీ వీసా లాటరీ ద్వారానే చట్టబద్ధమైన శాశ్వత నివాస హోదా పొందాడని యూఎస్ అటార్నీ లియా ఫోలీ తెలిపారు.అమెరికాలో తక్కువ ప్రాతినిధ్యం ఉన్న దేశాల వారికి ప్రతి ఏటా లాటరీ పద్ధతిలో 50,000 గ్రీన్ కార్డులు జారీ చేసేందుకు కాంగ్రెస్ ఈ డైవర్సిటీ వీసా ప్రోగ్రామ్‌ను రూపొందించింది. ట్రంప్ చాలాకాలంగా ఈ లాటరీ విధానాన్ని వ్యతిరేకిస్తున్నారు. తాజా ఘటనను కారణంగా చూపి తన వలస విధాన లక్ష్యాలను ముందుకు తీసుకెళుతున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నిర్ణయంపై న్యాయపరమైన సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉంది.

## బంగ్లాదేశ్‌లో దారుణం..హిందూ యువకుడిని కొట్టి చంపి, దహనం చేసిన అల్లరిమూక

- మొదటి పేజి తరువాయి

వందలాది మందితో కూడిన మూక అతడిని చుట్టుముట్టి కర్రలతో దాడి చేసి హతమార్చింది. ఆ తర్వాత మృతదేహానికి నిప్పు పెట్టినట్లు సమాచారం. మృతుడిని దీపు చంద్ర దాస్‌గా భలుకా పోలీసులు ధృవీకరించారు.ఈ ఘటనపై బీజేపీ పశ్చిమ బెంగాల్ శాఖ తీవ్రంగా స్పందించింది. దీపు చంద్ర దాస్‌ను కొట్టి, ఉరితీసి, సజీవదహనం చేశారని పేర్కొంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో పశ్చిమ బెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో జరిగిన హింసతో ఈ ఘటనను పోల్చింది.బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాలవీయ ఎక్స్ వేదికగా స్పందిస్తూ, "బంగ్లాదేశ్‌లో ఇస్లామిక్ తీవ్రవాదులు దీపు చంద్ర దాస్‌ను కిరాతకంగా చంపేశారు. ఇస్లామిక్ తీవ్రవాదాన్ని అదుపు చేయనప్పుడు, మైనారిటీలకు రక్షణ కరవైనప్పుడు ఎలాంటి దారుణాలు జరుగుతాయో ఈ ఘటనే నిదర్శనం" అని విమర్శించారు. పశ్చిమ బెంగాల్‌లో కూడా మమతా బెనర్జీ తన రాజకీయ ప్రయోజనాల కోసం హిందువులను రెండో శ్రేణి పౌరులుగా మార్చేస్తున్నారని ఆయన ఆరోపించారు.ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో దేశవ్యాప్తంగా అశాంతి నెలకొంది. విద్యార్థి నాయకుడు షరీఫ్ ఉస్మాన్ హాదీ మృతి తర్వాత పలు ప్రాంతాల్లో నిరసనలు హింసాత్మకంగా మారాయి. ఈ క్రమంలోనే మైనారిటీల భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. చిట్టగాంగ్‌లోని భారత డిప్యూటీ హైకమిషన్ కార్యాలయం వద్ద కూడా నిరసనకారులు భారత్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# సులభంగా, సౌకర్యవంతంగా సినిమాల నిర్మాణానికి తెలంగాణ అనుకూలం

- ఐమ్యాక్స్‌లో ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివెల్ ప్రారంభం
- ఫెస్ట్ నిర్వహించడం తెలంగాణకు మైలురాయిగా పేర్కొన్న మంత్రి
- రేపు ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్ట్




హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ రాష్ట్రంలో సినిమాలు సులభంగా, సౌకర్యవంతంగా నిర్మించుకునేందుకు అనుకూలమైన వాతావరణం ఉందని రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని ప్రసాద్ ఐమ్యాక్స్‌లో హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ మొదటి ఎడిషన్‌ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజుతో పాటు పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో

-5 లో






# అటవీశాఖ నిర్లక్ష్యంపై..! 'ఎన్‌జిటి' ఆగ్రహం




ఎన్‌జిటి పర్యావరణ అత్యున్నత న్యాయస్థానం, సౌత్ జోన్ చెన్నై..



సర్వే నెం.19 అటవీశాఖ భూమి, ఈ ప్రాంతంలో కొంత, ఆక్రమణకు గురైనట్లు సమాచారం.. ఫైల్‌ఫోటో..

- ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్ నోటీసులకే పరిమితమైందని..
- తదుపరి విచారణక నివేది ఇవ్వకపోతే సమన్లు తప్పవని ఎన్‌జిటి హెచ్చరిక..!

- 'ఎన్‌జిటి' ఆదేశాలపై అటవీశాఖ నిర్లక్ష్యం.. నెలల తరబడి కాలయాపన..
- ట్రిబ్యునల్ తీవ్ర అసంతృప్తి..! నివేదిక ఇవ్వకపోతే, వ్యక్తిగతంగా సమన్లు..!
- ఎన్‌జిటి ఆదేశాలు అమలు చేయడంలో అధికారులు విఫలం..!
- చట్టాన్ని తేలికగా తీసుకుంటూ, నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆరోపణ..
- ఎన్‌జీటీ పర్యావరణ న్యాయస్థానం, పదేపదే గడువు ఇస్తుంటే చులకన భావమా..?




నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్..

## ఇప్పటివరకు ఒక్క నివేదిక దాఖలు కాలేదు..

నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ చెన్నై సౌత్ జోన్ పర్యావరణ ఉన్నత న్యాయస్థానం, స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ..! అమలు చేయడంలో సంబంధిత శాఖల అధికారులు, కాలయాపన చేస్తున్నట్టు ఎన్‌జిటి ఆరోపించింది.. ఇప్పటికే ఇచ్చిన ఆదేశాల ప్రకారం, అటవీశాఖ స్వతంత్ర సర్వే నిర్వహించి, '2025 డిసెంబర్ 11న' నివేదిక సమర్పించాలి..!/కానీ ఇప్పటివరకు ఒక్క నివేదిక కూడా దాఖలు కాలేదని ఎన్‌జిటి అసంతృప్తి వ్యక్తం చేసింది..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, డిసెంబర్ 19:** మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం గ్రామ శివారు సర్వే నెం.19 అటవీశాఖ, భూమి కబ్జా వివాదంపై "నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్" (ఎన్‌జిటి),సౌత్‌జోన్ చెన్నై కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.. అటవీశాఖ శాఖ, స్వయంగా నిర్వహించాల్సిన స్వతంత్ర సర్వే నివేదిక విషయంలో నెలల తరబడి కాలయాపన చేస్తోందని, "ట్రిబ్యునల్" తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది.. "ఒరిజినల్ అప్లికేషన్ నెంబర్. 17 ఆఫ్ 2022 సౌత్ జోన్ చెన్నై" "ఎన్‌జిటి"కి ఫిర్యాదు దారుడ పెర్మండ్ల కిరణ్ కుమార్ దాఖలుచేసిన ఫిర్యాదుపై.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండ్ ఇతర శాఖలు ప్రతివాదులుగా చేర్చిన పర్యావరణ కేసు వ్యవహారంలో, ఈనెల (11- 12-2025) 11న, "అటవీశాఖ- తెలంగాణ ఆర్‌డిడి సర్వే విభాగం" వేరు వేరుగా, స్వతంత్ర సర్వే నివేదికలు సమర్పించాల్సి ఉండగా, నిర్లక్ష్యం వహించారని, ఎన్‌జిటి ఆరోపించింది.. సర్వే నెంబర్.19 భూములు అటవీ భూములా..? ప్రభుత్వ భూములా..? అక్రమ ఆక్రమణలు జరిగాయా..? అంటూ అటవీశాఖ, రెవెన్యూ శాఖల నిర్లక్ష్యంపై ఎన్‌జిటి ప్రశ్నించింది..

## మరో 4 వారాల గడువుపై.. ఎన్‌జిటి కీలక హెచ్చరిక..

ఇంతకు ముందు ఎన్‌జిటి ఆదేశాల ప్రకారం అటవీశాఖ సర్వే నివేదికని "2025 డిసెంబర్ 11న ఇవ్వాల్సి ఉంది.. కానీ ఇప్పటివరకు నివేదిక సమర్పించలేదు".. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున న్యాయవాది, మరో నాలుగు వారాల గడువు కోరడంతో ఎన్‌జిటి ధర్మాసనం తీవ్రంగా హెచ్చరించింది.. "తదుపరి విచారణ "2026 ఫిబ్రవరి 4వ తేదీ నాటికి సర్వే రిపోర్ట్ సమర్పించకపోతే, సంబంధిత అధికారులకు వ్యక్తిగత సమన్లు జారీ చేయాల్సి ఉంటుందని హెచ్చరించింది..

## "ఎస్ఎస్ అండ్ ఎల్ఆర్ఎస్" సర్వేకి నోటీసులు జారీ..


తదుపరి విచారణ తేదీ: 04-02-2026 వరకు సర్వే రిపోర్ట్ సమర్పించేందుకు "ఎన్‌జిటి" ఆదేశాల నేపథ్యంలో..! "సెటిల్మెంట్స్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ విభాగం" ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్ కోసం 09-12-2025న అధికారికంగా వివిధ శాఖలకు నోటీసులు జారీచేసింది.. నోటీసులో స్పష్టంగా పలు కీలక అంశాలను ఎన్‌జిటి పేర్కొంది.. గాజులరామారం సర్వే నెం.19 అటవీశాఖ భూమిని సర్వే చేసేందుకు, ఈనెల 23న, ఉదయం 11 గంటలకు, మేడ్చల్ జిల్లా కలెక్టర్, జిల్లా అటవీశాఖ అధికారి, సర్వే అధికారులు, స్థానిక తహశీల్దార్, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్‌డివో), ఫిర్యాదు దారుడు, హాజరు కావాలని, "ఎస్ఎస్ అండ్ ఎల్ఆర్ఎస్" తెలంగాణ సర్వే విభాగం నోటీసులు జారీ చేసింది.



గాజులరామారం సర్వే నెం.19 అటవీశాఖ భూములు..

## ప్రముఖ శిల్పి, పద్మభూషణ్ రామ్ వంజీ సుతార్ మృతిపై కేసీఆర్ సంతాపం

- రామ్ సుతార్‌ను శిల్పకళా రంగంలో కోహినూర్‌గా అభివర్ణించిన కేసీఆర్
- ఆయన మరణం శిల్పకళా రంగానికి తీరని లోటని వ్యాఖ్య
- ప్రజల హృదయాల్లో ఆయన చిరస్థాయిగా నిలిచి ఉంటారన్న కేసీఆర్



**హైదరాబాద్ పెన్ పవర్:**రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ రూపశిల్పి, పద్మభూషణ్ పురస్కార గ్రహీత రామ్ వంజీ సుతార్ మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. రామ్ సుతార్ శిల్ప కళా రంగంలో ఒక కోహినూర్ వజ్రం లాంటి వారని కేసీఆర్ కొనియాడారు. "ప్రపంచ ప్రఖ్యాత శిల్పి అయిన రామ్ సుతార్ సేవలను, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ రూపంలో తెలంగాణ రాష్ట్రం వినియోగించుకోవడం గర్వకారణం. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో, అత్యంత సుందరంగా అంబేద్కర్ స్ఫూర్తిరూపాన్ని 125 అడుగుల ఎత్తులో తీర్చిదిద్దిన ఆయన తెలంగాణ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారు" అని అన్నారు. ప్రముఖుల విగ్రహాలకు తన అద్భుతమైన ప్రతిభతో రూపం పోసిన రామ్ సుతార్ మరణం శిల్పకళా రంగానికి తీరని లోటని కేసీఆర్ విచారం వ్యక్తం చేశారు. నిండు నూరేళ్ల జీవితాన్ని పరిపూర్ణంగా గడిపిన రామ్ సుతార్ కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# పేద విద్యార్థిని కోసం సొంత ఇల్లు తాకట్టు పెట్టిన హరీశ్ రావు

- పేద టైలర్ కుమార్తె పీజీ వైద్య విద్యకు ఆర్థిక కష్టాలు
- ఆదుకునేందుకు ముందుకొచ్చిన మాజీ మంత్రి హరీశ్ రావు
- సొంత ఇంటిని తాకట్టు పెట్టి రూ. 20 లక్షల లోన్ మంజూరు
- వ్యక్తిగతంగా మరో లక్ష రూపాయల ఆర్థిక సాయం
- హరీశ్ రావు దాతృత్వంపై సర్వత్రా ప్రశంసలు



**హైదరాబాద్ పెన్ పవర్:**మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు మరోసారి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. ఓ నిరుపేద విద్యార్థిని ఉన్నత చదువుకు ఆర్థిక సమస్యలు అడ్డురావడంతో, తన సొంత ఇంటినే బ్యాంకులో మార్టిగేజ్ చేసి విద్యా రుణం ఇప్పించారు. రాజకీయ నేతగా మాత్రమే కాకుండా మానవతావాదిగా తన ప్రత్యేకతను మరోసారి నిరూపించుకున్నారు. వివరాల్లోకి వెళితే... సిద్దిపేటకు చెందిన టైలర్ కొంక రామచంద్రం కుమార్తె మమత ఎంబీబీఎస్ పూర్తి చేశారు. తాజాగా పీజీ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి, మహబూబ్‌నగర్‌లోని ఎస్వీఎస్ మెడికల్ కళాశాలలో

-5 లో



## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం..

# ప్రభాకర్ రావు కస్టడీని పొడిగించిన సుప్రీంకోర్టు

- విచారణకు ప్రభాకర్ రావు సహకరించడం లేదన్న సిట్
- ఈనెల 25 వరకు కస్టడీకి అనుమతించిన సుప్రీంకోర్టు
- సిట్ నివేదికను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు, మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్‌రావు కస్టడీని సుప్రీంకోర్టు ఈనెల 25 వరకు పొడిగించింది. విచారణకు ఆయన ఏమాత్రం సహకరించడం లేదని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) సమర్పించిన నివేదికను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.
ఈ కేసుపై జస్టిస్ బీవీ నాగరత్న నేతృత్వంలోని ధర్మాసనం ఈరోజు విచారణ చేపట్టింది. గతంలో సుప్రీంకోర్టు ఆదేశాలతో డిసెంబర్ 12న ప్రభాకర్‌రావు లొంగిపోయిన

-5 లో




ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ వచ్చిన సందర్భంలో దామోదర్ రెడ్డి ప్రసంగం..




# నాయకుడిని కాదు..! సేవకుడిని..!

## "పెన్ పవర్" ఇంటర్వ్యూలో సర్పంచ్ అక్కిరెడ్డి దామోదర్ రెడ్డి..
## ప్రశ్నించిన 'కలం'..! పరిష్కారం చూపిన 'నాయకత్వం'..!



అక్కిరెడ్డి దామోదర్ రెడ్డి..
రామానుజపురం సర్పంచ్..


### రామానుజపురం గ్రామ సర్పంచ్‌గా.. జర్నలిస్టు దామోదర్ రెడ్డి విజయ కేతనం..

పట్టణంలో ఇరవై ఏళ్లుగా జర్నలిజం.. ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం.. అదే చేతులతో తన సొంతూరు పల్లెటూరిలోనే సేవా బాట.. చివరికి గ్రామ ప్రజల నమ్మకంతో సర్పంచ్ పీఠం.. సేవే అస్త్రంగా..! అభివృద్ధే లక్ష్యంగా..! ముందుకు సాగుతూ, సీనియర్ జర్నలిస్టు అక్కిరెడ్డి దామోదర్ రెడ్డిని, విజయం వరించింది.. సర్పంచ్‌గా మారిన జర్నలిస్టు దామోదర్ రెడ్డితో "పెన్ పవర్" ప్రతినిధి ప్రత్యేక ఇంటర్వ్యూ..

పడిదం రమేష్..దంతాలపల్లి (పెన్ పవర్), డిసెంబర్ 19:

- ఇటు పుట్టి పెరిగిన గ్రామమే గమ్యం..! అటు సేవే సంకల్పంగా కుటుంబ నేపథ్యం..!
- 730 ఓట్లున్న రామానుజపురం గ్రామంలో 62 ఓట్ల మెజారిటీతో సర్పంచ్‌గా పట్టం..
- ఆదర్శ గ్రామం దిశగా సర్పంచ్‌గా దామోదర్ రెడ్డి అడుగులు..
- తాత-తండ్రి బాటలో సేవా దృక్పథంతో విశ్వాసం.. గ్రామాభివృద్ధికి శ్రీకారం..

గ్రామం కోసం ఆలోచించే వారు చాలా మంది ఉంటారు.. కానీ అదే గ్రామం కోసం త్యాగం చేసేందుకు తిరిగొచ్చే వారు కొద్దిమంది మాత్రమే ఉంటారు.. సేవే సంకల్పం..! గ్రామమే గమ్యంగా భావించి పట్టణం నుంచి పల్లెటూరికి తిరిగొచ్చిన జర్నలిస్టు, సర్పంచ్‌గా ప్రజల మన్ననలు పొందిన అక్కిరెడ్డి దామోదర్ రెడ్డి..! తన తండ్రి బాటలోనే సేవా దృక్పథంతో రామానుజపురం గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని చెబుతున్నారు.. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం, దంతాలపల్లి మండలం రామానుజపురం గ్రామలో మొత్తం ఓటర్లు 730 మాత్రమే ఉన్న ఈ గ్రామంలో, అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్న ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపంగా దామోదర్ రెడ్డి నిలిచారు.. గత పదేళ్లుగా బీఆర్ఎస్ పాలనలో, గ్రామం నుంచి ఎంపీపీ ఉన్నప్పటికీ..! అభివృద్ధి పనులు జరగకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని కలిగించిందని, అదే వ్యతిరేకత, ఆగ్రామ సర్పంచ్‌గా ఆయన విజయానికి ప్రధాన కారణమైందని, ఆయన సన్నిహితులు, గ్రామస్తులు తెలియజేశారు..



నూతన సర్పంచ్ దామోదర్ రెడ్డిని సన్మానించిన ఎమ్మెల్యే..



సర్పంచ్ దామోదర్ రెడ్డి, తండ్రి జ్ఞాపకార్థం, సిమెంట్ బెంచ్‌లు..

### సేవా సంకల్పం..! ఊరుకేదో చేయాలన్న తపన..!

పట్టణంలో ఇరవై ఏళ్లుగా జర్నలిస్టుగా పనిచేస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన అక్కిరెడ్డి దామోదర్ రెడ్డి... ఒక్కసారిగా తన పుట్టిన ఊరికి ఏదో చేయాలన్న తపనతో పల్లెటూరి బాట పట్టారు. ఆ ఆలోచనే నేడు ఆయనను సర్పంచ్ పదవి వరించింది.. తండ్రి జ్ఞాపకార్థం మొదలైన సేవా ప్రయాణం, తన నాన్నగారి జ్ఞాపకార్థంగా గ్రామంలో రూ.50 వేలు ఖర్చుతో బెంచీలు ఏర్పాటు ద్వారా సేవా కార్యక్రమాలకు నాంది పలికారు.. అదే సమయంలో గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని గత రెండు సంవత్సరాలుగా మెడికల్ క్యాంపులు నిర్వహించి, రూ.4 లక్షల విలువైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.. అంతటితో ఆగకుండా, గ్రామంలో పశుసంపదకు ప్రాధాన్యం ఇస్తూ రూ.20 వేలతో పశువులకు వైద్యం చేసే ప్రత్యేక స్టాండును ఏర్పాటు చేయించారు..

### ఆదర్శ గ్రామం దిశగా అడుగులు..

"నేను పుట్టి పెరిగిన నేలకు ఏదో ఒక మంచి చేయాలి" అన్న ఆలోచనతోనే గ్రామానికి వచ్చానని చెబుతున్న జర్నలిస్టు దామోదర్ రెడ్డి. తన తాత అక్కిరెడ్డి మల్లారెడ్డి, తండ్రి అక్కిరెడ్డి రామలింగారెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ,రామానుజపురం గ్రామానికి పేరు తెచ్చేలా పని చేయాలన్న సంకల్పమే తనను ముందుకు నడిపిందని "పెన్ పవర్" ప్రతినిధితో తెలిపారు.. నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్ర నాయక్ సహాయ సహకారాలతో ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేసేందుకు, ముందుగా గ్రామస్తుడిగా, సర్పంచ్‌గా కృషిచేస్తానని, ప్రజా సమస్యలకు పరిష్కార మార్గం చూపుతానని తెలిపారు..


### ఇచ్చిన హామీలు - స్పష్టమైన దిశానిర్దేశం..

దంతాలపల్లి మండలం రామానుజపురం గ్రామ సర్పంచ్‌గా విజయం సాధించిన అక్కిరెడ్డి దామోదర్ రెడ్డి ఇచ్చిన హామీల ప్రకారం.. తన సొంత భూమిని కూడా గ్రామాభివృద్ధికి ఇచ్చేందుకు సిద్ధమై, కేంద్ర%-%రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పనులు చేపడతానని హామీ ఇచ్చారు.. (1)..త్రాగునీటి సమస్యకు పరిష్కారంగా వాటర్ ప్లాంట్ నిర్మాణం.. (2)..గ్రామం మొత్తం సోలార్ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు.. (3)..ఎస్సీ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం.. (4) మహిళల సాధికారతకు మహిళా సంఘాలకు ప్రత్యేక భవనం.. (5)..యువత కోసం లైబ్రరీ ఏర్పాటు.. అంగన్‌వాడీ భవన నిర్మాణం చేపట్టనున్నట్టు తెలిపారు..

### పచ్చదనం-పరిశుభ్రత.. ఇంకుడు గుంతలు..

పచ్చదనం-పరిశుభ్రతే లక్ష్యంగా, ప్రతి ఇంట్లో మొక్కలు నాటే కార్యక్రమం, భూగర్భ జలాలు అడుగంటి పోకుండా, ఇంటింటికీ ఇంకుడు గుంతలు తప్పనిసరి చేయనున్నట్లు దామోదర్ రెడ్డి తెలిపారు.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో,డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్ర నాయక్ సహకారంతో, రామానుజపురం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని దామోదర్ రెడ్డి స్పష్టం చేశారు..గ్రామంలోని సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్‌లతో పాటు, దంతాలపల్లి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బట్టు నాయక్ నేతృత్వంలో అందరి అండదండలు ఆయనకు ఉన్నాయని అన్నారు.. గ్రామాన్ని అభివృద్ధి చేయగల వ్యక్తి దామోదర్ రెడ్డి అన్న నమ్మకంతోనే, రామానుజపురం గ్రామ ప్రజలు 62 ఓట్ల మెజారిటీతో సర్పంచ్‌గా పట్టం కట్టారని. ప్రజల నమ్మకం, గ్రాస్తుడిగా తన బాధ్యత, ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలన్న తపనతో పాటు దృఢ సంకల్పం తోడైందని అన్నారు.. "గ్రామ సర్పంచ్ అంటే రాజకీయ పదవి కాదు.. బాధ్యత" అనే ఆలోచనతో ముందుకెళ్తున్న దామోదర్ రెడ్డి ... రామానుజపురాన్ని ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలనే ఆయన కోరికతో కార్యం సిద్ధించాలని కోరకుందాం..







ఎమ్మెల్యే రామచంద్ర నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ దామోదర్ రెడ్డి..

ఎమ్మెల్యే రామచంద్ర నాయక్‌ను కలిసిన రామానుజపురం గ్రామ సర్పంచ్-ఉప సర్పంచ్‌లతో పాటు, వార్డు మెంబర్లు..

# మేడ్చల్ పోలీసుల చాకచక్యం..!

## రెండు గంటల్లో మిస్సైన ల్యాప్‌టాప్ ట్రేస్..! బాధితుడికి అప్పగింత..!



మేడ్చల్ పియస్‌లో డిఐ కిరణ్, క్రైమ్ టీమ్‌తో కలిసి, బాధితుడికి ల్యాప్‌టాప్ అప్పగింత..

**మేడ్చల్, పెన్ పవర్, డిసెంబర్ 19:**ఆటోలో ప్రయాణిస్తున్న సమయంలో ల్యాప్‌టాప్ మిస్సైన ఘటనను మేడ్చల్ పోలీసులు అత్యంత వేగంగా ఛేదించారు. బాధితుడి ఫిర్యాదు అందిన రెండు గంటల్లోనే ల్యాప్‌టాప్‌ను ట్రేస్ చేసి, బాధితునికి అప్పగించిన పోలీసుల పనితీరుకు పలువురు అభినందనలు తెలిపారు.. మేడ్చల్ డిఐ ఇన్‌స్పెక్టర్ కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం..మేడ్చల్ మండల కేంద్రంలోని ఉమానగర్‌కు చెందిన గణేష్ కుమార్, శుక్రవారం ఆటోలో ప్రయాణిస్తున్న సమయంలో తన ల్యాప్‌టాప్ మిస్సైనట్లు గుర్తించి, మేడ్చల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన పోలీసులు క్రైమ్ టీమ్‌ను అప్రమత్తం చేశారు.

బాధితుడి ఫిర్యాదు మేరకు, అతను ప్రయాణించిన ఆటో మార్గాన్ని సీసీ కెమెరాల ఆధారంగా పరిశీలించిన క్రైమ్ టీమ్, కేవలం రెండు గంటల్లోనే సంబంధిత ఆటోను గుర్తించారు.. ఆటో డ్రైవర్‌ను పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి విచారించగా, ల్యాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకున్నారు.. ఈ విషయాన్ని మేడ్చల్ పీఎస్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ (డీఐ) కిరణ్ కుమార్ మీడియాకు వెల్లడించారు. డీఐ కిరణ్ కుమార్ మరియు క్రైమ్ టీమ్ సభ్యులు కలిసి బాధితుడు గణేష్ కుమార్‌కు ల్యాప్‌టాప్‌ను అధికారికంగా అందజేశారు. కేసును అత్యంత వేగంగా ఛేదించిన క్రైమ్ టీమ్‌ను ఇన్‌స్పెక్టర్ కిరణ్ అభినందించారు..

# కందికల్ లో ఉద్రిక్తత

**రంగారెడ్డి: పెన్ పవర్:** బండ్లగూడ విలేజ్ కందికల్ గ్రామం లో సర్వే నెంబర్ 310/1 /2 లో 9.11 గుంటలు చెరువు స్థలం కబ్జా అయిందని స్థానికులు ఆరోపించారు. రెండు ఎకరాలు ఇప్పటికే కబ్జా అయిందని అన్నారు. దాంతో హైడ్రా 7 ఎకరాల చెరువు స్థలం రక్షించడానికి రంగం లోకి దిగింది. మిగిలిన 7ఎకరాల చెరువు స్థలం అని హైడ్రా చుట్టూరా ఫెన్సింగ్ వేసింది. అయితే కొంతమంది ఇది పట్టా ల్యాండ్ అంటు అడ్డుకున్నారు. ఆ ల్యాండ్ తమదంటే తమదని పలువురు ముందుకు వచ్చారు. గతంలో పట్టా ల్యాండ్ అని కబ్జా చేయడానికి పోజీషన్ మీదికి వచ్చిన ఓ వ్యక్తికి కోటి రూపాయల జరిమానా విధించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో అక్కడ భా హైడ్రా, పోలీసులు రీగా మొహరించారు.

# భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ కు ఘన స్వాగతం



**హైదరాబాద్ డిసెంబర్ 19: పెన్ పవర్:** బీభారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ కు ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ శుక్రవారం భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ కుటుంబ సమేతంగా కలిసి శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లను దర్శించుకునేందుకు ఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుని, అక్కడి నుండి నేరుగా రోడ్డు మార్గాన శ్రీశైలం దర్శనానికి వెళ్తూ మార్గమధ్యంలో నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మున్ననూర్ గ్రామ పరిధిలో ఉన్న తెలంగాణ టూరిజం మృగవాణి గెస్ట్ హౌస్ కు చేరుకున్న భారతదేశ ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ కు నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ గణపట్ రావు పాటిల్, నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ కే కార్తీక్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. కాసేపు విరామం తర్వాత నేరుగా శ్రీశైలం దర్శనానికి బయలు దేరి వెళ్ళారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి అమరేందర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో భారీగా గంజాయిని పట్టివేత

**హైదరాబాద్ డిసెంబర్ 19: పెన్ పవర్:** హైదరాబాద్ లోని రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో భారీగా గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. ఐటి ఉద్యోగుల టార్గెట్ చేసుకొని గంజాయి సరఫరా చేస్తున్న సోహెల్ అనే వ్యక్తిని మాదాపూర్ ఎస్ఒటి పోలీసులు పట్టుకున్నారు. సోహెల్‌ను అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి 17 కేజీల గంజాయి, 2 గ్రాముల ఎండిఎంఎ డ్రగ్స్‌ను మాదాపూర్ ఎస్ఒటి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్ర లోని నాందేడ్ నుండి గంజాయి తెచ్చి ఐటి ఉద్యోగులకు సోహెల్ సరఫరా చేస్తున్నారు. సోహెల్‌తో పాటు గంజాయి వినియోగించిన 5 మంది కస్టమర్లను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

## పంచాయతీలకు 'పవర్' పరేషాన్

**హైదరాబాద్ పెన్ పవర్:** 'భారతదేశ ఆత్మ దాని గ్రామాల్లోనే నివసిస్తుంది' అన్నారు జాతిపిత మహాత్మాగాంధీ. ఏ వ్యవస్థకైనా ఆర్థిక మూలాలు బలంగా ఉంటేనే అది బలంగా ఉంటుంది. క్షీణిస్తే ఆ వ్యవస్థ మనుగడకే ప్రమాదం. రాష్ట్రంలో మూడు దశల్లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలు ఈ నెల పదిహేడుతో పూర్తయ్యాయి. ఇక పాలకవర్గాల ప్రమాణస్వీకారం వారంలోపే జరిగే అవకాశముంది. గత సర్పంచులు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసి నిధుల కోసం అష్టకష్టాలు పడ్డారు. చాలామంది ప్రతిష్ట కోసం, మరికొంత మంది గ్రామస్తుల ఒత్తిడి మేరకు పంచాయతీలో నిధులు లేకున్నా పనులు చేసింది మాత్రం వాస్తవం. దీనికోసం చాలామంది సర్పంచులు అప్పుల పాలవడం, వాటిని తీర్చలేక ఆత్మహత్యలు చేసుకోవడం లాంటి ఘటనలు బాధాకరం. అప్పులు తీర్చలేక ఇంకొంతమంది హైదరాబాద్‌లాంటి పట్టణాలకు వలసెల్లి వాచ్‌మెన్‌లుగా పనిచేస్తున్న పరిస్థితి దాపురించింది. రావాల్సిన బిల్లులు దాదాపు నాలుగు వందల కోట్ల రూపాయలు ఉన్నాయంటే మాటలు కాదు. అయితే ఇటీవల జరిగిన జీపీ ఎన్నికల్లో గెలుపొందిన నూతన సర్పంచులకు అరకొర నిధులు, పెండింగ్ బిల్లులు స్వాగతం పలుకుతున్నాయి. గ్రామ పాలనకు ఆధారం స్థానిక సంస్థలు. గ్రామపంచాయతీ వ్యవస్థ భారత దేశ ప్రజాస్వామ్యానికి తొలిమెట్టు. 1992వ సంవత్సరం 73వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్టికల్ 243 వలన గ్రామపంచాయతీ వ్యవస్థ ఏర్పడింది. గ్రామం ఒక యూనిట్ గా నవ ప్రజాస్వామ్యానికి అడుగులు పడ్డాయి. గ్రామాల అభివృద్ధికి సంబంధించిన కీలకమైన మౌలిక 23 అంశాలు రాజ్యాంగంలోని 12వ షెడ్యూల్‌లో ఉంచబడ్డాయి. రాష్ట్రంలో 12,760 గ్రామపంచాయతీలు, 567 మండల ప్రజా పరిషత్తులు, 31 జిల్లా ప్రజా పరిషత్తులు ఉన్నాయి.

## మూగ జీవాలకు ఆహారం అందిస్తే వివిధ ప్రయోజనాలు

# నొక్కి చెపుతున్న జోతిష్య శాస్త్రం...

**హైదరాబాద్ డిసెంబర్ 19: పెన్ పవర్:** జీవ ఆవిర్భావం జరిగిన నాటి నుంచి జంతువులకు, మనుషులకు మధ్య విడదీయరాని సంబంధం ఏర్పడింది. ఇంకా ఒక్క మాటలో చెప్పాలంటే.. ఈ జీవుల్లో కొన్ని మనవుడి జీవితంలో భాగమైపోయాయి. ప్రతి పనిలో సహాయంగా ఉండడమే కాకుండా.. ఎప్పటికప్పుడు ఆవి మనిషి పట్ల విశ్వాసాన్ని చూపుతున్నాయి. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో జంతువులను పట్టించుకునే వారు కరువైపోతున్నారు. జోతిష్య శాస్త్రం ప్రకారం.. మూగ జీవాలకు ఆహారం అందిస్తే వివిధ ప్రయోజనాలు కలుగుతాయని అంటున్నారు.



**శునకాలు..**

శునకాలు.. కేతు గ్రహంతో సంబంధం కలిగి ఉంటుంది. అందువల్ల మీ జీవితంలో ఏదైనా సమస్య ఉంటే.. లేదా పనులకు తీవ్ర అంతరాయం కలుగుతుంటే.. ప్రతి రోజు శునకాలకు ఆహారం పెట్టాలి. వీధి కుక్కలు అయినా సరే. అలా చేయడం వల్ల కేతు ప్రభావం తొలగిపోతుంది. అంతేకాకుండా.. ఇంట్లో కుక్కను పెంచుకోవడం వల్ల ప్రతికూల ప్రభావం సైతం దూరమవుతుంది.

చేపలకు ఆహారం పెట్టడం వల్ల..

చేపను శ్రీవిష్ణువు ప్రతిరూపంగా భావిస్తారు. ప్రతి రోజు ఉదయం చేపలకు ఆహారం పెట్టడం శుభకరంగా భావిస్తారు. ఇవి గురు గ్రహంతో సంబంధం కలిగి ఉంటాయి. ప్రతి రోజూ చేపలకు ఆహారం పెట్టడం వల్ల చెడు గ్రహాల ప్రభావం నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇంట్లో సానుకూల శక్తి సైతం నెలకొంటుంది

**పిల్లులు..**

రాహువుతో కనెక్ట్ అయి ఉంటాయి. పిల్లులు ఎదురు రావడాన్ని కొందరు అశుభంగా పరిగణిస్తారు. అందులో వాస్తవం లేదు. కేతు లేదా రాహు గ్రహం కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతుంటే.. ప్రతి రోజూ పిల్లులకు ఆహారం అందించడం వల్ల శుభం జరుగుతుంది. అలాగే పిల్లులను కొట్టడం, తిట్టడం వంటివి చేయకూడదు.

**ఆవు..**

ఆవును శ్రీలక్ష్మీదేవి ప్రతిరూపంగా పూజిస్తారు హిందూ ధర్మం ప్రకారం గోవును తల్లిగా గౌరవిస్తారు. ప్రతి శుక్రవారం ఆవుకు పచ్చి గడ్డి తినిపిస్తే.. ఆ మహాలక్ష్మీ దయ చూపిస్తుందంటారు. అంతేకాదు ఇంట్లో శుభం జరుగుతుందని చెబుతారు. నల్ల ఆవుకు ఆహారం అందించడం వల్ల శని అరిష్ట ప్రభావం సాధ్యమైనంతగా తగ్గుతాయని చెబుతారు.

**ఏనుగు..**

ఏనుగు సైతం లక్ష్మీదేవితో సంబంధం కలిగి ఉంటుంది. వీటికి ఆహారం అందించడాన్ని పవిత్రంగా భావిస్తారు. ఏనుగు.. గురు గ్రహంతో సంబంధం కలిగి ఉంటుంది. నగదు సమస్యలు ఎదుర్కొంటుంటే.. ఏనుగుకు ఆహారం ఇవ్వడం శుభమని చెబుతారు. ఒక వేళ ఏనుగుకు ఆహారం అందించలేకున్నా.. దాని ఫోటోను ఇంట్లో పెట్టుకోవడం వల్ల ప్రయోజనం ఉంటుందని అంటారు.

**కోతి..**

కోతిని హనుమంతుడికి ప్రతిరూపంగా భావిస్తారు. వీటికి ఆహారం పెట్టడాన్ని చాలా పవిత్రంగా భావిస్తారు. వీటికి అంగారక గ్రహంతో సంబంధం కలిగి ఉంటుంది. వీటికి అరటి పండ్లు అంటే అమితమైన ఇష్టం. ప్రతి మంగళవారం కోతులకు అరటి పండ్ల పెట్టడం వల్ల చాలా మంచి జరుగుతుంది. జీవితంలో సానుకూల ఫలితాలు అందుతాయని చెబుతారు.

# బయో ఫ్యూయెల్‌కు ప్రోత్సాహం నిల్

**హైదరాబాద్ పెన్ పవర్:** మండించినపుడు శక్తిని ఉత్పత్తి చేసే పదార్థాన్ని ఇంధనం అంటారు. ఇంధన వాడకం నిత్యకృత్యం. వాహనాలు నడవడానికి, విద్యుత్ ఉత్పత్తి చేయడానికి, వంట చేయడానికి ఇలా ఇంధనం ఎన్నో రకాలుగా ఉపయోగ పడుతున్నది. మనం ప్రతిక్షణం ఎన్నోరకాల ఇంధనాలపై ఆధారపడి జీవిస్తున్నాం. నీరు, పెట్రోల్, డీజిల్, బొగ్గు, విద్యుత్, కట్టెపుల్లలు సహా ఎన్నో రకాల ఘన, ద్రవ, వాయు ఇంధనాలు, యురేనియం, థోరియం వంటి అణు రసాయన ఇంధనాలు నిత్య జీవితంతో పెన వేసుకుని పోయాయి. నిత్య జీవితంలో ఇంధనాలుగా ఉపయోగ పడుతున్నాయి. సంప్రదాయ ఇంధన వనరులైన బొగ్గు, పెట్రోల్, డీజిల్, అణు ఇంధనాలు ప్రకృతిలో పరిమితంగా మాత్రమే లభిస్తాయి. వాటిని ప్రస్తుతం వినియోగిస్తున్నట్లుగా విపరీతంగా వినియోగిస్తే ప్రమాదం తప్పదు. అవసరాలకు మించి వినియోగం చేస్తూ పోతే, భవిష్యత్తు అంధకారమే. అందుకే సంప్రదాయేతర ఇంధన వినియోగం ప్రత్యామ్నాయ మార్గంగా చేసుకోవాల్సిన సమయం ఆసన్న మైంది. పెట్రోల్ డీజిల్ గ్యాసులకు బదులుగా బయో ఇంధన వనరులను, బయోడీజిల్, బయో గ్యాస్ వంటి ఇంధన వనరులపై ఆధారపడడం వల్ల భవిష్యత్తు తరాలకు మేలు చేసినవారం అవుతాం. కొన్ని లక్షల సంవత్సరాల క్రితం భూమి అంతర్భాగంలో చేరి, భూమి లోపల విపరీతమైన ఉష్ణం, పీడనం కారణంగా మృత జీవజాలం నుండి శిలాజ నూనెలు/బొగ్గు ఏర్పడినవి. శిలాజ నూనెలు లేదా శిలాజ ఘన పదార్థాలను (నేల బొగ్గు వంటివి) తిరిగి సులభంగా పునరుత్పత్తి కావించుటకు సాధ్యం కాదు. అలా తిరిగి శిలాజ ద్రవ్యాలు ఏర్పడాలంటే మళ్లీ కొన్ని లక్షల సంవత్సరాలు పడుతుంది. అంటే శిలాజ ఇంధనాలను వాడే కొలది వాడి నిల్వలు తగ్గుతాయి కాని పెరగవు. 19వ శతాబ్ది నుండి శిలాజ ఇంధన వాడకం ప్రపంచ వ్యాప్తంగా పెరిగి పోయింది. పరిశ్రమల్లో బాయిలర్లలో, థెర్మోపవరు ప్లాంటు బాయిలరులో బొగ్గు వాడకం ఎక్కువ. పెట్రోలు, డీజిల్లను ఇంధనంగా వాడు వాహనాలు విపరీతంగా పెరిగిపోయాయి. అందువలన శిలాజ ఇంధనాల నిల్వలు త్వరగా కరిగి, తరిగి పోతున్నాయి. ఇలాగే శిలాజ ఇంధనాల వాడకం కొనసాగితే కొన్ని వందల సంవత్సరాల తరువాత శిలాజనిల్వలు తరిగి పోతూ, బైకులు, కార్లు, బస్సులు, ట్రక్కులు, విమానాలు, ఓడలు ఏవి కదలవు. మళ్ళీ మానవుడు ఎద్దుల బండ్లను, గుర్రపు బళ్ళను, సైకిళ్ళను వాడ వలసి వుంటుంది. కనుక కొంత మేరకు పెట్రోలియం ఇంధనాల వాడకం తగ్గించే నేపథ్యంలో ఈ జీవ ఇంధనాల వైపు ప్రపంచ దృష్టి మళ్ళింది. చెట్లగింజల నుండి తీసిన కొన్ని నూనెలు ఆహార యోగ్యం కాదు. ఉదాహరణకు వేప, కానుగ. జట్రోఫా (అడవి ఆముదం, నేపాళం) వంటి అనేక నూనెలు ఆహార యోగ్యం కాదు. ఈ నూనెలను అల్కహాలసిస్ అనబడు ఎస్టరిఫికేసన్ రసాయన చర్య ద్వారా బయోడీజిల్ గా పరివర్తించి,10% వరకు డీజిల్‌లో కలిపి డిజిల్‌ను ఇంధనంగా వాహనాల్లో వాడటం వలన డీజిల్ వాడకాన్ని చాలా వరకు తగ్గించవచ్చు. డీజిల్‌తో నడిచే వాహనాల్లోని అంతర్గత దహన యంత్రం యొక్క కార్బోరేటరులో తగు మార్పులు చేసిన నేరుగా బయోడిజిల్‌ను వాడవచ్చును. అలాగే డీజల్‌తో నడిచే రైలు ఇంజనులలో బయోడిజిల్‌ను వాడవటం వలన కూడా డీజల్ వాడకాన్ని గణనీయంగా తగ్గించ వచ్చు. పశువుల పేడ, మూత్రాలను ఉపయోగించి బయోగ్యాస్ ఉత్పత్తి కొన్ని దశాబ్దాలుగా ఉత్పత్తి చేస్తున్న విషయం తెలినదే. అలాగే ఏదైన జీవద్రవ్య ఘన ఇంధనాన్ని తక్కువ ఆక్సిజన్ అందేలా/లేదా ఆక్సిజన్ రహిత వాతావరణంలో 450ళీ%జ%వద్ద మండించడం వలన జీవ వాయు ఇంధనం ఏర్పడుతుంది. ఘనజీవ ద్రవ్య పదార్థాలను తాపవిచ్ఛేదన / ఉష్ణవిచ్ఛేదన కావించిన హైడ్రోజన్, కార్బన్ మొనాక్సైడ్, మిథేన్, ఈథేను, ఇథైలిన్ వాయువులు ఏర్పడుతాయి. ఈ వాయువులను కండెన్సరు/ద్రవీకరణకారి లోద్రవీకరించిన ద్రవ ఇంధనం/బయోడీజిల్ ఏర్పడుతుంది. భారత గత యూపీఏ కేంద్ర ప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతి వ్యయం తగ్గించడం, వాతావరణ కాలుష్య నివారణకు, విలువైన విదేశీ మారక ద్రవ్యం మదింపుకోసం జీవ ఇంధనాల ఉత్పత్తులపై ప్రధానంగా దృష్టి నిలిపింది. ఇంధన భద్రతే విదేశాంగ విధానాలను నిర్ణయాత్మకంగా ప్రభావితం చేస్తున్న ప్రస్తుత కాలంలో శిలాజ ఇంధనాల నిల్వలు రోజురోజుకూ అడుగంటి పోతున్న కారణంగా కాక, భూ ఉష్ణోగ్రత వ్యాకోచానికి దారి తీస్తున్న, బొగ్గు పులుసు వాయువుల విడుదలను అరికట్టడానికి, ప్రత్యామ్నాయ ఇంధన వనరులను అభివృద్ధి చేయడం అనివార్యంగా మన్మోహన్ సింగ్ ప్రభుత్వం భావించింది. శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా జీవ ఇంధనాలు (బయో ఫ్యూయెల్) అన్ని విధాలా లాభసాటిగా గుర్తించారు. శిలాజ ఇంధనం పెట్రోలు స్థానంలో, కర్బనం తక్కువగా ఉండే బయో డీజిల్ ప్రత్యామ్నాయ రవాణా ఇంధనంగా అభివృద్ధి చేసే దిశలో, ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో, బయో ఇంధన ఉత్పత్తులపై దృష్టి నిలిపింది. బయో డీజిల్ విపణి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని భావించి, నిర్ధారించి, చమురు ధరలు పెరిగిపోవడాన్ని దృష్టిలో ఉంచుకొని భారత దేశంలో బయో డీజిల్ అభివృద్ధికి పెద్ద ఎత్తున ప్రోత్సాహం అందించే దిశగా కృషి చేసింది. బయో డీజిల్ అనగా కానుగ (శాస్త్రీయ నామం: పెన్నేటి) గింజలు లేదా పెద్ద నేపాళం (జట్రోటా) గింజలనుండి తీసే నూనె. బయోడీజిల్ రెండు దశాబ్దాల క్రితమే గుర్తించినా, అది కార్యరూపం దాల్చడానికి చాలా సమయం పడుతున్నది. సస్టేనెబుల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆఫ్ రూరల్ ఏరియాస్ (సూత్ర) అనే సంస్థ బెంగళూరులో బయో డీజిల్ తయారీ, వినియోగంపై విస్తృత పరిశోధన జరిపింది. బంజరు భూములు అధికంగాగల భారతావనిలో జీవ ఇంధనాన్ని ఉత్పత్తి చేయడానికి పలు పెద్ద సంస్థలు ప్రయత్నించాయి. కానుగ సాగుకు ఎంతో సాంకేతిక పరిజ్ఞానం అక్కరలేదు. కానుగ చెట్లు నెలకు ఒకటి, రెండు తడులతో మామిడి చెట్లంత పెరుగుతాయి. గృహావరణాల్లో, రోడ్ల కిరువైపులా కానుగ నాటితే ఆహ్లాదకరమైన నీడతోపాటు, వేణ్ణీళ్ళకు చన్నీ ళ్ళ తోడు లాగా ఆదాయం పెరుగుతుంది. ఈ చెట్లు 5 సంవత్సరాలు కాపు ప్రారంభించి, 30 ఏళ్ళ వరకు పంట నిస్తాయి. కానుగ స్వయంగా చీడ పీడల నివారణి అయినందున దానిపై ఎటువంటి చీడ పీడలుండవు. నరేంద్ర మోడీ గత ప్రభుత్వం ఇటీవలి కాలంలో పునరుత్పాదక ఇంధన పథకాలకు విశేష కృషి చేసింది. స్వచ్ఛమైన శిలాజ ఇంధనాలను, పర్యావరణ హితమైన ఇంధనాలను తగిన పరిమాణంలో అందుబాటులో ఉంచుకోవడానికి, అవి అందు బాటు యోగ్యంగా ఉండేలా చూడటానికి ప్రాధాన్యం ఇచ్చింది. దేశంలో సులభతర వాణిజ్య నిర్వహణకు ఎంతో చేయూత అందిస్తున్నది. స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారులకు సదుపాయంగా ఉండేలా, అన్ని మంత్రిత్వ శాఖల్లో ప్రాజెక్ట్ అభివృద్ధి విభాగాలను విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విభాగాలను ఏర్పాటు చేసింది. ఇంధన పేదరికాన్ని అంతం చేసే దిశగా, స్వచ్ఛమైన శిలాజ ఇంధనాలను, పర్యావరణ హితమైన ఇంధనాలను తగిన పరిమాణంలో అందుబాటులో ఉంచుకోవడానికి మార్గ నిర్దేశం చేసింది. స్వచ్ఛందంగా శిలాజ ఇంధన వినియోగం, స్వదేశీ ఇంధనాలపై మరింత ఎక్కువగా ఆధారపడటం, విద్యుత్ సేవలను పెంచడం, తాజాగా ఆవిర్భవిస్తున్న హైడ్రోజన్ వంటి ఇంధనాలవైపు మరలడం, అన్ని ఇంధన వ్యవస్థల్లో డిజిటల్ సృజనాత్మక పరిజ్ఞానాన్ని ప్రోత్సహించడం తదితర

# అంతర్జాతీయ సైన్స్ ఒలింపియాడ్స్ - 2025లో నారాయణ విద్యాసంస్థల ఘన విజయాలు...

## మొత్తం 13 పతకాలు సాధించిన నారాయణ విద్యార్థులు..

**హైదరాబాద్: పెన్ పవర్:** అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన సైన్స్ ఒలింపియాడ్స్ – 2025 లో నారాయణ విద్యాసంస్థల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి దేశానికి గర్వకారణంగా నిలిచారు. వివిధ విభాగాల్లో జరిగిన ఈ పోటీల్లో నారాయణ విద్యార్థులు మొత్తం 13 పతకాలు సాధించి అద్భుతమైన ఫలితాలను నమోదు చేశారు. ఈ విజయాల్లో 7 బంగారు పతకాలు (%Gold), 6 వెండి పతకాలు (Silver) ఉండటం విశేషం. ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, ఆస్ట్రానమీ తదితర విభాగాల్లో జరిగిన పోటీల్లో నారాయణ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించారు. అంతర్జాతీయ జూనియర్ సైన్స్ ఒలింపియాడ్ (IJSO), ఇంటర్నేషనల్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రోఫిజిక్స్ ఒలింపియాడ్ (IOAA), ఇంటర్నేషనల్ ఫిజిక్స్ ఒలింపియాడ్ (IPhO), ఇంటర్నేషనల్ కెమిస్ట్రీ ఒలింపియాడ్ (IChO), ఇంటర్నేషనల్ బయాలజీ ఒలింపియాడ్ (IBO) వంటి ప్రతిష్టాత్మక పోటీల్లో నారాయణ విద్యార్థులు ఈ విజయాలను సాధించారు. ఈ సందర్భంగా నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ శరణి నారాయణ మాట్లాడుతూ విద్యార్థుల్లో భావనాత్మక అవగాహన, క్రమశిక్షణతో కూడిన శిక్షణ, నిరంతర మార్గదర్శకత్వమే ఈ విజయాలకు ప్రధాన కారణమని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో విద్యార్థులను తీర్చిదిద్దడమే నారాయణ విద్యాసంస్థల లక్ష్యమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని విజయాలు సాధించేలా విద్యార్థులను ప్రోత్సహిస్తామని, దేశానికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చే విధంగా శిక్షణ అందిస్తామని నారాయణ విద్యాసంస్థల ప్రతినిధులు తెలిపారు.

# దేవుడి విషయంలోనూ మాట తప్పిన రేవంత్ రెడ్డి



**భద్రాచలం పెన్ పవర్:** జాగృతి జనం బాట జిల్లా పర్యటనలో భాగంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత 5 గ్రామ పంచాయతీల ప్రజలతో సమావేశం అయ్యారు. కవిత మాట్లాడుతూ ఏపీలో కలిపిన ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణలో విలీనం చేయాలి. అందుకోసం బీజేపీ నేతలు, చంద్రబాబు నాయుడు సహకరించాలి. భద్రాద్రి రామాలయానికి రేవంత్ ఇస్తానన్న నిధులు వెంటనే విడుదల చేయాలి. జాగృతి సంస్థ 19 ఏళ్లుగా ప్రజల కోసం పనిచేస్తున్న విషయం తెలిసిందే. తెలంగాణ వ్యాప్తంగా ప్రజల సమస్యలు తెలుసుకోటానికి జనం బాట కార్యక్రమం పెట్టుకున్నాం. అన్ని జిల్లాలో రెండు రోజుల పాటు పర్యటన చేస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నామని అన్నారు. వచ్చి పోయామా అన్నట్లు కాకుండా ముందే మా టీమ్ సమస్యలను గుర్తిస్తోంది. దాని గురించి జనం బాట పర్యటనలో తెలుసుకొని సావధానంగా వాటి పరిష్కారానికి కూడా పోరాటం చేస్తున్నాం. ఇప్పటి వరకు 13 జిల్లాలు పర్యటించాం. 14 వ జిల్లాగా కొత్తగూడెం వచ్చాం. ఈ ప్రాంతంలో ట్రైబల్స్ పాపులేషన్ చాలా ఎక్కువగా ఉంటుంది. గిరిజనులకే ఎంపీ, ఎమ్మెల్యే, మున్సిపల్, పంచాయితీ సీట్లు ఎక్కువగా ఉన్నాయి. మొన్నటి పంచాయితీ ఎన్నికల్లో బీసీలకు జీరో శాతం రిజర్వేషన్లు అంటే ఇక్కడ ఎంత ట్రైబల్ జనాభా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. కానీ గిరిజన కార్పొరేషన్ మాత్రం నిర్వీర్యం చేశారు. గత 30 ఏళ్లుగా ఒక్కరిని కూడా రిక్రూట్ చేసుకోలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ విధంగా మోసం చేసిందో దాన్ని కాంగ్రెస్ కొనసాగిస్తోంది. గిరిజనుల అభివృద్ధి కోసం కార్పొరేషన్ కు కనీసం ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. ఈ భూమి మూలవాసులకు ఒక్క మంచి అయిన చేశామా అన్నది ప్రభుత్వాలు ఆలోచించుకోవాలి. ఆదివాసీలు, గిరిజనుల కోసం ప్రత్యేకంగా బీఈడీ కాలేజ్ ఉంది. కానీ వాళ్ల కోసం ఒక్క ట్రైబల్ డీఎస్సీ కూడా వేయలేదు. గిరిజనులు, ఆదివాసీలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వానికి శ్రద్ధ లేదని అన్నారు. జల్, జమీన్, జంగల్ అని పోరాడిన గిరిజన, ఆదివాసీలను పట్టించుకోకపోవటం దారుణం. వాళ్ల తరపున జాగృతి ముందుండి పోరాటం చేస్తుంది. గిరిజనులకు, ఆదివాసీలకు రిజర్వేషన్లు ఉన్నాయని చాలా మంది అంటుంటారు. భద్రాచలం చుట్టు ఉన్న ఐదు గ్రామాలను ఏపీ లో కలిపారు. సలు ముంపుతో సంబంధం లేని గ్రామాలను ఏపీ లో కలపటం అన్యాయం. ఆ ఐదు గ్రామాల ప్రజలు ఏమీ కావాలన్న భద్రాచలం వచ్చే పరిస్థితి ఉంది. కానీ వారికి భద్రాచలంలో ఆరోగ్యశ్రీ వర్తించటం లేదు. కనీసం తక్షణ రిలీఫ్ గా ఆరోగ్యశ్రీ వర్తించేలా చేయాలి. రాముల వారి మాన్యాలు కాపాడుకోవాలంటే పురుషోత్తమం పట్నం లో రిటైన్ వాల్ కట్టాల్సిందే. దీని కోసం బీజేపీ ఎంపీలు, పెద్ద నేతలు ప్రయత్నం చేయాలని కోరుతున్నా. అయోధ్య కన్నా కూడా భద్రాచల రాముల వారి చరిత్ర గొప్పది. స్వయంగా రాముల వారే దర్శనం ఇచ్చిన భద్రాచలం టెంపుల్ ను అభివృద్ధి చేసే మనసు బీజేపీకి రావటం లేదు. ఐదు గ్రామాల సమస్య బీజేపీ నేతలతోనే పరిష్కారమవుతుంది. వాళ్లే వెంటపడి చేయించాలి. చంద్రబాబు నాయుడి ని కూడా ఈ సమస్య పరిష్కారానికి కృషి చేయాలని రిక్వెస్ట్ చేస్తున్నా. భద్రాచలం ముంపుతో సంబంధం లేకుండా ఉన్న ఐదు గ్రామాలను ఏపీ లో కలిపారు. ఈ ఐదు గ్రామాలను తెలంగాణకు ఇచ్చేయాలని చంద్రబాబు నాయుడు గారిని కోరుతున్నా. ప్రసాద్ స్కీం కింద రాముల వారి టెంపుల్ అభివృద్ధికి 3 వందల కోట్లు ఇవాలి. భద్రాచలం టెంపుల్ కు రూ. 350 కోట్లు ఇస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కానీ ఆరు గ్యారంటీలు, పెన్షన్లు ఇవ్వకుండా ఎలా మాట తప్పారో...దేవుడి విషయంలోనూ అలాగే మాట తప్పారు. ప్రజలను మోసం చేసినట్లే రేవంత్ రెడ్డి ప్రెస్ వాళ్లను కూడా మోసం చేశారని ఆరోపించారు.

# రెండేళ్లలోనే తెలంగాణ రాష్ట్రానికి కొత్త దిశ



**హైదరాబాద్:డిసెంబర్19 పెన్ పవర్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం, రెండేళ్ల పాలనలోనే తెలంగాణకు స్పష్టమైన కొత్త దిశను చూపించిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

తెలంగాణ ప్రజలు ఏ మార్పు కోరుకొని కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం ఉంచారో, ఆ మార్పును కేవలం రెండేళ్లలోనే ప్రజల కళ్ల ముందే నిలబెట్టామని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని, విశ్వాసాన్ని ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుందని స్పష్టం చేశారు.

తెలంగాణ సమాచార పౌర సంబంధాల శాఖ, మీడియా అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో నాంపల్లిలోని మీడియా అకాడమీలో జిల్లా ప్రజా సంబంధాల అధికారులతో శుక్రవారం నిర్వహించిన పునశ్చరణ తరగతులకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "మేం అధికారం చేపట్టినప్పుడు తెలంగాణ అన్ని రంగాల్లో తీవ్రమైన సంక్షోభంలో ఉంది. ఒక్కో మెట్టు ఎక్కుతూ ఆ సంక్షోభం నుంచి బయటపడి, అభివృద్ధి%-%సంక్షేమాలను పరుగులు పెట్టిస్తున్నాం" అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేదవాడికి అండగా నిలిచామని తెలిపారు. వ్యవసాయం, విద్య, వైద్యం, గృహ నిర్మాణం, సన్నబియ్యం పంపిణీ, రేషన్ కార్డులు, ఉపాధి కల్పన వంటి ప్రతి రంగంలో ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలబెడుతున్నాయని అన్నారు.

అయితే, ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలు ఆశించిన స్థాయిలో ప్రజల్లోకి చేరడం లేదని అన్నారు. ప్రజలకూ ప్రభుత్వానికీ వారధిగా ఉండాల్సిన ప్రజా సంబంధాల అధికారుల పాత్ర మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని సూచించారు.

ప్రస్తుత మీడియా మార్పులకు అనుగుణంగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు డిజిటల్ మీడియా సమన్వయంతో ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. వేగంగా విస్తరిస్తున్న సోషల్ మీడియాను ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రచారానికి శక్తివంతమైన సాధనంగా వినియోగించాలని అన్నారు. క్షేత్రస్థాయికి వెళ్లి విజయవంతంగా అమలవుతున్న ప్రభుత్వ పథకాలను ప్రత్యక్షంగా పరిశీలించి, వాటిని ప్రజలకు చేరేలా సృజనాత్మక ప్రచారం చేయాలని ఆదేశించారు.

ప్రతి జిల్లాకు సమర్థవంతమైన డీపీఆర్వో ను నియమించాలని, ఇతర విభాగాలలో ఉన్నవారి డిప్యూటేషన్లను రద్దు చేయాలని, అర్హులైన ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని, ఈ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సమాచార శాఖ కమిషనర్‌ను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, ఐడీసీ ఛైర్మన్ మువ్వ విజయబాబు, ఐ%ఆ%పీఆర్ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, సీఎం సీపీఆర్వో జి. మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# 22న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ వెల్ఫేర్ సుమ్మిట్

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ లు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు పై సమగ్రంగా చర్చించేందుకు అసోసియేషన్ ఆఫ్ ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ (ఏ పి ఎస్ ఏ ) ఈనెల 22న మంత్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం లో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ వెల్ఫేర్ సుమ్మిట్ ను నిర్వహిస్తున్నట్లు చైర్మన్ భాస్కర్ రెడ్డి తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమ్మిట్ విషయాలను అప్ చీఫ్ అడ్వైజర్ మాజీ డిజిపి స్వరన్ జిత్ సెన్, అధ్యక్షుడు కెప్టెన్ బుద్ధ ఏ ఆర్ ఐ తో కలిసి వివరించారు. కనీస వేతనాలను పెంచడం, వేతన సవరణ చట్టం వంటి అంశాలపై చర్చిస్తామని తెలిపారు. 44 వేల క్రితం ప్రారంభమైన ప్రైవేట్ సెక్యూరిటీ వ్యవస్థ ప్రాముఖ్యత వారికి కల్పించాల్సిన సౌకర్యాలు, ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు వంటి అంశాలపై పనిచేస్తుందని అన్నారు. ఇందులో చర్చించిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీష్ రెడ్డి, రవీందర్, వెంకట నరసింహారావు, రాధిక ఏం నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో పంతుళ్లతో పర్యవేక్షణలా?

**హైదరాబాద్ పెన్ పవర్:** ఉపాధ్యాయుడు అంటే విద్యార్థులకు జ్ఞానం, నైపుణ్యాలు,మంచి అలవాట్లు నేర్పే వ్యక్తి. దేశ భవిష్యత్తుకు పునాది వేసే శిల్పి అని చెప్పాలి. విద్యార్థులకు సరైన మార్గంలో నడిపించే దీపస్తంభం లాంటివారు.వ్యక్తిత్వాన్ని,నైతిక విలువలను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తారు.దేశ భవిష్యత్తుకు పునాది వేసే, వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో సహాయపడతారు. విద్యార్థులలో ఉత్తమమైన లక్షణాలను ప్రోత్సహించి, దేశానికి సేవ చేసేలా ప్రేరేపించే మార్గదర్శకులు ఉపాధ్యాయులే. కానీ నేటి విద్యావ్యవస్థలో ఉపాధ్యాయుడి యొక్క స్థానం ప్రశ్నార్థకం ఉపాధ్యాయుడి ప్రథమ కర్తవ్యం గా భావించే బోధన తప్ప నేటి ఉపాధ్యాయుడు మిగిలిన కార్యక్రమాలన్నీ నిర్వహించడం ఆలోచించాల్సిన విషయం. చివరకు ఉపాధ్యాయులచే పర్యవేక్షణ బాధ్యతలు కూడా నిర్వర్తింపజేయడం కేవలం తెలంగాణ ప్రభుత్వానికే చెల్లిందనడంలో అతిశయోక్తి లేదు. సాక్షాత్తు తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి గారి విద్యాశాఖ మంత్రిగా ఉన్న తరుణంలో ఇటువంటి దుస్థితి నెలకొనడం శోచనీయం. పాఠశాలల పర్యవేక్షణను విద్యాశాఖ అధికారులు, డిప్యూటీ డిఈఓలు, మండల విద్యాధికారులు చేపట్టాల్సి ఉండగా రాష్ట్ర విద్యాశాఖ టీచర్లతో పాఠశాలల పర్యవేక్షణ చేయించాలని నిర్ణయించి అందుకు అనుగుణంగా ఉత్తర్వులు జారీచేయడమే ఉపాధ్యాయవర్గంలో వ్యతిరేకతకు కారణమైనది. నిజానికి పాఠశాలల పర్యవేక్షణకు ఇప్పటికే విద్యాధికారులు, డీఈవోలు డిప్యూటీ విద్యాధికారులు, మండల విద్యాధికారులతో పాటు మండల నోడల్ ఆఫీసర్లు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు ఉండగా అది చాలదన్నట్లు మళ్ళీ కొత్తగా ఉపాధ్యాయుల బృందంతో పర్యవేక్షణలు చేయించమేమిటని ఉపాధ్యాయ సంఘాలు,79 సంవత్సరాల చరిత్ర గల స్టేట్ టీచర్స్ యూనియన్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇప్పటికే చాలామంది ఉపాధ్యాయులు డిప్యుటేషన్, ఫారిన్ సర్వీసుల పేర్లతో మండల విద్యా వనరుల కేంద్రం నుండి పాఠశాల విద్యాశాఖ కార్యాలయం వరకు బదులకు, బోధనకు దూరంగా పనిచేస్తున్నారు.మళ్ళీ పర్యవేక్షణ పేరుతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు రెండు వేలకు పైగా టీచర్లను బోధనకు దూరం చేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నిస్తున్నారు. పర్యవేక్షణను వద్దనడంలేదు కానీ పర్యవేక్షణ ఎవరు చేయాలో వారే చేయాలిగాని టీచర్లను పర్యవేక్షణకు పంపడంవల్ల ఆ ఉపాధ్యాయులు బోధనకు దూరం అవుతారని తద్వారా ఆ పాఠశాల విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని ఇటువంటి అనాలోచిత ఉత్తర్వులను వెనక్కు తీసుకోవాలని ఎస్టీయూ ఇప్పటికే అధికారులకు ప్రాతినిధ్యం చేసినది.ఇప్పటికే పాఠశాలల్లో ఉపాధ్యాయులు రోజులో సగానికి పైగా బోధనేతర పనులతో సతమతమవుతున్నారు. విద్యార్థులకు ఫేషియల్ రికగ్నిషన్ యాప్ ద్వారా హాజరు,రాగి జావా,మధ్యాహ్న భోజనం,అల్పాహారం పంపిణీ అధికారులు అడిగే వివిధరకాల ప్రొఫార్మాలను నింపడం పంపడం తోటే సమయం సరిపోతోంది. ఇప్పుడు పర్యవేక్షణ పేరుతో కొంతమంది ఉపాధ్యాయులను నియమించడంతో ఉన్న ఉపాధ్యాయులపై అదనపు భారం పడనుంది. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందకుండా పోతుంది. ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇచ్చి,నూతన ఉపాధ్యాయుల నియామకం చేపట్టిన ప్రభుత్వం డిప్యూటీ విద్యాధికారులు, యం ఈ వో పోస్టుల భర్తీకై తగిన నిర్ణయం తీసుకోవాలి. పక్క తెలుగు రాష్ట్రంలో వియమించినట్లు పరిపాలనకు ఒక అధికారి, అకడమిక్‌కు ఒక అధికారి అన్నట్లు ఇద్దరు యంఈవోలను నియమించాలి.ఉమ్మడి సర్వీసు రూల్స్ పేరుతో జాప్యం చేయడం వల్ల విద్యాశాఖకు తీరనినష్టం చేకూరుతుంది. ఇప్పటికే ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్ల కొరత ఉన్నది. ఇప్పుడు పర్యవేక్షణ పేరుతో మరికొంతమంది పాఠశాల్లో బోధనకు దూరమవుతారనేది వాస్తవం ఇప్పటికైనా గౌరవ ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకుని ఇప్పుడివ్వడే గాడిన పడుతున్న విద్యావ్యవస్థను పరిరక్షించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది.

## సులభంగా, సౌకర్యవంతంగా సినిమాల నిర్మాణానికి తెలంగాణ అనుకూలం

-3 పేజీ తరువాయి

సినిమా, టెలివిజన్ ఎకో సిస్టంను మరింత అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని తెలిపారు. ఇక్కడ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహించడం తెలంగాణకు ఒక మైలురాయిగా ఆయన పేర్కొన్నారు. యువ ప్రతిభావంతులను వెలికితీయడానికి, కొత్త ఆలోచనలకు అంకురార్పణ చేయడానికి లఘు చిత్రాలు దోహదపడతాయని ఆయన అన్నారు.సినిమాలలో ప్రజల సంస్కృతి, జీవన విధానం ప్రతిబింబించాలని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఎఫ్‌డీసీ, దాదా సాహెబ్ ఫాల్కే స్కూల్ ఆఫ్ ఫిల్మ్ స్టడీస్, తెలంగాణ టూరిజం శాఖ ఆధ్వర్యంలో ఐమ్యాక్స్‌లో రేపు, ఎల్లుండి ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో చిత్రాలను ప్రదర్శించనున్నారు. దాదాపు 10 దేశాల నుంచి 700కు పైగా లఘు చిత్రాలు ప్రదర్శనకు రాగా, జ్యూరీ సభ్యులు ఉత్తమ చిత్రాలను ఎంపిక చేసి ప్రదర్శిస్తారు.

## పేద విద్యార్థిని కోసం సొంత ఇల్లు తాకట్టు పెట్టిన హరీశ్ రావు

-3 పేజీ తరువాయి

అప్రమాలజీ విభాగంలో కన్వీనర్ కోటాలో సీటు దక్కించుకున్నారు. అయితే, ఏటా రూ. 7.50 లక్షల ఫీజు చొప్పున మూడేళ్లపాటు చెల్లించాల్సి ఉండగా, ఆ కుటుంబం అంత పెద్ద మొత్తాన్ని భరించే స్థితిలో లేదు. బ్యాంకులు కూడా ఆస్తులు లేకుండా రుణం ఇచ్చేందుకు నిరాకరించాయి. ఫీజు చెల్లింపు గడువు దగ్గర పడటంతో ఏం చేయాలో తెలియక వారు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ కష్టాన్ని మమత తండ్రి హరీశ్ రావు దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న ఆయన వెంటనే స్పందించారు. సమయం తక్కువగా ఉండటంతో సిద్దిపేటలోని తన నివాసాన్ని యూనియన్ బ్యాంకులో మార్టిగేజ్ చేసి రూ. 20 లక్షల విద్యా రుణం మంజూరు చేయించారు. అంతేకాకుండా హాస్టల్ ఫీజుల కోసం మరో లక్ష రూపాయలను తన సొంత నిధుల నుంచి అందించి ఆ విద్యార్థిని చదువుకు భరోసా ఇచ్చారు. హరీశ్ రావు తన ఇంటిని తాకట్టు పెట్టడం ఇది తొలిసారి కాదు. గతంలో సిద్దిపేట ఆటో కార్మికుల సంక్షేమం కోసం కూడా ఇలాగే తన ఇంటిని మార్టిగేజ్ చేసి, వారి కోసం 'ఆటో క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ' ఏర్పాటుకు తోడ్పడ్డారు. ఒక నిరుపేద విద్యార్థిని డాక్టర్ కావాలన్న కలను సాకారం చేసేందుకు హరీశ్ రావు చూపిన చొరవపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం.. ప్రభాకర్ రావు కస్టడీని పొడిగించిన సుప్రీంకోర్టు

-3 పేజీ తరువాయి

సంగతి తెలిసిందే. అప్పటి నుంచి వారం రోజుల పాటు ఆయన్ను విచారించిన సిట్, కస్టోడియల్ రిపోర్టును కోర్టుకు సమర్పించింది. నిందితుడు విచారణలో కీలక సమాచారం ఇవ్వకుండా, దర్యాప్తునకు సహకరించడం లేదని సిట్ తరపు న్యాయవాది కోర్టుకు వివరించారు. కేసులో మరింత లోతుగా దర్యాప్తు చేసేందుకు మరోసారి కస్టోడియల్ విచారణ అవసరమని అభ్యర్థించారు.ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, సిట్ అభ్యర్థనను అంగీకరించింది. ఈనెల 25 వరకు ప్రభాకర్‌రావును సిట్ కస్టడీకి అప్పగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో ఈ కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## గెలిచినా సర్పంచ్ లు అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలి

**వైరా, డిసెంబర్ 19 పెన్ పవర్:** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన సర్పంచులు పల్లెల అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. కరకగూడెం మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులను ఆయన సన్మానించి అభినందనలు తెలిపారు. ప్రజలు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన సూచించారు.

## గర్భిణి మృతదేహాన్ని అడ్డుకున్న గ్రామస్తులు

**పాల్వంచ, డిసెంబర్ 19 పెన్ పవర్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలంలో గుండెపోటుతో మరణించిన తొమ్మిది నెలల గర్భిణి లలిత (35) మృతదేహాన్ని అంత్యక్రియల కోసం గ్రామానికి తరలిస్తుండగా, ఊరికి కీడు జరుగుతుందని గ్రామస్తులు అడ్డుకున్నారు. బీఆర్ఎస్ నాయకుడు జాడి ప్రభాకర్తో పాటు కొందరు గ్రామస్తులు, గర్భిణి మృతదేహాన్ని గ్రామంలోకి తీసుకురావడం మంచిది కాదని, గ్రామ శివారులోనే అంత్యక్రియలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. దీంతో గ్రామ శివారులోనే టెంట్ వేసి, మల్లన్న వాగు బ్రిడ్జి సమీపంలోని శ్మశానవాటికలో అంత్యక్రియలు పూర్తి చేశారు.

## ఎన్‌కౌంటర్లో మరో మావోయిస్టు మృతి

**సత్తుపల్లి, డిసెంబర్ 19 పెన్ పవర్:** సుక్మా జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. తాజాగా బీజాపూర్ జిల్లా బైరంఘడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అడవుల్లో డీఆర్జీ (డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్) బలగాలు, మావోయిస్టుల మధ్య శుక్రవారం ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఒక మావోయిస్టు మృతదేహాన్ని బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. సంఘటనా స్థలం నుంచి ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాయి. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఎదురుకాల్పులు కొనసాగుతున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు.

## హాస్టల్ గొడవ పై అధికారుల విచారణ

**నర్సంపేట, డిసెంబర్ 19 పెన్ పవర్:** వరంగల్ జిల్లా నర్సంపేటలోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో రాత్రి విద్యార్థుల మధ్య జరిగిన గొడవపై శుక్రవారం ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ సౌజన్య విచారణ చేపట్టారు. ఈ గొడవలో గాయపడి, స్పృహ కోల్పోయిన 9వ తరగతి విద్యార్థి దీపక్ ను ఆమె పరామర్శించారు. ప్రస్తుతం దీపక్ పరిస్థితి నిలకడగా ఉంది. గొడవ జరిగినప్పుడు అందుబాటులో లేని వార్డెన్, ఉపాధ్యాయులపై కూడా విచారణ జరుగుతోంది.

## వికలాంగురాలికి వీల్ చైర్ అందజేసిన నేతాజీ సర్వీస్ టీమ్

**వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 19 పెన్ పవర్:** గీసుగొండ మండలం, మచ్చాపూర్ గ్రామానికి చెందిన వికలాంగురాలైన నాగమణికి నేతాజీ సర్వీస్ టీమ్ వారు వీల్ చైర్ ను శుక్రవారం అందజేశారు. ఆమె తండ్రి కోల అగయ్య, తల్లి మరణించిన ఆరేళ్లుగా కూతురిని కంటికి రెప్పలా చూసుకుంటున్నారు. వీరి పరిస్థితి తెలుసుకున్న నేతాజీ సర్వీస్ టీమ్ సభ్యులు అగయ్య కుటుంబాన్ని పరామర్శించి, వీల్ చైర్ ను గ్రామ సర్పంచ్ బొడ కుంట్ల మానస ప్రకాశ్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో అనిల్, హరీష్, సాయి, కిరణ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## సాంప్రదాయ నృత్య కళాకారిణి యామిని

**హైదరాబాద్ పెన్ పవర్:** యామినీ కృష్ణమూర్తి. నాట్యకళతో పెనవేసుకున్న ఈ పేరు వినని భారతీయులు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. పద్మశ్రీ, పద్మ భూషణ్, పద్మ విభూషణ్ మూడు సొంతం చేసుకున్న ప్రతిభాశాలి. నాట్య కళారీతులైన భరత నాట్యం, కూచిపూడి, ఒడిస్సీ నృత్యాలలో పరి పూర్ణత్వం సాధించిన ప్రముఖ నాట్య శాస్త్ర కోవిదురాలు. దేశవిదేశాల్లో వేలాది నాట్య ప్రదర్శనలు ఇవ్వడమే కాక, విదేశాల్లో కూచిపూడి నాట్యానికి మిగుల ప్రచారం కల్పించిన ప్రతిభాశాలి. వివిధ రకాల నృత్యాలను కళా పూర్ణులైన గురువుల వద్ద ఎంత నేర్చుకున్నా, తనదంటూ ప్రత్యేక ఒరవడి, బాణీని ఏర్పరకుని ప్రత్యేక ముద్ర వేసుకున్నారు.ప్రదర్శించేది ఏ నాట్య రకమైనా, ఒకదాని కొకటి మేళవింపు కాకుండా, సాంప్రదాయ పద్దతులను అతిక్ర మించకుండా, నృత్య రీతులను కలగాపులగం చేయకుండా ప్రదర్శించడం ఆమెకే సొంతం. అంతర్జాతీయ స్థాయిలో కూచిపూడి నర్తనానికి ఖ్యాతి రావడానికి చాలా కాలం ముందే ఈమె అమెరికా, ఐరోపా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఇండోనేషియా, బ్యాంకాక్, సింగపూర్, బర్మా ఇత్యాది ఎన్నోదేశాలు పర్యటించి ఆయా చోట్ల నృత్య ప్రదర్శనలిచ్చి, భారతీయ నాట్య గొప్పతనాన్ని చాటి చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లా, మదనపల్లిలో 1940 డిసెంబరు 20న జన్మించిన ఆమె కుటుంబంతో పాటు తమిళనాడు లోని చిదంబరంలో స్థిరపడింది. ఆమె పూర్తి పేరు యామినీ పూర్ణతిలకం. తన తండ్రి ప్రోత్సాహంతో తన 5వ ఏట చెన్నైలోని రుక్మిణీదేవి అరండేల్ కళాక్షేత్రంలో భరత నాట్యము నేర్చుకోవడము ప్రారంభించింది. భరత నాట్యంలో ఈమె గురువులు కాంచీపురం ఎల్లప్ప పిళ్ళై, చొక్కలింగం పిళ్లై, బాలసరస్వతి, తంజావూర్ కిట్టప్ప, దండాయుధ పాణి, మైలాపూర్ గౌరి అమ్మ మొదలైనవారు. ఈమె వేదాంతం లక్ష్మీనారాయణ శాస్త్రి, చింతా కృష్ణమూర్తి, పసుమర్తి వేణుగోపాల కృష్ణశర్మ వంటి వారి వద్ద కూచిపూడి నేర్చింది. పంకజ చరణ్‌దాస్, కేలూచరణ్ మహాపాత్రల వద్ద ఒడిస్సీ నేర్చుకొన్నది. ఎం.డి.రామనాథన్ దగ్గర కర్ణాటక సంగీతం, కల్పక్కం స్వామినాథన్ దగ్గర వీణ నేర్చుకొంది. కర్ణాటక సంగీతం కూడా నేర్చుకుని పాటపాడ్నుతూ, భరతనాట్యం, కూచిపూడి నృత్యాల్లో ప్రావీణ్యం సంపాదించి, యామిని 1957లోతన 17వ యేట చెన్నైలో 1957వ సంవత్సరంలో తొలి నృత్య ప్రదర్శన ఇచ్చింది. అప్పటి నుంచి వేలాదిగా ప్రదర్శనలిచ్చి దేశ, విదేశాల్లో పేరు పొందినది. 20సంవత్సరాల వయసు వచ్చే సమయానికి ఈమె ఒక ప్రతిభావంతురాలైన నర్తకిగా గుర్తింపు పొంది, తన మకామును ఢిల్లీకి మార్చింది. దేవులపల్లి కృష్ణశాస్త్రి ఆకాశవాణి కోసం రచించిన క్షీరసాగర మధన" నృత్య రూపకాన్ని కూచిపూడి సిద్ధేంద్ర కళాక్షేత్రంలో, మొదటి సారి యామినీ కృష్ణమూర్తి "విశ్వమోహిని" పాత్రలో, ధన్వంతరి, మహావిష్ణువు పాత్రల్లో వేదాంతం సత్యనారాయణ శర్మ నటించి ప్రేక్షకుల హృదయాలలో చెరగని ముద్ర వేశారు. భామాకలాపం"లో సత్యభామగా అవతరించే వైఖరి, "మండూక శబ్దం"లో కృష్ణదేవరాయల ప్రశస్తిని లీలగా చూపే అభినయం, భంగిమల్లోని ఠీవి, ఔచిత్యం, "సింహాసనస్థితే" శ్లోకంలో దేవిని కళ్ళకు కట్టిస్తూ పట్టే భంగిమలు, "కృష్ణశబ్దం"లో భావతీవ్రత, లాలిత్యం, వైవిధ్యం ఈమె ప్రతిభకు తార్కాణాలు. వేదాలకు కొన్ని పసందైన జతులతో ఈమె కూర్చిన నృత్యం ఈమె పాండిత్యానికి ఉదాహరణ. కూచిపూడి నృత్యానికి సంబంధించి డీవీడీలు విడుదల చేసింది. తన నృత్యప్రస్థానాన్ని "రేణుకా ఖాండేకర్" సహకారంతో "ఎ ప్యాషన్ ఆఫ్ డాన్స్" పేరుతో పుస్తకంగా రాసింది. "నృత్యమూర్తి" సీరియల్‌ను పదమూడు భాగాలుగా ఆమె రూపొందించి దూరదర్శన్‌లో ప్రసారం చేసింది. మన సంస్కృతీ వైభవానికి గోపురమై నర్తనశిల్పాల ఆధారంగా, స్థలపురాణాలు, చరిత్ర జోడించి వ్యాఘ్రపాద, పతంజలి సూక్తులు, కర్ణాటక సంగీతం రుచిచూపిస్తూ ఈ సీరియల్‌లో నృత్య సర్వస్వాన్ని ఇమిడ్చి చూపించింది. తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన నర్తకిగా నియమించబడింది. న్యూఢిల్లీలోని ఇందిరా ప్రియదర్శిని ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ మ్యూజిక్ అండ్ డాన్స్ అనే సంస్థకు ఈమె డైరెక్టరుగా సేవలను అందించడం తో పాటు, ఢిల్లీలో నృత్య కౌస్తుభ కల్చరల్ సొసైటి యామిని స్కూల్ ఆఫ్ డాన్స్ పేరుతో ఒక సంస్థను ఏర్పాటు చేసి యువతకు భరతనాట్యం, కూచిపూడి నృత్యాల్లో శిక్షణ అందించడంపై ప్రధానంగా దృష్టి సారించింది.ఫిలింస్ డివిజన్ ఆఫ్ ఇండియా 1971లో ఏల్చూరి విజయరాఘవ రావు సంగీత దర్శకత్వంలో "యామినీ కృష్ణమూర్తి" పై 20 నిమిషాల ఒక డాక్యుమెంటరీ సినిమా తీసింది. క్షీరసాగర మథనం నృత్య నాటికను భారత మలి రాష్ట్రపతి సర్వేపల్లి రాధాక్రిష్ణన్ ముందు ప్రదర్శించి ఆయన నుండి ,"భామావేణీ" బిరుదును అందుకున్నది. అంతే కాక యామిని సేవలను గుర్తించిన ప్రభుత్వం 1968లో పద్మశ్రీ 2001లో పద్మ భూషణ్ 2016లో పద్మ విభూషణ్ పురస్కారాలను ప్రదానం చేసింది. 2014లో మహిళా దినోత్సవం సందర్భంగా శాంభవి స్కూల్ ఆఫ్ డాన్స్ సంస్థ యామినికి నాట్య శాస్త్ర పురస్కారాన్ని అందించింది. 2017లో విశాఖపట్నంలో విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ వారు ఈమెకు స్వర్ణకమలం బహూకరించి "నాట్య విద్యాభారతి" అనే బిరుదును ఇచ్చి సత్కరించారు. వివాహం చేసుకోకుండా అవివాహితగానే వుండి నాట్యరంగానికి తన పూర్తి జీవితాన్ని అంకితం చేసిన కళా తపస్వి నిగా గుర్తింపు పొందినది.

## సరస్వతి పుత్రిక పై హరీష్ ఔదార్యం..!!

**హైదరాబాద్ పెన్ పవర్:** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు మరోసారి తన మానవతా ఔదార్యాన్ని చాటిచెప్పారు. ఆపదలో ఉన్నారంటే ఆగమేఘాల మీద స్పందించే హరీశ్ రావు గారు తాజాగా ఓ నిరుపేద వైద్యవిద్యార్థిని భవిష్యత్తుకు చేయూత అందించారు. ఆ విద్యార్థినికి బ్యాంకు రుణం దక్కడానికి ఏకంగా తన సొంత ఇంటినే తనఖా పెట్టి పెద్దమనసు చాటుకున్నారు. సిద్దిపేటకు చెందిన కొంక రామచంద్రం టైలరింగ్ వృత్తి చేస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఆయన పెద్ద కుమార్తె మమత విజయవాడలోని సిద్ధార్థ మెడికల్ కళాశాలలో ఉచితంగా ఎంబీబీఎస్ సీటు సాధించి చదువు పూర్తి చేసింది. పీజీ ఎంట్రన్స్ పరీక్ష రాయగా మహబూబ్నగర్ లోని ఎస్వీఎస్ మెడికల్ కళాశాలలో ఆప్తమాలజీ విభాగంలో పీజీ సీటు వచ్చింది. ప్రభుత్వ కన్వీనర్ కోటా లోనే సీటు వచ్చినప్పటికీ మూడేళ్ల పాటు ప్రతి సంవత్సరం రూ. 7.50 లక్షల చొప్పున ట్యూషన్ ఫీజు చెల్లించాలి. ఈనెల 18వ తేదీ చివరి గడువు ఉంది. ఆర్థిక స్తోమత లేని రామచంద్రం అంత డబ్బు చెల్లించలేక మనోవేదనకు గురయ్యాడు. బ్యాంకులో ఎడ్యుకేషన్ లోన్ కోసం ప్రయత్నించగా ఏవైనా ఆస్తులు మార్టిగేజ్ చేస్తేనే లోన్ ఇస్తామని బ్యాంకు అధికారులు సమాధానం ఇచ్చారు. తనకు ఎలాంటి స్థిరాస్తులు లేవని చెప్పడంతో ఆ దారి కూడా మూసుకపోయింది. దీంతో గతంలో తన కూతుళ్లకు ఎంబీబీఎస్ సీట్లు వచ్చినప్పుడు హరీష్ రావు గారు ఆర్థిక సహాయం చేసిన విషయం గుర్తుకొచ్చి. మళ్లీ ఆయనే ఆదుకుంటారని భావించి ఈ విషయాన్ని చేరవేశారు. విషయం తెలవగానే వెంటనే హరీష్ రావు స్పందించి సిద్దిపేటలోని తన ఇంటిని మార్టిగేజ్ చేసి మూడేళ్లకు సరిపడా దాదాపు రూ. 20 లక్షల రూపాయల ఎడ్యుకేషన్ లోను మంజూరు చేయించారు. దీంతో ఆ డబ్బులను కళాశాలలో చెల్లించి సీటు దక్కించుకున్నారు.

అప్పు చేయొద్దు..హాస్టల్ ఫీజు కూడా ఇచ్చిన హరీష్ రావు.

మొదటి సంవత్సరం హాస్టల్ కు లక్ష రూపాయలు అవుతుందని హరీష్ రావు గారి దృష్టికి రాగ మళ్ళీ హాస్టల్ ఫిజు కు ఎలాంటి అప్పు చేయొద్దని అ లక్ష రూపాయలు కూడా నేనే చెల్లెస్తా అని హరీష్ రావు గారు ఇచ్చారు.

నాడు ఆటో కార్మికులకు అండగా

**నేడు పేద విద్యార్థిని చదువుకు చేయూతగా.**

సిద్దిపేట నియోజకవర్గంలోని ఆటో కార్మికుల సంక్షేమం కోసం మూడేళ్ల క్రితం తన ఇంటిని మార్టిగేజ్ చేసి బ్యాంకు ద్వారా రుణం ఇప్పించారు. ఆ ఫలితంగానే సిద్దిపేట ఆటో క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు కావడమే గాకుండా వందలాది మంది ఆటో కార్మికులకు కొండంత భరోసాగా నిలిచింది. నేడు రుణం పొందిన ఆటో కార్మికులు ప్రతీ నెల పొదుపు చేస్తూ రుణం డబ్బులను వాయిదాలు లేకుండా చెల్లిస్తున్నారు. ఆపత్కాలంలో తమకు సొసైటీ ఉందని గట్టి ధీమాను హరీష్ రావు గారు వారికి కల్పించారు. ఆయన చేసిన సహాయం వందలాదిమంది ఆటో కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపడానికి దోహద పడింది. నేడు నిరుపేద విద్యార్థిని మమత కు వైద్యవిద్యకు సంబంధించి పీజీ ఎంట్రన్స్ లో సీటు దక్కినా కనీసం ట్యూషన్ ఫీజు లేక, ఆ సీటు నే కోల్పోయే పరిస్థితి తలెత్తింది. విషయం తన దృష్టికి రావడంతో ఆ అమ్మాయికి బ్యాంకు రుణం అందడానికి తన స్వగృహాన్ని మరోసారి మార్టిగేజ్ చేయడానికి కూడా వెనుకాడలేదు. ఈ ప్రక్రియ శరవేగంగా జరిగేలా యూనియన్ బ్యాంకు అధికారులతో మాట్లాడుతూ.. సబ్ రిజిస్టర్ ద్వారా ఇంటి పత్రాలను మార్టిగేజ్ చేసి సరైన సమయానికి మమత కు ఎడ్యుకేషన్ లోన్ మంజూరు కావడంలోనూ చొరవ చూపారు

# ప్లాన్ బీ దిశగా కాంగ్రెస్ అడుగులు

**హైదరాబాద్, డిసెంబర్ 19 (న్యూస్ పల్స్)**



ప్రభుత్వంలో ఉన్నాం..పైగా జూబ్లీహిల్స్ బైఎలక్షన్‌లో గెలిచాం. ఇదే మంచి మూమెంట్ అంటూ ఎట్టకేలకు అన్ని అడ్డంకులు దాటుకుని..పంచాయతీ పోల్స్ పెట్టింది కాంగ్రెస్ సర్కార్. మూడు విడతల్లో 12వేల 726 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ గట్టి నమ్మకం పెట్టుకుంది. కచ్చితంగా పంచాయతీల్లో వార్వన్సైడే అని డిసైడ్‌అయిపోయింది. 90 శాతానికి పైగా పంచాయతీల్లో పాగా వేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్లింది.సీఎం రేవంత్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలంతా పంచాయతీ సమరంలోనే మునిగిపోయారు. మెజారిటీ స్థానాలు కాంగ్రెస్ సానుభూతి పరులు గెలిస్తే కలిగే లాభాలను నేతలకు వివరించారు. సర్పంచ్ ఎన్నికల్లో సత్తా చాటితే..ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా జనంలోకి తీసుకెళ్లడంతో పాటు వచ్చే జనరల్ ఎలక్షన్కు ఫైట్ చేయడం ఈజీ అవుతుందనే ఆలోచన చేశారు. అందుకే సీఎం రేవంత్ ఈ ఎలక్షన్ను సీరియస్గా తీసుకున్నారు. జిల్లాల్లోనూ సభలు నిర్వహించడం ద్వారా సర్పంచ్ ఎన్నికల హీట్ పెంచారు.రెండేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి..పంచాయతీల్లో గెలవాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తూ స్వయంగా సీయం రేవంతే ఉమ్మడి జిల్లాల్లో సభలు నిర్వహించారు. దీంతో నేతలు చాలా సీరియస్ గా తీసుకొని మొదట్లో ఏకగ్రీవం చేసేందుకు ప్లాన్ చేశారు. మొదటి విడత ఎన్నికల్లో 67 శాతం ఫలితాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఆ తర్వాత రెండు, మూడు విడుతల్లో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ..మరింతగా పుంజుకోవడంతో కాంగ్రెస్ ఆలోచనలో పడింది.మొదటి విడతలో 67 శాతం గెలుపొందిన కాంగ్రెస్.. మూడు విడుతలు ముగిసే సరికి 52 శాతానికి పడిపోయింది. అనుకున్న దానికన్నా కాంగ్రెస్ వెనుకబడితే.. బీఆర్ఎస్ ఊహించినదానికన్నా పుంజుకోవడం చర్చనీయాంశంగా మారింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు మంచి ఫలితాలు వచ్చిన గ్రామీణ ప్రాంతంలో..బీఆర్ఎస్ మెల్లమెల్లగా పుంజుకుంటున్నట్లు సర్పంచ్ ఎన్నికల ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. దీంతో ఇక ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు వాయిదా వేసి.. ప్లాన్ బీ అమలు చేసే ఆలోచనలో పడ్డారట కాంగ్రెస్ పెద్దలు.పంచాయతీ ఎన్నికల్లో అనుకున్న విధంగా మంచి రిజల్ట్ వస్తే.. వెంటనే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టాలని అనుకున్నారట. కానీ 90 శాతం టార్గెట్ పెట్టుకుంటే 50 శాతానికే పరిమితం కావడంతో కాంగ్రెస్ పెద్దలు ఆలోచనలో పడ్డారట. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టడం కన్నా.. మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేశాకే ఎన్నికలకు వెళ్లాలని అనుకుంటున్నారట.ముఖ్యంగా వృద్ధులకు అందజేసే పెన్షన్ పెంపు, రైతు భరోసా నిధులను మరోసారి విడుదల చేసిన తర్వాత ఎన్నికలకు వెళ్తే బాగుంటుందనే ఆలోచన చేస్తున్నారట. ఈలోగా అర్బన్ ప్రాంతానికి సంబంధించిన మున్సిపల్ ఎన్నికలను పూర్తిచేయాలని ఆలోచనలో ఉందట. గ్రేటర్ హైదరాబాద్, మున్సిపల్ ఎన్నికల తర్వాత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను మార్చి, ఏప్రిల్లో నిర్వహించాలని అనుకుంటుందట కాంగ్రెస్ సర్కార్.పంచాయతీ ఎన్నికల ఫలితాల ఎఫెక్ట్ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై పడిందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే సర్పంచ్ ఎన్నికల్లో సత్తా చాటమని చెప్తూ మీడియా సమావేశంలో మాట్లాడిన సీఎం రేవంత్..ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు ఎప్పుడు పెడుతారన్న దానిపై మాత్రం క్లారిటీ ఇవ్వలేదు. అసెంబ్లీ సమావేశాలు పెట్టి..అన్ని పార్టీల ఒపీనియన్ తీసుకుని..ఎంపీటీసీ, జడ్పీటీసీతో పాటు మున్సిపల్ ఎన్నికలు ఎప్పుడు నిర్వహించాలన్నదానిపై డెసిషన్ తీసుకుంటామని సీఎం చెప్పడం కొసమెరుపు.

# యమపాశాలుగా టిప్పర్లు

**ఖమ్మం, డిసెంబర్ 19 (న్యూస్ పల్స్)**

మణుగూరు, భద్రాద్రి పవర్ ప్లాంట్ ప్రధాన రహదారి పై బొగ్గులారీలు వస్తున్నాయంటే ప్రజలు హడలిపోతున్నారు. లారీల దూకుడు రోజు రోజుకు పెరిగిపోతుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం పొంచి ఉందో అనే ఆందోళన చెందుతున్నారు. ప్రధానంగా మణుగూరులో అంతర్గతంగా బొగ్గును సరఫరా చేసే లారీల దూకుడుకు తోడు మణుగూరు ఓసీ, ఓసీ-2 నుంచి బొగ్గును బీటీపీఎస్కు బొగ్గు తరలించే టిప్పర్ల అతి వేగం మిగతా వాహనదారులకు ప్రాణ సంకటంగా మారుతోంది.బొగ్గు టిప్పర్లతో ప్రాణహాని ఉండడమే కాక పర్యావరణం దెబ్బతింటోందనే ఫిర్యాదులు వెల్లువెత్తు తున్నాయి. మణుగూరు టూ ఏటూరు నాగారం ప్రధాన రహదారి అంటేనే వాహన శోధకులతోపాటు, కార్మిక, కార్మికేతర కుటుంబాలు జంకుతున్నాయి. ఓ వైపు గుంతలు.. మరోవైపు వాహనాల రద్దీ. దీనికి తోడు బొగ్గు తరలించే టిప్పర్ల లారీ అతివేగం, డ్రైవర్ల ఇష్టారాజ్యం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. మణుగూరు నుంచి బీటీపీఎస్కు వెళ్లే లారీలు ట్రిప్పుల లెక్కన నడుస్తుండటం తో ఈ లారీలను నడిపే డ్రైవర్లు వేగానికి అడ్డూఅదుపు లేకుండాపోతోంది. మరో వైపు మణుగూరు నుండి బీటీపీఎస్ వెళ్లే ప్రధాన రహదారి నిత్యం ప్రమాదాలకు నెలవుగా మారింది. బొగ్గు లారీల ద్వారా కింద పడే బొగ్గు పెళ్లలు నుజ్జుగా మారి విపరీతమైన దుమ్ము ధూళికీ తోడు లారీల వెనక ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు కంటి నిండా బొగ్గు చూర పడడంతో వాహనదారులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. లారీలపై టార్పాలిన్లు కట్టడం లేదు. పైగా బొగ్గును కూడా లారీ బాడీకి సమాంతరంగా కాకుండా హెచ్చుగా పోయడం వల్ల మూలమలుపుల్లో బొగ్గు పెల్లలు రహదారిపై పడడంతో తరచూ ప్రమాదాలు జరుగున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. మణుగూరు, బిటిపిఎస్ ఈ మార్గంలో రెండు నిమిషాలకో టిప్పర్ చొప్పున బొగ్గు తీసుకుని పరుగులు తీస్తుంటాయి. సీరియల్ పోతుందని.. రోజుకు ఒక్కో టిప్పర్ నాలుగు నుంచి ఐదు ట్రిప్పులు వేయాల్సి రావడం, గంటలోపు గమ్యాన్ని చేరుకోవాలనే ఆతృతతో డ్రైవర్లు వేగంగా నడుపుతుండడంతో ప్రమాదాలు నిత్యకృత్యమయ్యాయి. ఈ మార్గంలో బొగ్గు టిప్పర్లు ఢీకొని అనేక మంది మృతి చెందగా,మరికొందరు తీవ్రగాయాలతో మంచానికే పరిమితమయ్యారు.బొగ్గు తరలించే సమయాన టిప్పర్ల నుంచి బొగ్గు పెళ్లలు రోడ్డుపై పడకుండా పట్టాలను కప్పాల్సి ఉంటుంది. కానీ త్వరగా వెళ్లాలనే ఆత్రుతతో పట్టాలను కప్పక బొగ్గు పెళ్లలు రోడ్డు పై పడి ప్రమాదాలకు కారణమవుతున్నాయి. అంతేకాక బొగ్గు దుమ్ము ఎగిసిపడు తుండడంతో వెనక వచ్చే ద్విచక్ర వాహన దారులు ఇబ్బంది పడుతున్నారు. బొగ్గు రవాణా టెండర్లలో విధిగా పట్టాలు పూర్తిగా కప్పాలనే నిబంధన ఉన్నా డ్రైవర్లు పెద్దగా పట్టించుకోవడం లేదు. అంతేకాక నల్లటి దుమ్ము లేస్తుండడంతో శ్వాసకోశ వ్యాధులు వచ్చే అవకాశముందని తెలిసి కూడా పట్టించుకోకపోవడం గమనార్హం.కొందరు టిప్పర్ చోదకులు పరిమితిని మించి బొగ్గు లోడును తీసుకెళ్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. లారీల వేగాన్ని, అధికలోడ్ను నియంత్రించి, సామర్థ్యాన్ని పరిశీలించాల్సిన సంబంధిత అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టకుండా మామూలుగా తీసుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. భద్రాద్రి పవర్ ప్లాంట్కు బొగ్గు రవాణా చేసే లారీల డ్రైవర్లకు ఒక్కరికి కూడా లైసెన్స్ లేదని.. మద్యానికి అలవాటుపడి వాహనాలు తోలుతుంటే రవాణాశాఖ అధికారులు నిద్రమత్తులో ఉన్నారని ప్రజలు విమర్శలు చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారి నుంచి రవాణాశాఖ అధికారులు చర్యలు తీసుకుంటే కొంతమేరైనా ప్రమాదాలను నివారించ వచ్చునని, ఆ దిశగా ఆ శాఖ అధికారులు ఇప్పటికైనా బొగ్గు లారీలపై చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నా రు.

# సమస్యలతో సర్పంచ్ లకు స్వాగతం

హైదరాబాద్, డిసెంబర్ 19, (న్యూస్ పల్స్)




దీర్ఘకాలికంగా గ్రామాలలో సర్పంచ్ పాలకమండలి పరిపాలన లేకపోవడంతో గ్రామాలలో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయి. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం గ్రామాలలో గ్రామ సర్పంచులు పాలకమండలి సభ్యులు గ్రామాల అభివృద్ధిలో కీలక భాగస్వామ్యంగా ఉన్నారు. గత సర్పంచులు పాలకమండలి సభ్యులు పదవీకాలం ముగిసిన దగ్గర నుండి గ్రామాలలో సరి అయిన పరిపాలన లేకపోవడం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే గ్రాంట్లు, అభివృద్ధి పథకాలకు ఇచ్చే నిధులు ఆగిపోవడంతో గ్రామాలలో అభివృద్ధి కుంటుబడింది.గ్రామపంచాయతీలకు కొత్త సర్పంచులు రావడంతో వారికి గ్రామాలలో అనేక సమస్యలు తో పాటు అభివృద్ధి పనులు , కేంద్ర రాష్ట్ర సంక్షేమ పథకాలను అమలుపరచడంలో కీలకం కానున్నారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం కూడా సర్పంచులు పాలక మండలి సభ్యులు లే గ్రామాల అభివృద్ధిలో కీలక భాగస్వామ్యం కానున్నారు.సర్పంచ్ పాలకమండలి ఆధ్వర్యంలో గ్రామాలు అభివృద్ధిలో రూపురేఖలు మారనున్నాయి.మండలంలో కొత్తగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ లు పాలకమండలి సభ్యులకు గ్రామాలు స్వాగతం పలుకుతూనే, వివిధ సమస్యలు కూడా స్వాగతం పలుకుతున్నాయి. 31 గ్రామపంచాయతీలలో గత సర్పంచులు పాలక మండలి సభ్యులు పదవీకాలం ముగిసిన తర్వాత, దీర్ఘకాలికంగా గ్రామాలలో పరిపాలన లేక అంతర్గత రోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మించడం, డ్రైనేజీ కాలువలలో కూడికలు తీయించడం , పారిశుధ్య పనులను చేయించడం , విద్యుదీకరణ పనులు, స్వచ్ఛమైన త్రాగు నీటి సౌకర్యం గ్రామాలలో ప్రజలందరికీ కల్పించడం, రైతులకు పంటలు పండించేందుకు సాగునీరు అందించడం, యువతకు, నిరుద్యోగులకు స్వయం ఉపాధి పథకాలను అందించడం, కొన్ని గ్రామాలలో సరియైన రోడ్లు వసతి లేకపోవడం,గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించడం, బస్ షెల్టర్ నిర్మించడం, విద్య, వైద్యం, గృహం వసతి పేదలందరికీ అందుబాటులోకి తీసుకురావడం, కొన్ని గ్రామాలలో కోతుల బెడద వంటి సమస్యలు సర్పంచులకు దర్శనమిస్తున్నాయి. కొత్తగా పదవీ బాధ్యతలు చేపట్టిన సర్పంచులు పాలక మండల సభ్యులు స్థానిక రాజకీయాలతో సంబంధం లేకుండా గ్రామ ప్రజలందరినీ అభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తూ గ్రామాల ప్రజలు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేస్తూ తమ పదవీకాలంలో గ్రామాలు రూపురేఖలు , మార్చాలని గ్రామ ప్రజలను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకుపోవాలని వారిని మనస్ఫూర్తిగా అభినందించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షిద్దాం.



# వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సుందరకాండ పారాయణ

ఖమ్మం, డిసెంబర్ 19(ఎ.ఎం.ఎస్): ఖమ్మం నగరం కమాన్ బజార్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో చిన జీయర్ స్వామి వారి మంగళా శాసనములతో శుక్రవారం అమావాస్యను పురస్కరించుకుని 108 సుందరకాండ పారాయణలు చేయడానికి భక్తులు పూనుకున్నారు. సుందరకాండ పారాయణలో భాగంగా ఉదయం కోవెల సేవ అనంతరం ఉదయం 9కు పారాయణ ప్రారంభించారు. ఈ సుందరకాండ పారాయణాలు దేశం మొత్తం 108 సార్లుగా పఠించాలని తద్వారా దేశం సుభిక్షంగా ఉంటుందని జీయర్ స్వామి తెలిసినట్లు భక్తులు తెలిపారు. రామనామ స్మరణతో ప్రారంభమైన సుందరకాండ పారాయణ ఆద్యంతం ఆసక్తికరంగా జరిగింది.

# మార్పు మంచిదేనా....

**హైదరాబాద్, డిసెంబర్ 19 పెన్ పవర్:** కల్వకుంట్ల కవిత.. తెలంగాణ ప్రజలకు పరిచయం అక్కరలేనిటౌట్. ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టు తర్వాత ఆమె జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. అయితే ఈ అరెస్టు.. సుమారు ఆరు నెలల తీహార్ జైలులో ఉండడం.. కవితలో మార్పు తెచ్చింది. ఇక ఆరు నెలల క్రితం బీఆర్ఎస్ పార్టీలో ఉంటూ సొంత పార్టీ నేతలపైనే అవినీతి ఆరోపణలు చేశారు. పార్టీలో అంతర్గత పరిస్థితులపై తండ్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు లేఖ రాశారు. దీంతో ఇది అంతర్గత విభేదాలను బయటపెట్టింది. వెంటనే కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. పదేళ్లు అధికారంలో ఉండి రాజభోగాలు అనుభవించిన కవిత.. అధికారం పోగానే చాలా మారిపోయారు. పదేళ్లు కవిత ఒంటిపై ఆకర్షణీయంగా మెరిసే దుస్తులు, ఆభరణాలు మాత్రమే కనిపించేవి. మ్యాచింగ్ డ్రెస్సులు, ఆభరణాలు ఉండేవి. ఇది కుటుంబ దోపిడీకి నిదర్శనంగా ప్రజల్లో ముద్ర పడిందిపదేళ్లు అలకరణలు, లగ్జరీ కార్లు, బంగ్లాలతో దొరసానిలా కనిపించిన కవిత ఇప్పుడు చేనేత దుస్తులు ధరిస్తున్నారు. చేతులకు మట్టి గాజులు వేసుకుంటున్నారు. గ్రామీణ సంస్కృతి ప్రతిబింబించే ఆభరణాలు ధరిస్తున్నారు. ఒక చానల్ ఇంటర్వ్యూలో చెప్పిన రూ.25 లక్షల వాచ్ ప్రజల దృష్టిలో బలంగా నాటుకుపోయింది. బీఆర్ఎస్ నుంచి బయటపడిన ఆమె ఇప్పుడు తెలంగాణ జాగృతి అభియానంతో ప్రజల్లోకి దూకారు. అయితే, ప్రజలు ఆమెను మాజీ ముఖ్యమంత్రి కుమార్తె, ఆల్కహాల్ కేసుల్లో పేర్కొన్న వ్యక్తిగా, కుటుంబ దోపిడీగా చూస్తున్నారు. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత దుస్తులు, జుట్టు శైలిని పోలిన మార్పు కవితలో కనిపిస్తోందని విమర్శకులు చెబుతున్నారు. జయలలిత విడిపోయాక ఆమె బంధువులు కూడా ఇదే శైలి ప్రయత్నించి విఫలమయ్యారు. ప్రజలు ఆమెను పట్టించుకోలేదు. తాజాగా కవిత



పరిస్థితి కూడా జయలలిత కోడలు పరిస్థితే అవుతుందా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పుడు కవిత డ్రెస్సింగ్ స్టైల్, హెయిర్ స్టైల్‌లో మార్పు జనాల మధ్యలో ఏడుపు ఇవన్నీ ప్రజలు ఎలా స్వీకరిస్తారో.. అధికారంలో ఉన్న పదేళ్లు కట్టిన చీర కట్టని కవిత చేనేత రంగాన్ని ప్రోత్సహించని కవిత అధికారం పోగానే ఇప్పుడు చేనేత మంత్రం వల్లిస్తున్నారు. ఇదంతా ప్రజలను మళ్లీ మోసం చేయడానికే అని, అధికార దాహంతోనే అని పేర్కొంటున్నారు.

# రంగంలోకి దళపతి...

**హైదరాబాద్, డిసెంబర్ 19 ( పెన్ పవర్:** గులాబీ బాస్ కేసీఆర్ చాలా రోజుల తర్వాత తెలంగాణ భవన్‌కు రాబోతున్నారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత తుంటి ఎముక గాయంతో కొన్నాళ్ళు విశ్రాంతి తీసుకున్న గులాబీ దళపతి, లోక్ సభ ఎన్నికల ప్రచారం తర్వాత పూర్తిగా ఫార్మ్ హౌస్‌కే పరిమితం అయ్యారు. పార్టీ నేతలతో సమావేశాలు ఉన్నా ఫార్మ్ హౌస్‌కే నేతలను పిలిపించుకుని మాట్లాడుతున్నారు. కాళేశ్వరంపై ప్రభుత్వం నియమించిన కమిషన్ ముందుకు విచారణకు హాజరైన కేసీఆర్..ఆ తర్వాత రెండు, మూడు సార్లు వైద్య పరీక్షల కోసం హైదరాబాద్ వచ్చారు.ఈ రెండేళ్లలో తెలంగాణ భవన్‌లో ఒకసారి కార్యవర్గ సమావేశం నిర్వహించగా, గత ఏప్రిల్ లో వరంగల్ లో జరిగిన పార్టీ సిల్వర్ జూబ్లీ సభలో పాల్గొన్నారు గులాబీ బాస్. ఆ తర్వాత ఇన్నాళ్లకు మరోసారి తెలంగాణ భవన్‌కు వస్తున్నారు కేసీఆర్. ఈ నెల 21న బీఆర్ఎస్ఎల్పీ సమావేశంతో పాటు పార్టీ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించనున్నారు. దీంతో రాజకీయ వర్గాల్లో సర్వత్రా ఆసక్తి నెలకొంది. అయితే ఈసారి కేసీఆర్ పక్కా ప్రణాళికతో రంగంలోకి దిగుతున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.గడిచిన రెండేళ్లు ఒక లెక్క అయితే..రాబోయే మూడేళ్లు మరో లెక్క అని భావిస్తున్నారట గులాబీ బాస్. రాబోయే రెండేళ్లు పూర్తిగా ఎలక్షన్ ఇయర్స్‌గా పనిచేయాలని నేతలకు డైరెక్షన్స్ ఇవ్వనున్నారట. ముందు నుంచి ఈ ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వాలని చెప్తూ వచ్చిన కేసీఆర్..ఇప్పుడు రెండేళ్ల కాంగ్రెస్ పాలనా వైఫల్యాలపై సమర శంఖం పూరించేందుకు అస్త్రశస్త్రాలు సిద్ధం చేసుకుంటున్నారట.మరీ ముఖ్యంగా కృష్ణా, గోదావరీ జలాల విషయంలో కేసీఆర్ చాలా సీరియస్‌గా ఉన్నారని తెలుస్తోంది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం 91 టీఎంసీలు కేటాయిస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం కేవలం 45 టీఎంసీలు ఇస్తే చాలని కేంద్రానికి చెప్పడంపై కేసీఆర్ సీరియస్ ఉన్నారట. 2023లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ మూడోసారి అధికారంలోకి వచ్చి ఉంటే..ఇప్పటికి పాలమూరు ఎత్తిపోతల పూర్తయ్యేదని..మహబూబ్ నగర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలకు తాగు, సాగు నీరందేదని కేసీఆర్ చెబుతున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల ప్రయోజనాలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ.. రైతాంగానికి తీవ్ర నష్టం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందుకే దీనిపై సమావేశంలో చర్చించి ప్రత్యేక కార్యాచరణ ప్రకటించనున్నారని తెలుస్తోంది. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల నిర్మాణం, గోదావరి, కృష్ణా జలాలపై పోరాడేందుకు..ఒక ఉద్యమానికి శ్రీకారం చుడుతున్నారని తెలుస్తోంది.ఇక జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమి తర్వాత పార్టీ క్యాడర్‌లో కొంత నిరాశ ఏర్పడిందని కేసీఆర్ భావిస్తున్నారట. అయితే లేటెస్ట్‌గా జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఆశించిన దానికంటే మంచి ఫలితాలు రావడంతో బీఆర్ఎస్ నేతలు, క్యాడర్ కొంత జోష్ వచ్చింది. త్వరలో జరగనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలతో పాటు జీహెచ్ఎంసి ఎన్నికలపై కేసీఆర్ దృష్టి పెట్టనున్నట్లు తెలుస్తోంది. 21న తెలంగాణ భవన్‌లో జరిగే విస్తృత స్థాయి సమావేశంలో వచ్చే ఎన్నికలపై నేతలకు దిశానిర్దేశం చేయనున్నారట కేసీఆర్.అంతే కాకుండా పార్టీ ఫిరాయింపుల కేసులో దానం నాగేందర్, కడియం శ్రీహరిపై అనర్హత వేటు పడి ఖైరతాబాద్, స్టేషన్ ఘన్‌పూర్‌కు ఉప ఎన్నికలు వస్తే గెలుపే లక్ష్యంగా పనిచేసేలా కేసీఆర్ వ్యూహాలకు పదును పెట్టనున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటివరకు గులాబీ బాస్ కేసీఆర్ దిశానిర్దేశం చేయడం, ఆదేశాలు ఇవ్వడమే చూసిన నేతలు..ఇకపై కేసీఆర్‌లో స్పష్టమైన మార్పును చూడబోతున్నారనే టాక్ వినిపిస్తోంది.ఈ నెల 21న తెలంగాణ భవన్‌లో జరిగే సమావేశంలో పార్టీ బలోపేతంపై అందరి అభిప్రాయాలను కేసీఆర్ తీసుకోనున్నారట. పార్టీ సంస్థాగత నిర్మాణంపై గత కొన్ని రోజులుగా కసరత్తు చేస్తున్న గులాబీ బాస్..కార్యవర్గ సమావేశంలో అందరితో చర్చించి ప్రణాళిక ప్రకటించబోతున్నారట. పార్టీని గ్రామ స్థాయి నుంచి ప్రక్షాళన చేయాలని డిసైడ్ అయిన కేసీఆర్..రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక నుంచి మండల స్థాయి వరకు అన్ని కమిటీల నియామకానికి సంబంధించిన రోడ్ మ్యాప్‌ను ప్రకటించనున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. వెంటనే పార్టీ సభ్యత్వ నమోదును ప్రారంభించేలా నేతలకు ఆదేశాలు జారీ చేయనున్నారట కేసీఆర్.

# 24న గద్దెల ప్రతిష్టాపన

**వరంగల్ , డిసెంబర్ 19 పెన్ పవర్:** ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా మేడారానికి పేరు ఉంది. ఈ జాతర ఫిబ్రవరిలో ప్రారంభం కానుంది. ఈసారి జాతరకు దాదాపు 10 లక్షల మించి భక్తులు వస్తారని తెలంగాణ ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో వచ్చే భక్తుల తగ్గట్టుగా సౌకర్యాలు ఏర్పాటు చేస్తోంది. గత ప్రభుత్వాలు తాత్కాలికంగా అభివృద్ధి పనులు చేపడితే, ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టేందుకు రంగం సిద్ధం చేసింది. ఇందులో భాగంగా వందల కోట్ల ఖర్చుతో శాశ్వత నిర్మాణాలను ఏర్పాటు చేస్తోంది.మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరుగుతుంది. ఈ క్రమంలో ఈ జాతరను పురస్కరించుకొని శాశ్వతమైన పనులను ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం చేపట్టింది.. ఆలయ విస్తరణ పనులను ముమ్మరంగా చేపడుతోంది. గద్దల ముందు రాతి స్తంభాలతో ప్రధాన ద్వారాన్ని ఏర్పాటు చేశారు.. ఇందుకోసం ఎనిమిది భారీ స్తంభాలను ఏర్పాటు చేశారు. ప్రతి రాతి స్తంభం మీద ఆదివాసీల చరిత్రను తెలిపే విధంగా బొమ్మలను రూపొందించారు. ప్రస్తుతం ఒకే వరుసలో గద్దెల నిర్మాణ పనులు జరుగుతున్నాయి.. మరి కొద్ది రోజుల్లో ఈ పనులు పూర్తికాబోతున్నాయి.. ఈనెల 24న పూజారుడు గోవిందరాజులు, పగిడిద్దరాజుల గద్దెలను ప్రతిష్టాపన చేస్తానని తెలుస్తోంది.మేడారం ఆలయ అభివృద్ధి పనులను తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. ఈ పనులకు స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చి శంకుస్థాపన చేశారు. దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక శాసనసభ సభ్యురాలు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క ఎప్పటికప్పుడు ఈ పనులను పర్యవేక్షిస్తున్నారు. పనుల్లో నాణ్యత ఉండేలా చూస్తున్నారు. ఈ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడానికి శిల్పులు, కార్మికులు, ఇంజనీర్లు శ్రమిస్తున్నారు. తద్వారా మేడారానికి సరికొత్త రూపు వచ్చే విధంగా చమటోడ్చుతున్నారు.

మేడారం.. ఆదివాసీలకు ఇలవేల్పు అయిన సమ్మక్క సారలమ్మకు ప్రధాన ఆలయం. ఇది ఆసియాలోనే గిరిజనులు జరుపుకునే అతిపెద్ద జాతర. ఈ జాతరకు లక్షలలో భక్తులు వస్తారని ప్రభుత్వం భావిస్తోంది. అందుకు తగ్గట్టుగానే సౌకర్యాలు కల్పిస్తోంది. వందల సంఖ్యల పోలీసులను.. అంతే స్థాయిలో ఆర్టీసీ బస్సులను.. ఇతర ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సిబ్బందిని భక్తుల సేవలో తరించడానికి సర్కార్ నియమించనుంది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మేడారం జాతర వస్తుంది. అయితే ఇప్పుడు సోషల్ మీడియా వినియోగం.. మీడియా విస్తృతి పెరిగిన తర్వాత మేడారం జాతర ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకునే అవకాశం ఉందని ఇక్కడి భక్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## వలలో చిక్కుకొని మత్స్యకారుడి మృతి

**హుజూరాబాద్, డిసెంబర్ 19 పెన్ పవర్:** చేపలు పట్టేందుకు వెళ్లి ఓ మత్స్యకారుడు వలలో చిక్కుకుని మృతి చెందాడు. ఈ ఘటన మల్యాల మండలం నూకపల్లి శివారులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దువాక నర్సయ్య(62)

అనే మత్స్యకారుడు.. మల్యాల మండలం నూకపల్లి శివారులోని వరద కాలువలో చేపలు పట్టేందుకు వెళ్లాడు. ప్రమాదవశాత్తు వలలో చిక్కుకుని మృతి చెందాడు. రాత్రి గడిచినా ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు నర్సయ్యకు పలుమార్లు ఫోన్ చేశారు. అయినా ఫలితం లేకపోయింది. శుక్రవారం ఉదయం వరద కాలువ సమీపంలో నర్సయ్య ఫోను, చెప్పులను గుర్తించిన స్థానికులు.. ఆయన కుటుంబసభ్యులు, పోలీసులకు సమాచారం అందించారు.

## పైడిపల్లి ఘటనపై రెండు కేసులు నమోదు

**చొప్పదండి, డిసెంబర్ 19 పెన్ పవర్:** వెల్గటూరు మండలం పైడిపల్లిలో బుధవారం రాత్రి జరిగిన ఘటనపై రెండు కేసులు నమోదు చేసినట్లు జగిత్యాల డీఎస్పీ డి.రఘుచందర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన కథనం ప్రకారం ఓట్ల లెక్కింపు అనంతరం ఓడిపోయిన వ్యక్తి తన అనుచరులతో పోలింగ్ స్టేషన్ వద్ద నిరసనకు దిగారు. పోలింగ్ సిబ్బంది విధులకు ఆటంకం కలిగిస్తూ బ్యాలెట్ బాక్సులను తరలించకుండా బైఠాయించారు. శాంతియుతంగా పరిష్కరించేందుకు పోలీసులు రెండు గంటలు శ్రమించినా ఆందోళనకారులు వినకుండా పోలింగ్ సామగ్రిని ధ్వంసం చేసేందుకు యత్నించారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు స్వల్ప లాఠీఛార్జి చేశారు. అనంతరం ఆందోళనకారులు రాళ్లు రువ్వడంతో రెండు పోలీసు వాహనాలు ధ్వంసం కాగా నలుగురు అధికారులకు గాయాలయ్యాయి.

## శ్మశానవాటిక కబ్జాకు యత్నం...

### కాలనీవాసులు ఆందోళన

**మధిర, డిసెంబర్ 19 పెన్ పవర్:** ఖమ్మం 4, 5వ డివిజన్ల పరిధిలోని మంచికంటినగర్ ప్రాంతంలో దశాబ్దాలుగా ఉన్న శ్మశానవాటిక స్థలాన్ని కొందరు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని కాలనీవాసులు ఆరోపించారు. శ్మశానవాటికకు ఆనుకొని ఉన్న వెంచర్ నిర్వాహకుడికి మేలు చేయడానికే ఈ పనులు

జరుగుతున్నాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాత్రి సమయంలో శ్మశానవాటిక ప్రాంతంలో అనుమానాస్పదంగా గుడిసెలు నిర్మించడంతో, పరిసర కాలనీల ప్రజలు సంఘటనా స్థలానికి చేరుకొని ఆందోళన చేపట్టారు

## వెన్నుపోటు రాజకీయాల వల్లే పార్టీ కి నష్టం

### ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి: పెన్ పవర్:** ఏ.ఐ.సి.సి,పీసీసీ,క్రమశిక్షణ సంఘం ఫిర్యాదు చేస్తా.

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల వెన్నుపోటు రాజకీయాల కాంగ్రెస్ జండా మోసిన కార్యకర్తలకు నష్టం వాటిల్లిందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మండిపడ్డారు.శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి నంది హిల్స్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.వనపర్తి నియోజకవర్గం పరిధిలో ని 140 గ్రామపంచాయతీ స్థానాలకు ఇటీవల జరిగిన గ్రామసర్పంచ్ , వార్డు సభ్యుల ఎన్నికలలో రెండేళ్ల కాంగ్రెస్ పాలన పై ప్రజలు తమ సంతృప్తిని ఓటురూపకంగా తెలిపారన్నారు.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను తమ మద్దతు తెలిపిన ఓటర్లకు,ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.వనపర్తి నియోజకవర్గంలో 51 శాతం బీసీలను బరిలో దించామని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలతో పోల్చుకుంటే స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికలలో గ్రామీణ ప్రాంతాలలో 35.09 శాతం పెరిగిందన్నారు.

బీ.ఆర్.ఎస్ పార్టీకి వచ్చిన 51 గ్రామపంచాయతీ స్థానాలలో 15-20 స్థానాలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందే అవకాశం ఉన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల వెన్నుపోటు రాజకీయాల కారణం గా కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తలకు నష్టం జరిగిందని ఆరోపించారు.ఈ విషయమై ఏఐసీసీ క్రమశిక్షణ కమిటీ హైకామాండ్ కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.లిబిఎమ్మెల్యే గా నాపై, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి జారిప కోపం ఉంటే ప్రత్యేక్షంగా చూసుకోవాలని కాంగ్రెస్ పార్టీకి విధేయులుగా ,జండా మోసిన కార్యకర్తలను టార్గెట్ చేయడం ఏంటని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులమని చెప్పుకుంటూ పార్టీకి ద్రోహం చేసేవాళ్ళతీరును కాంగ్రెస్ పార్టీ మేధావులు,ప్రజలుగమనిస్తున్నారని,సీనియర్ నాయకులు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, క pcc సభ్యులు శంకర్ ప్రసాద్, మున్సిపల్ మాజీ చైర్మన్, వైస్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ను ఢీకొని వ్యక్తి మృతి



**ఆదిలాబాద్, డిసెంబర్ 19 పెన్ పవర్:** శుక్రవారం ధనురా గ్రామంలో బైక్ పై ఆసిఫాబాద్ వస్తున్న కొఠారి గ్రామానికి చెందిన మహేష్(18) మరియు జ్యోతి రామ్ లు పత్తి లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ ను ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో మహేష్ అక్కడికక్కడే మృతి చెందగా, జ్యోతి రామ్ కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి జ్యోతి రామ్ ను 108 అంబులెన్స్ లో ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## కుష్టు రోగుల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**బోథ్, డిసెంబర్ 19 పెన్ పవర్:** నూతన కుష్టు రోగులను గుర్తించేందుకు నిర్వహిస్తున్న సర్వేను ఆశా కార్యకర్తలు పకడ్బందీగా నిర్వహించాలని ఎయిడ్స్ అండ్ లెప్రసీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ శిరీన్ అన్నారు. శుక్రవారం మండలంలోని ముత్నూర్, కేస్లాపూర్, పిట్ట బంగారం గ్రామాలలో ఆశా కార్యకర్తలు నిర్వహిస్తున్న సర్వేను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పారామెడికల్ అధికారులు వామన్ రావు, రమేష్, సూపర్వైజర్లు జలంధర్ సురేష్, సిబ్బంది పద్మ, దేవిక, సంతోషి పాల్గొన్నారు.

## సోన్ మండల రేషన్ డీలర్ల ఆధ్వర్యంలో సన్మానం

**నిర్మల్, డిసెంబర్ 19 పెన్ పవర్:** సోన్ మండలం కడ్తాల్ గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన గుర్రం రామును రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి అభినందించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేసి మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు రాజేందర్, దశరథ్, సురేష్, శశి, రాంచందర్, జీవన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్, సభ్యులు ఎమ్మెల్యేను కలిశారు

**ముథోల్, డిసెంబర్ 19 పెన్ పవర్: :** నిర్మల్ జిల్లా పెంబి మండలకేంద్రంలోని కర్ణంలోద్ది గ్రామ పంచాయతీలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ సిడం చిన్ను పటేల్, ఉప సర్పంచ్ రాథోడ్ ప్రేమ్ సింగ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు కలిసి ఎమ్మెల్యే వెడ్మ భోజ్జును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీ కాంగ్రెస్ కార్యాలయంలో జరిగింది.

## కాంగ్రెస్‌కు కలిసొచ్చింది..

### ఫలితం నడిచొచ్చింది

**ఖానాపూర్, డిసెంబర్ 19 పెన్ పవర్:** మంచిర్యాల జిల్లాలో మూడు విడతలుగా నిర్వహించిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులే మెజారిటీ స్థానాల్లో సర్పంచులుగా గెలుపొందారు. మూడు ప్రధాన పార్టీల నుంచి అభ్యర్థులు పోటీ చేసినా కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లో సొంత పార్టీ అభ్యర్థులే గెలుపొందారు. భారాసకు చెందిన మాజీ ఎమ్మెల్యేలు ప్రచారం చేసినా అనుకున్న స్థానాలు దక్కించుకోలేదు. భాజపా అభ్యర్థుల గెలుపు కేవలం మంచిర్యాల నియోజకవర్గానికే పరిమితమైంది.

## యూరియా బుకింగ్ యాప్‌పై రైతులకు అవగాహన

**సిరిసిల్ల, డిసెంబర్ 19 పెన్ పవర్:** రాజన్న సిరిసిల్ల జిల్లా, తంగళ్ళపల్లి మండలంలోని జిల్లెల్ల రైతు వేదికలో శుక్రవారం యూరియా బుకింగ్ యాప్‌పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏఈఓ గారు యాప్ ద్వారా యూరియాను ఎలా బుక్ చేసుకోవాలి, నమోదు విధానం, అవసరమైన వివరాలపై క్లుప్తంగా వివరించారు. స్క్రీన్‌పై ప్రత్యక్షంగా చూపిస్తూ బుకింగ్ ప్రక్రియను వివరించారు. యాప్ వినియోగంలో సందేహాలుంటే సంప్రదించవచ్చని రైతులకు తెలిపారు. యూరియా కోసం క్యూ అవసరం లేదని, యాప్‌పై అవగాహన కల్పించారు.

## చాపల వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి

**కరీంనగర్, డిసెంబర్ 19 పెన్ పవర్:** శుక్రవారం మల్యాల మండలం నూక పెల్లి గ్రామానికి చెందిన దువ్వాక నరసయ్య అనే మత్స్యకారుడు చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు వలలో చిక్కుకొని మరణించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎమ్మెల్యేను సన్మానించిన సర్పంచ్, వార్డు సభ్యులు



**మానకొండూరు, డిసెంబర్ పెన్ పవర్:** పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావును కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట గ్రామానికి చెందిన మొదటి దశ సర్పంచ్ ఎన్నికలలో ఘన విజయం సాధించిన పోశాల శైలజ-సదానందం, వార్డు సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

# గిరిజన బాలుర గురుకులంలో విద్యార్థుల మధ్య ఘర్షణ

**వరంగల్: పెన్ పవర్:** నర్సంపేట పట్టణంలోని గిరిజన బాలుర గురుకులంలో 9వ తరగతి విద్యార్థులను ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు చితకబాదారు. ఘటనలో 9వ తరగతి విద్యార్థి దీపక్ అపస్మారక స్థితిలోకి పోయాడు. బాధితుడిని తోటి విద్యార్థులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారుర. ఘర్షణలో మరో ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఘర్షణ సమయంలో వార్డెన్, అధ్యాపకులు అందుబాటులో లేకపోవడంతో ఇదంతా జరిగిందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

# నిధి అగర్వాల్ ఘటనలో సుమోటోగా కేసు నమోదు

**హైదరాబాద్: పెన్ పవర్:**లూలూ మాల్లో హీరోయిన్ నిధి అగర్వాల్కు చేదు అనుభవం ఎదరయింది. లూలూ మాల్లో రాజాసాబ్ సినిమాలోని రెండో పాట విడుదల కార్యక్రమానికి నిధి అగర్వాల్ హాజరయ్యింది. ఒకకసారిగా అభిమానులు, ఆకతాయిలు ఆమెను చుట్టుముట్టి ఇబ్బందులకు గురిచేసారు. సోషల్ మీడియాలో వీడియోలు హల్చల్ చేశాయి. ఈ ఘటనపై కేపీహెచ్బీ పోలీసులు కేసు నమోదు చేసారు. నిర్వాహకులతోపాటు మాల్ యాజమాన్యం పైన కేసు నమోదు అయింది. ఈవెంట్కు సంబంధించి ఎటువంటి పర్మిషన్ తీసుకోలేదని పోలీసులు వెల్లడించారు.

# కేంద్ర జల్ శక్తి శాఖా మంత్రి సీ.ఆర్.పాటిల్తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ

**న్యూఢిల్లీ: పెన్ పవర్:**రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వ అనుమతులు, వివిధ పథకాలకు నిధుల విడుదలపై కేంద్ర జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్తో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్చించారు. ఈ మేరకు శుక్రవారం ఢిల్లీలో పాటిల్ను కలిసి పలు విజ్ఞప్తులు చేశారు. ప్రత్యేకించి విభజన హామీల్లో భాగంగా ఆమోదం పొందిన ప్రాజెక్టులకు తక్షణమే ఆర్థిక సాయం అందించాలని, పెండింగ్ అంశాలపై ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్కు నీటి భద్రత అత్యంత కీలక అంశమని... రాష్ట్రంలో సాగునీటి-తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని కేంద్రం సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రాజెక్టులపై కేంద్ర%-%రాష్ట్ర సమన్వయం మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఉందన్నారు.జల్ జీవన్ మిషన్2025-26 ఆర్థిక సంవత్సరానికి జల్ జీవన్ మిషన్ అమలు కోసం రాష్ట్రానికి అదనంగా రూ.1,000 కోట్లు కేటాయించాలని విన్నవించారు.జల్ జీవన్ మిషన్ కోసం రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.524.41 కోట్లు ఖర్చు చేశామని, అలాగే దీనికి సంబంధించిన కేంద్ర వాటా నిధులను కూడా విడుదల చేయాలని సీఎం కోరారు. పీఎంకేఎస్వై- ఆర్ఆర్ఆర్ పథకం:
ప్రధానమంత్రి కృషి సించాయి యోజన (పీఎంకేఎస్వై- ఆర్ఆర్ఆర్ ) %-% పథకం కింద చెరువులు, కాలువల పునరుద్ధరణకు రాష్ట్రం ప్రతిపాదనలు సిద్ధం చేసిందని పాటిల్ దృష్టికి సీఎం తీసుకువచ్చారు.ఈ పథకానికి సంబంధించి కేంద్రం వాటా నిధులు వెంటనే విడుదల చేస్తే గ్రామీణ ప్రాంతాల్లో సాగునీటి సామర్థ్యం గణనీయంగా పెంచుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు.

**పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ :**
పోలవరం జాతీయ ప్రాజెక్టులో వివిధ పనులకు సంబంధించి పెండింగులో ఉన్న అనుమతులు వెంటనే వచ్చేలా చూడాలని కోరారు. పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. రెండో దశ పనులు పూర్తి చేయడానికి అవసరమైన నిధులపై త్వరలోనే పూర్తి నివేదిక కేంద్రానికి సమర్పిస్తామని చెప్పారు.

**వంశధార నది వివాద ట్రిబ్యునల్ (VWDT):**
%వంశధార నది వివాదానికి సంబంధించి ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పుల అమలు ఇంకా పూర్తిగా జరగడం లేదని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. నేరడి బ్యారేజ్ నిర్మాణం శ్రీకాకుళం జిల్లాలోని కరువు ప్రాంతాల నీటి అవసరాలకు అత్యవసరమని తెలిపారు. దీనికి అనుమతులు మంజూరు చేయాలన్నారు.
ఆంధ్రప్రదేశ్ హక్కులకు భంగం కలగకుండా, ట్రిబ్యునల్ నిర్ణయాల అమలుకు కేంద్రం స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని కోరారు. ఈ అంశంపై తక్షణమే కేంద్ర జోక్యం చేసుకోవాలన్నారు.

**ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంపు అంశం :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాలకు నష్టం కలిగించేలా కర్నాటక రాష్ట్ర ప్రభుత్వం ఆల్మట్టి డ్యామ్ ఎత్తును పెంచాలని భావిస్తోందని, దీనికి సంబంధించి భూసేకరణకు కూడా సిద్ధమైందని సీఎం అన్నారు.
అయితే ఈ వివాదం సుప్రీంకోర్టు పరిధిలో ఉన్నందున కర్నాటక ప్రభుత్వం దీనిపై ముందుకు వెళ్లకుండా కేంద్ర ప్రభుత్వం నిలువరించాలని పాటిల్ను ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు.

# సగం కాలిన శవంతో చేతబడి

**కరీంనగర్ డిసెంబర్ 19, పెన్ పవర్:** స్మార్ట్ కాలంలో నివసిస్తున్నాం. క్షణకాలంలో సముద్రాలు దాటి వెళ్ళిపోతున్నాం. ప్రపంచాన్ని ఒక్క క్లిక్ దూరంలో చూస్తున్నాం. వర్షం ఎప్పుడు కురుస్తుంది? చలి ఎప్పుడు విపరీతంగా ఉంటుంది? ఎండ ఎప్పుడు ఎక్కువగా ఉంటుంది? ఇలా ప్రతి అంశాన్ని జస్ట్ ఇట్టే తీసుకునే స్థాయిలో అభివృద్ధి సాధించాం. ఇన్ని రకాలుగా అభివృద్ధి చెందినప్పటికీ.. ఇంతటి స్థాయిలో గొప్పగా బతుకుతున్నప్పటికీ.. నేటికీ గ్రామీణ ప్రాంతాలలో మూఢనమ్మకాలు కొనసాగుతున్నాయి. ఇప్పుడు సోషల్ మీడియా అందుబాటులోకి రావడంతో ఆ మూఢనమ్మకాలు ప్రజల జీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. అటువంటి సంఘటన తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లా మోతె గ్రామంలో చోటుచేసుకుంది.జగిత్యాల జిల్లా మోతే గ్రామంలో ఈనెల 12న సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పనిచేస్తున్న ఓ యువతి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. దీంతో కుటుంబ సభ్యులు ఆమెకు గ్రామంలో ఉన్న స్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. మరుసటి రోజు పక్షికి వేయడానికి (తెలంగాణలో ఒక రకమైన సంప్రదాయం) కుటుంబ సభ్యులు వెళ్లారు. స్మశానంలో చూసిన దృశ్యాన్ని చూసి ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. అక్కడి ఆనవాళ్లు వారు భయభ్రాంతులకు గురయ్యారు. ఈ విషయం కాస్త దావనం లాగా వ్యాపించడంతో ఆ జిల్లా మొత్తం కలకలం రేగింది.స్మశానంలో ఆ యువతి మృతదేహం సగం మాత్రమే కాలింది. పైగా ఆ యువతి అస్థికలను కొంతమంది సేకరించారు. వాటి ద్వారా చేతబడి చేసినట్టు ఆమె కుటుంబ సభ్యులు అనుమానిస్తున్నారు. ఈ నేపథ్యంలో సగం కాలిన యువతి మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. ఆ తర్వాత కుటుంబ సభ్యులు గ్రామస్తులతో కలిసి గ్రామంలో ఆందోళన నిర్వహించారు. కొంతమంది మంత్రాలు చేయడం వల్లే తమ కుమార్తె చనిపోయిందని.. ఇప్పటికైనా వారంతా మంత్రాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ.. ప్రదర్శన చేశారు. దీనికి సంబంధించి వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో కలకలం రేపుతోంది.

# పొలిటికల్ లీడర్స్ ను లైట్ గా తీసుకున్న మెస్సీ



**న్యూఢిల్లీ, డిసెంబర్ 19 పెన్ పవర్:** మనదేశంలో రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు ఏదైనా చేయగలరు. ఎవరినైనా తమ వద్దకు తీసుకు రాగలరు. వారితో ఎలాంటి పనైనా చేయగలరు. చేయించగలరు. ముకేశ్ అంబానీ తన కుమారుడి పెళ్లి కోసం హాలీవుడ్ సింగర్లను సైతం ముంబై తీసుకొచ్చారు. వారితో పాటలు పాడించారు. డాన్సులు కూడా వేయించారు. ఇది కేవలం ఉదాహరణ మాత్రమే. ఇలాంటివి మన దేశంలో చాలా జరిగాయి.. జరుగుతూనే ఉన్నాయి.గోట్టూర్ ఆఫ్ ఇండియా లో భాగంగా అర్జెంటీనా ఫుట్బాల్ ఆటగాడు మెస్సి మనదేశంలోకి వచ్చాడు. కోల్ కతా, హైదరాబాద్, ముంబై నగరాలలో పర్యటించాడు. కోల్ కతా ప్రాంతంలో నిర్వహించిన మెస్సి టూర్ నవ్వులపాలైంది.. సరైన నిర్వహణ ఏర్పాట్లు లేకపోవడంతో ప్రేక్షకులు మైదానంలో బీభత్సం సృష్టించారు. మెస్సి ని చూడలేకపోయామనే బాధతో రణరంగం సృష్టించారు.వాస్తవానికి కోల్కతా ఘటనను దృష్టిలో పెట్టుకున్న హైదరాబాద్ పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎటువంటి అవాంతరాలు చోటు చేసుకోకుండా మెస్సి టూర్ సాగే విధంగా భద్రత కల్పించారు. మెస్సీ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకంగా ఫుట్బాల్ఆడారు. ఆయనను సత్కరించారు. తన మనవడితో ఫోటోలు కూడా దిగే అవకాశాన్ని పొందారు. హైదరాబాద్ మాత్రమే కాదు ముంబై నగరంలో నిర్వహించిన కార్యక్రమంలో కూడా మెస్సి తో ఫోటోలు దిగడానికి రాజకీయనాయకులు పోటీపడ్డారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ మెస్సి రాకను చూసి పరవశించిపోయారు.గోట్ టూర్ ఆఫ్ ఇండియాలో మెస్సీ అనేక రకాలుగా సందడి చేశాడు. ఫుట్బాల్ ఆడాడు. అయితే అతడు భారతదేశంలో పర్యటించిన దృశ్యాలకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో పంచుకున్నాడు ఈ అర్జెంటీనా ఆటగాడు. ఈ వీడియోలో రేవంత్ రెడ్డి లేడు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి అంతకంటే లేడు. ఆ వీడియోలోకొంతమంది చిన్నారులు ఉన్నారు. ఆ చిన్నారుల తర్వాత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండుల్కర్ ఉన్నాడు. ముంబైలో పర్యటించినప్పుడు సచిన్ టెండూల్కర్ ద్వారా ఒక జెర్సీని మెస్సి పొందాడు. సచిన్ తో కొంతసేపు మాట్లాడాడు. అతడితో అనేక విషయాలను పంచుకున్నాడు..వాస్తవానికి మెస్సీ టూర్ కోసం రాజకీయ నాయకులు ఎంతో గొప్పగా ఏర్పాట్లు చేశారు. పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. స్పాన్సర్లను వెతికి మరి రకరకాల ప్రయత్నాలు చేశారు. విపక్షాల నుంచి మాటల దాడి ఎదురైనప్పటికీ పకడ్బందీగా తిప్పి కొట్టారు.. కానీ మెస్సీ మాత్రం రాజకీయ నాయకులను ఏమాత్రం పట్టించుకోలేదు. ఆ సందర్భంలో పలకరించాడు అంతే. తనకు తప్పదు కాబట్టి కొద్దిసేపు మైదానం నటించాడు. కానీ అతని మనసులో ఉన్నది ముమ్మాటికి క్రీడా స్ఫూర్తి. అందువల్లే సచిన్ ఉన్న దృశ్యాలకు సంబంధించిన వీడియో మాత్రమే అతడు సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. ఇప్పటికైనా రాజకీయ నాయకులు.. డబ్బున్న శ్రీమంతుడు గుర్తుపెట్టుకోవాల్సింది ఒకటే.. వారు తాత్కాలిక ఆధిపత్యాన్ని మాత్రమే సాధించగలరు.. డబ్బులు వెదజల్లి కొంతసేపు ఆ సౌఖ్యాన్ని అనుభవించగలరు. కానీ నిజమైన స్ఫూర్తిని ఎప్పటికీ కొనుగోలు చేయలేరని మెస్సి ఈ వీడియో ద్వారా నిరూపించాడు.

# భారీగా వీసాల రిజెక్ట్...




**న్యూఢిల్లీ, డిసెంబర్ 19 పెన్ పవర్:**
అగ్రరాజ్యం అమెరికా వెళ్లాలి.. డాలర్లు సంపాదించాలి అనేది ఒకప్పుడు సంపన్నుల కల.. కానీ ఇప్పుడు మధ్య తరగతి వారు కూడా అమెరికా వెళ్తున్నారు. అయితే డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడు అయ్యాక సీన్మారిపోయింది. వీసా ఆంక్షలు, నిబంధనలతో అమెరికా వెళ్లేందుకు చాలా మంది వెనుకాడుతున్నారు. అయితే ట్రంప్ రాకముందు కూడా పరిస్థితి ఇలాగే ఉంది. 2024లో ప్రపంచ దేశాలకు చెందిన చాలా వీసాలుతిరస్కరణకు గురయ్యాయి. 2024లో అమెరికా బీ1/బీ2 వీసాలు (బిజినెస్, టూరిజం) తిరస్కార రేట్లు ప్రపంచవ్యాప్తంగా భిన్నంగా ఉన్నాయి. లైచెన్స్టీన్, మోనాకో వంటి దేశాల్లో 0%తోపాటు, భారత్ 16.32%తోమధ్యస్థ స్థాయిలో ఉంది. ఈ డేటా ఆర్థిక స్థితి, రాజకీయ సంబంధాలు, ఇమ్మిగ్రేషన్ రిస్క్లపై ఆధారపడి ఉంది.చాలా అధిక ఆదాయ దేశాలు తక్కువ తిరస్కారాలు ఎదుర్కొన్నాయి. ఇవి స్థిరమైన ఆర్థిక వ్యవస్థలు, తక్కువఇమ్మిగ్రేషన్ రిస్క్ కలిగి ఉన్నాయి. తక్కువ ఆదాయ దేశాల వీసాలు ఎక్కువగా తిరస్కరణకు గురయ్యాయి. లైచెన్స్టీన్, మొనాకో, నార్త్ కొరియా కు చెందిన ఒక్క వీసా కూడా ఆమోదం పొందలేదు. యూఏఈ 1.46
శాతం, జపాన్ 5.76 శాతం, సౌదీ అరేబియా 7.89 శాతం వీసాలు తిరస్కరణకు గురయ్యాయి.భారత్ 16.32%తో 18వ స్థానంలో ఉంది. యూరప్ దేశాలు (ఫ్రాన్స్ 8.50%, జర్మనీ 10.02%) కంటే ఎక్కువ కానీ చైనా (25.37%), పాకిస్తాన్ (45.65%) కంటే మెరుగు. భారతీయుల్లో ఐటీ ప్రొఫెషనల్స్, విద్యార్థులు ఎక్కువగా అప్లై చేస్తున్నారు. డాక్యుమెంట్లు, ఆర్థిక నిరూపణలు బలంగా ఉంటే సక్సెస్ రేటు పెరుగుతుంది.
సంఘర్షణలు, పేదరికం, ఇమ్మిగ్రేషన్ చరిత్ర కారణంగా కొన్ని దేశాల్లో 50% మించి తిరస్కారాలు జరిగాయి. ఇరాన్ 55.54 శాతం, కెనడా 56.35 శాతం, ఆఫ్ఘనిస్తాన్ 48.89 శాతం, నైజీరియా 46.51 శాతం, పాకిస్తాన్ 45.65 శాతం వీసాలు తిరస్కరణకు గురయ్యాయి. కెనడా వంటి అధిక ఆదాయ దేశం కూడా అధిక రేటు ఉండటం ఆశ్చర్యకరం హెచ్%--%1బీ వీసాలపై యూఎస్కు వెళ్లి బీ1/బీ2 అప్లై చేసే
ట్రెండ్ కారణం.వీసా ఇస్తే అమెరికాలోనే స్థిరపడతారనే అనుమానం(భారత్, చైనా వంటి దేశాల్లో ఎక్కువ). ఉద్యోగం, ఆదాయం నిరూణ లేకపోవడం, అసంపూర? పత్రాలు, పారికార్డులు, యుద్ధాలు, అస్తిరణ(ఆఫ్ఘాన్, ఇరాన్)
తదితర కారణాలతో అమెరికా వీసాలు తిరస్కరిస్తోంది. స్విట్జర్లాండ్, సింగపూర్ వంటి దేశాలు తక్కువ రేట్లు కలిగి ఉంటే, భారతీయులు బలమైన టైస్ (ఫ్యామిలీ, జాబ్) చూపించాలి.ఈ డేటా అమెరికా వీసా పాలసీల ప్రపంచడైనమిక్స్ను తెలియజేస్తుంది. భారత్ మెరుగైన స్థానంలో ఉన్నప్పటికీ, మరింత చైతన్యం అవసరం.

# ప్రజల భాగస్వామ్యంతో పేదరిక నిర్మూలన



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రజల భాగస్వామ్యంతో పేదరికాన్ని నిర్మూలించి అందరికీ సమాన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పి4 ను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్నదని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. బంగారు కుటుంబాలకు తాత్కాలిక లబ్ది కాకుండా వారిలో దీర్ఘకాలిక మార్పు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎంఆర్ పల్లి అర్బన్ పబ్లిక్ హెల్త్ సెంటర్ లో ఐ ఎం ఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బంగారు కుటుంబాల హెల్త్ క్యాంప్ ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ ఎన్.మౌర్య ప్రారంభించారు. ఐఎంఏ (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) నగరంలోని రెండు వేల నూట పదహారు మందికి వైద్యం అందించేందుకు ముందుకు రావడం సంతోషకరమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. 2047కి పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనాయకులు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లు కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు. తిరుపతిలో ఆరువేల నాలుగు వందల యాభై ఐదు
మంది బంగారు కుటుంబాలు ఉన్నాయని ఆయన తెలిపారు. నైపుణ్యం, ఉపాధి, ఆదాయ మార్గాలు బంగారు కుటుంబాలకు మార్గదర్శకులు కల్పిస్తారని ఆయన చెప్పారు. ఇంకా పేదలు పి4 కింద నమోదు చేసుకుంటే వెంటనే నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన చేసేందుకు ప్రభుత్వం చేపట్టిన పీ4 కార్యాక్రమాన్ని బంగారు కుటుంబాలు సద్వినియోగం
చేయనుకోవాలని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు ముందుకు వచ్చి బంగారు కుటుంబాలకు వైద్యసేవలు అందించడం సంతోషకరమని తెలిపారు. నగరంలోని పలువురు ముందుకు వచ్చి బంగారు కుటుంబాలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ, టీడీపీ క్లస్టర్ ఇంచార్జీ సూర సుధాకర్ రెడ్డి, కందాటి శంకర్ రెడ్డి, టీడీపీ నగర అధ్యక్షులు చిన్నబాబు, వన్నేకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బాల సుబ్రమణ్యం అయ్యంగార్, జెడబ్ల్యూ విజయ్ కుమార్, కొట్టే హేమంత్,ఏ జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి, జానకి రామ్ రెడ్డి, ధరణి, ఉదయ్ ముదిరాజ్, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, ఐ.ఎం.ఏ. అధ్యక్షులు డాక్టర్ ఆర్.ఆర్.రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీ అంశంలో సక్సెస్ అయినట్టేనా

**విజయవాడ, డిసెంబర్ 19, పెన్ పవర్:** అధికారం పోయి 18 నెలలు. ఈ ఏడాదిన్నరలో వైసీపీ అపోజిషన్ రోల్‌కు ఎన్ని మార్కులని అడిగితే అందరికీ క్వశ్చన్ మార్కే. మాజీ సీఎం జగన్ ఇష్యూ బేస్డ్‌గా జిల్లాల పర్యటన చేసినా..పరామర్శల పేరుతో హడావుడి చేసినా..ఆయన చేపట్టిన ప్రతీ కార్యక్రమం ఏదో ఒక విధంగా రచ్చకు దారి తీసింది. రెంటపాళ్ల పర్యటనలో రప్పా రప్పా రచ్చ..మామిడి, మిర్చి రైతుల పరామర్శలో తోపులాటలు, కేసులు అంటూ ఇష్యూ డైవర్ట్ అయింది. ఒక మెడికల్ కాలేజీ అంశంలో మాత్రం వైసీపీ దూకుడుగా ముందుకు వెళ్లిందన్న టాక్ వినిపిస్తోంది.వైసీపీ హయాంలో కట్టిన..ఇంకా నిర్మాణంలో ఉన్న కాలేజీలను పీపీపీ విధానంలో నడిపించాలని కూటమి ప్రభుత్వం భావించగా.. వైసీపీ తీవ్రంగా అపోజ్ చేస్తోంది. పేదలకు ఉన్నత వైద్య, విద్య అందాలనే లక్ష్యంతో..ఎన్నో ప్రయాసలకు ఓర్చి మెడికల్ కాలేజీలు కడితే ప్రైవేటును భాగస్వామ్యం చేయడమేంటంటూ గళమెత్తారు. ఈ నేపథ్యంలో మెడికల్ కాలేజీల పర్యటనలు చేశారు వైసీపీ లీడర్లు. చివరకు మాజీ సీఎం జగన్ కూడా నర్సీపట్నం మెడికల్ కాలేజీని విజిట్ చేసి..పీపీపీ విధానంపై మొండిగా ముందుకెళ్తే..తాము వచ్చాక రద్దు చేస్తామని బిగ్ స్టేట్‌మెంట్ ఇచ్చి చర్చకు దారి తీశారు. దీంతో కూటమి ప్రభుత్వ పెద్దలు రియాక్ట్ అయ్యేలా వైసీపీ ఒత్తిడి పనిచేసిందన్న ఒపీనియన్స్ ఉన్నాయి. ఎమ్మెల్యేలు, ఎంపీల సంఖ్యా పరంగా అంతంత మాత్రంగానే బలం ఉన్న కాంగ్రెస్..మెడికల్ కాలేజీల ఇష్యూలో బలంగా ప్రజల్లోకి వాయిస్ తీసుకెళ్లగలిగింది. టీడీపీ నేతలు చెప్తున్నదేంటి..తాము కట్టిన మెడికల్ కాలేజీలు ఎన్ని..ఇంకా నిర్మాణంలో ఉన్న కాలేజీలు ఎన్ని అనే విషయాన్ని సోషల్ మీడియా ద్వారా జనాల్లో చర్చ పెట్టగలిగారు. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలను నిర్వహిస్తే వచ్చే సమస్యలేంటి.? ప్రజలకు జరిగే నష్టమెంత.? అనేదానిపై తమ వాయిస్‌ను వినిపించడంలో వైసీపీ అంతో ఇంతో సక్సెస్ అయిందనే అభిప్రాయాలు వ్యక్తం



అవుతున్నాయి.మెడికల్ కాలేజీల పీపీపీ విధానాన్ని వ్యతరేకిస్తూ..చివరకు కోటి సంతకాలు సేకరణ పేరుతో ప్రజా ఉద్యమానికి పిలుపు ఇచ్చారు వైఎస్ జగన్. ఈ ఏడాది అక్టోబర్‌లో గ్రామాల్లో రచ్చబండ పేరుతో మొదలైన సంతకాల సేకరణ కార్యక్రమం కాస్త లేటైనా..కోటి 4 లక్షల 11 వేల 136 మంది సంతకాలు చేశారు. విద్యార్థులు, మేధావులు..అన్ని వర్గాల ప్రజలతో కోటి సంతకాల సేకరణ చేపట్టి..రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీశారు. పార్టీ ముఖ్యనేతలతో కలిసి గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో భేటీ అయిన జగన్..మెడికల్ కాలేజీల పీపీపీ విధానంపై ప్రజల అభిప్రాయాలను వివరించారు.ఈ ఏడాదిన్నర కాలంలో వైసీపీ పూర్తిగా డిఫెన్స్‌లో ఉందనే చర్చ ఉంది. ఘోరంగా ఓడిపోయి.. అధికారం కోల్పోయిన బాధ ఓ వైపు ఉండగానే.. నేతల వరుస అరెస్టులు, ఒక కేసు తర్వాత మరో కేసు ముఖ్యనేతలను వెంటాడటం..ఫ్యాన్ పార్టీకి ఇబ్బందికరంగా మారింది. ఈ క్రమంలో ప్రతిపక్షంలోకి వచ్చాక వైసీపీ చేపట్టిన ఏ కార్యక్రమం పెద్దగా ప్రజల్లోకి వెళ్లలేదని..ఏ అంశంలో కూడా వైసీపీ అప్పర్ హ్యాండ్ సాధించలేదన్న టాక్ ఉంది.ఒక్క మెడికల్ కాలేజీల అంశంలో మాత్రం ఫ్యాన్ పార్టీ పూర్తిస్థాయిలో అపోజిషన్ పాత్ర పోషించిందని..నిరసనలు తెలపడమే కాదు..ప్రజల్లోకి చర్చ పెట్టగలిగారని అంటున్నారు పొలిటికల్ ఎనలిస్టులు. సేమ్‌టైమ్ తాము అధికారంలోకి వస్తే పీపీపీ విధానాన్ని రద్దు చేస్తామని చెప్పడం ద్వారా..జగన్ తన స్టాండ్ ఏంటో క్లియర్ కట్ చెప్పినట్లు అయిందని చెబుతున్నారు. దీంతో ఎడ్యుకేటెడ్ సెక్టార్‌కు ఓ సంకేతం పంపించారని..వైసీపీ నేతలు చర్చించుకుంటున్నారు. ఏదైనా ఏడాదిన్నర కాలం ప్రతిపక్ష హోదాలో వైసీపీ సాధించిన అతిపెద్ద విజయంగా మెడికల్ కాలేజీ అంశాన్ని చెప్పుకుంటున్నారు ఫ్యాన్ పార్టీ లీడర్లు.

# కొత్తగూడెంలో చాలా కంపేనీలు మూటపడ్డాయి



**కొత్తగూడెం: పెన్ పవర్:** జాగ ృతి నేత కవిత మణుగూరు లో పర్యటించారు. కవిత మాట్లాడుతూ జనంబాటలో భాగంగా 13 జిల్లాల పర్యటన పూర్తి చేసుకున్నాం. కొత్తగూడెం లో రెండు రోజుల పాటు ప్రజల సమస్యలు తెలుసుకోనున్నాం. కొత్తగూడెం లో పుట్టిన వారికి హైదరాబాద్ రావాల్సిన అవసరం లేదని మేము అనుకునే వాళ్లం. అన్ని కంపెనీలు, ఉద్యోగాలు వాళ్లకు ఉంటాయని గతంలో అనుకున్నాం. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. చాలా కంపెనీలు మూత పడ్డాయని అన్నారు.

పెద్ద కంపెనీలు కొత్తగా ఉద్యోగులను తీసుకోవటం లేదు. స్థానికులకు అవకాశాలు రావటం లేదు. ఇండస్ట్రీయల్ కారిడార్ లో కొత్త కంపెనీలు రావటం లేదు. కొత్తగూడెంలో ఉన్న 12 లక్షల మంది ప్రజల అభివ ృద్ధి కోసం మంచి కార్యాచరణ చేపడతాం. అందులో భాగంగానే రెండు రోజులు ప్రజల సమస్యలను తెలుసుకోవటం జరుగుతుంది. హెచ్ఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ శ్రీలత తో ఇప్పుడు మనం ఉన్నాం. సింగరేణి కార్మికుల సమస్యలపై హెచ్ఎంఎస్, జాగ ృతి కలిసి పోరాటం చేస్తున్నాయి. హైదరాబాద్ లోని సింగరేణి భవన్ ను ముట్టడిస్తేనే మెడికల్ బోర్డు పెట్టారు. కానీ ఆ మెడికల్ బోర్డు కార్మికులను మోసం చేసే విధంగా ఉంది. సింగరేణికి పుట్టినిల్లు అయిన కొత్తగూడెంకు రావటం నా అద ృష్టం. కొత్తగూడెం జిల్లా అభివ ృద్ధి కోసం జాగ ృతి డెడికేటెడ్ గా పనిచేస్తుందని అన్నారు.

# నీట్-పీజీ 2025

## కౌన్సెలింగ్ షెడ్యూల్ను విడుదల

**హైదరాబాద్ పెన్ పవర్:** దేశవ్యాప్తంగా నీట్ పీజీ–2025 అడ్మిషన్లకు సంబంధించిన ఆల్ ఇండియా కోటా (ఏఐక్యూ), స్టేట్ కోటా కౌన్సెలింగ్ షెడ్యూల్ను నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) విడుదల చేసింది. ఈ షెడ్యూల్ను అన్ని రాష్ట్ర వైద్య విద్య శాఖలు, కౌన్సెలింగ్ సంస్థలు, మెడికల్ కాలేజీలు తప్పనిసరిగా పాటించాలని ఎన్ఎంసీ ఆదేశించింది. మెడికల్ కౌన్సిలింగ్ కమిటీ (ఎంసీసీ) విడుదల చేసిన షెడ్యూల్ను ఏ రాష్ట్రం కూడా మార్చకూడదని కోరింది. అలా చేస్తే ఏఐక్యూ–స్టేట్ కౌన్సెలింగ్ల మధ్య సమన్వయ లోపం వల్ల విద్యార్థులకు నష్టం జరిగే అవకాశం ఉన్నట్లు ఎన్ఎంసీ స్పష్టం చేసింది. కాగా... తెలంగాణలో నీట్–పీజీ కౌన్సిలింగ్ ప్రక్రియ ఆలస్యం అయిన నేపథ్యంలో ఫేజ్–1 కౌన్సెలింగ్లో సీట్లు పొందిన అభ్యర్థులకు రిపోర్టింగ్ గడువును కాళోజీ యూనివర్సిటీ పొడిగించిన సంగతి తెలిసిందే. చివరి తేదీని ఈ నెల 18 నుంచి ఈ నెల 21 వరకు పొడిగిస్తున్నట్లు కేఎన్ఆర్యూహెచ్ఎస్ స్పష్టం చేసింది.అన్ని సెలవులు కూడా వర్కింగ్ డేస్గానే : కౌన్సెలింగ్ సమయం తక్కువగా ఉన్నందున శనివారాలు, ఆదివారాలు, గెజిటెడ్ సెలవులు కూడా వర్కింగ్ డేస్గా పరిగణించి కౌన్సెలింగ్ పనులు కొనసాగించాలని ఎన్ఎంసీ స్పష్టం చేసింది. రాష్టాలు– ఎంసీసీతో డేటా పంచుకోవాలని ఎన్ఎంసీ సూచించింది. ఏఐక్యూ, స్టేట్ కౌన్సెలింగ్లలో ఒకే సీటుపై డబుల్ అలాట్మెంట్ కాకుండా ఉండేందుకు, రాష్ట్రాల డీఎంఈలు జాయిన్ అయిన విద్యార్థుల డేటాను ఎంసీసీకి రౌండ్ల వారీగా సమర్పించాలని ఎన్ఎంసీ కోరింది. సంబంధిత కాలేజీలు, అధికారులు, విద్యార్థులు ఈ షెడ్యూల్ను కచ్చితంగా పాటించాలని సూచించింది.

**ఎన్ఎంసీ విడుదల చేసిన కౌన్సెలింగ్ కీలక తేదీలు:**

1 వ దశ కౌన్సెలింగ్: అక్టోబర్ 17– నవంబర్ 22, 2025

1వ దశ జాయినింగ్ చివరి తేదీ: డిసెంబర్ 1, 2025

2వ రౌండ్ కౌన్సెలింగ్: డిసెంబర్ 5– డిసెంబర్ 12, 2025

3వ రౌండ్: డిసెంబర్ 26, 2025 – జనవరి 2, 2026

స్ట్రే వెకెన్సీ రౌండ్: జనవరి 15 – జనవరి 21, 2026

అన్ని రౌండ్ల జాయినింగ్ చివరి తేదీ: జనవరి 31, 2026

డిసెంబర్ 22, 2025 నుంచి అకాడెమిక్ సెషన్ ప్రారంభం

# వైసీపీలో ఆ ఇద్దరూ ఔట్!

**తిరుపతి డిసెంబర్ 18, పెన్ పవర్:** సాధారణంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో అవకాశాలు చాలా ఈజీగా వస్తాయి. అంతే సులువుగా వదిలించుకుంటారు కూడా. ఈ విషయంలో జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకమే. ఎవరి సిఫారసులతో పని ఉండదు. ఎవరి సిఫారసులు అక్కడ పని చేయవు. ఆయనకు ఇష్టం అయితే అందలం ఎక్కిస్తారు. ఇష్టం లేకపోతే వారితో నష్టం అని తెలిసిన పట్టించుకోరు. తన నిర?యం తాను తీసుకుంటారు. అయితే వాడుకున్నంత కాలం పార్టీ కోసం వాడుకుంటారు. తరువాత నిర్మొహమాటంగా చెప్పేస్తారు. ఇప్పుడు ఓ ఇద్దరు మహిళ నేతల విషయంలో కూడా జగన్మోహన్ రెడ్డి అదే అభిప్రాయానికి వచ్చారు. వచ్చే ఎన్నికల్లో మాజీ మంత్రి రోజాకు టికెట్ లేదు అని తేల్చేసారట. మరో మాజీ మంత్రి విడదల రజనీకి అయితే వేరే నియోజకవర్గానికి షిఫ్ట్ అయితేనే సీటు అని కండిషన్ పెట్టారట. అయితే ఆమె ప్లేస్ లో కొత్తగా పార్టీలోకి వచ్చిన యాంకర్ శ్యామలను రంగంలోకి దించుతారని ప్రచారం నడుస్తోంది.నగిరి లో రోజా పరిస్థితి బాగాలేదు. ఆమెను దింపిన ప్రయోజనం లేదు. అందుకే జగన్మోహన్ రెడ్డి వేరే ఆలోచనకు వచ్చారు. పార్టీ కోసం పని చెయ్.. అధికారంలోకి వచ్చాక చూద్దాం అన్నట్టు ఆమెను సముదాయించినట్లు ప్రచారం నడుస్తోంది. పైగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆమె విషయంలో సానుకూలంగా. ఒక్క భూమన కరుణాకర్ రెడ్డి మాత్రం సానుకూలంగా ఉన్నారు. అయితే రోజా కోసం సిఫార్సు చేసే అంతటి పరిస్థితి ఆయనలో కనిపించడం లేదు. త్వరలో నగరికి కొత్త ఇన్చార్జిని ప్రకటించే అవకాశం ఉంది. అది జరిగితే రోజా ఏదో ఒక నిర?యం తీసుకుంటారు. అయితే ఇప్పటికే ఆమెకు కొంత సంకేతాలు అందాయి. అందుకే ఆమె పార్టీకి దూరంగా ఉంటున్నారు. తమిళ చిత్రసీమలో అవకాశాలు వెతుక్కుంటున్నారు. ఎందుకంటే గత అనుభవాల ద ృష్ట్యా తెలుగు చిత్ర పరిశ్రమలో ఆశించిన స్థాయిలో అవకాశాలు లేవు. తమిళనాడులో అయితే అటు చిత్ర పరిశ్రమతో పాటు కొత్తగా విజయ్ పార్టీ ఏర్పాటు చేయడంతో.. ఆ పార్టీలో చేరి రాజకీయాలు చేసుకోవచ్చని రోజా భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే నగిరి కి కొత్త ఇన్చార్జి వస్తే కానీ దీనిపై క్లారిటీ రాదు.వైసీపీ అధికార ప్రతినిధిగా ఉన్నారు యాంకర్ శ్యామల హైదరాబాదులో ఉంటూ ఆమె వైసీపీ రాజకీయాలు చేస్తున్నారు. అయితే ఆమెను ఏపీకి తెచ్చి చిలకలూరిపేట ఇన్చార్జ్ చేసేందుకు జగన్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. మరి అదే జరిగితే రజని పరిస్థితి ఏంటి అనేది ఒక ప్రశ్న. అయితే ఇప్పటికే విడదల రజనీకి రేపల్లె వెళ్ళమన్నారట జగన్. ఎన్నికలకు ముందు గుంటూరు పంపించి ఆమెను రాజకీయంగా బలిపశువు చేశారు. ఇప్పుడు చిలకలూరిపేట వస్తానంటే అడ్డుపడుతున్నారు. రేపల్లె వెళ్ళమంటున్నారు. అక్కడ అనగాని సత్య ప్రసాద్ గట్టి నాయకుడిగా ఉన్నారు. మంత్రిగా తన మార్కు చూపుతున్నారు. అక్కడికి వెళ్తే తట్టుకోలేనని రజిని ఆందోళన చెందుతున్నారు. ఉంటే చిలకలూరిపేటలో ఉండి రాజకీయం చేస్తా.. లేకపోతే వేరే పార్టీలో చేరుతానని ఆమె వైసీపీకి లీకులు ఇస్తున్నారు. అయితే జగన్మోహన్ రెడ్డి ఆమె విషయంలో సానుకూలంగా లేరు. ఆమెతోపాటు రోజాను వదిలించుకుంటే మంచిదన్న నిర?యానికి వచ్చినట్లు సమాచారం. యాంకర్ శ్యామల అయితే పవన్ కళ్యాణ్ పై పంచ్ డైలాగులతో రెచ్చిపోతున్నారు. అందుకే ఆమెకు ఒక ఛాన్స్ ఇద్దామని రజినీకి పొగ పెడుతున్నారు. కొద్ది రోజుల్లో ఆ ఇద్దరు మాజీ మంత్రుల భవితవ్యం ఉంది. మొత్తానికి యాంకర్ శ్యామల తన కెరీర్ వదులుకున్నారు కానీ.. ఆమె కెరీర్ కు ఇప్పుడు జగన్ అండగా నిలుస్తున్నారు.

# కేంద్ర మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు పుట్టినరోజు

**ఉచిత మెడికల్ క్యాంపు లో పాల్గొన్న శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్**

**తాడేపల్లిగూడెం: పెన్ పవర్:** తాడేపల్లిగూడెం 17వ వార్డులో కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు పుట్టినరోజునీ పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గొర్రెల్లా శేఖర్ ఆధ్వర్యంలో గౌతమి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ రామక ృష? ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయాలలో అనుభవజ్ఞులు బహుముఖ ప్రజ్ఞాశాలి రాజకీయ దురంధరుడు కేంద్రమంత్రి గింజలకు రామ్మోహన్ నాయుడు అని అన్నారు.

గురువారం 17వ వార్డు లో కేంద్ర మంత్రివర్యులు కింజరపు రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకల్లో భాగంగా 17వ వార్డులో గొర్రెల శ్రీధర్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కటింగ్ చేసి పేదలకు మందులు పంపిణీ చేశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల గుండెల్లో నిలిచిపోయే స్థానం కలిగిన రాజకీయ నాయకులలో ఒక్కరిగా రామ్మోహన్ నాయుడు నిలిచారని అన్నారు. నియోజకవర్గ అభివ ృద్ధి కోసం కేంద్ర స్థాయిలో సేవలు మరింత ముందుకు తీసుకు వెళ్లేందుకు ఆయన మొదటి స్థానంలో నిలుస్తారని ఆయన అన్నారు.

## సీఎంను కలిసిన ఆటా ప్రతినిధులు

**19వ మహాసభలకు సీఎంను ఆహ్వానించిన ఆటా ప్రతినిధులు**

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అమెరికా తెలుగు అసోసియేషన్(ఆటా) ప్రెసిడెంట్ జయంత్ చల్లా, ఎలెక్ట్ ప్రెసిడెంట్ సతీష్ రామసహాయం రెడ్డి, ఇతర ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి వచ్చే ఏడాది జూలై 31న జరగనున్న 19వ ఆటా మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందరరేగా సీఎం తో అమెరికాలో ఉన్న తెలుగు ప్రవాసుల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న ఆటా మహాసభలకు రావాలని కోరారు. అలాగే 19వ మహాసభల లక్ష్యాలు, కార్యక్రమాల రూపురేఖలను ముఖ్యమంత్రికి వివరించారు. యువత భాగస్వామ్యం, వ్యాపార అవకాశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రధాన ఆకర్షణలుగా ఉంటాయని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఆటా ప్రతినిధులతో మాట్లాడుతూ, తెలుగు భాష, సంస్క ృతి, సంప్రదాయాల పరిరక్షణలో ఆటా కీలక పాత్ర పోషిస్తోందని ముఖ్యమంత్రి ప్రశంసించారు. ప్రవాస భారతీయులు, ముఖ్యంగా తెలుగు వాసులు రాష్ట్ర అభివ ృద్ధికి అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. విద్య, ఐటీ, పెట్టుబడులు, సాంస్కృతిక మార్పిడిలో ఆటా వేదికగా నిలుస్తోందని అన్నారు. అలాగే ఈ మహాసభలు తెలుగు ఐక్యతను ప్రపంచస్థాయిలో చాటేలా నిర్వహించేందుకు తమ సహకారం ఉంటుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.
ముఖ్యమంత్రిని కలిసిన వారిలో బోర్డ్ ఆఫ్ ట్రస్టీ, కో–చైర్
నరసింహ ద్యాసాని, సాయి సుధిని, ట్రెజరర్
శ్రీకాంత్ గుడిపాటి, ఇతర ప్రతినిధులు శ్రీధర్ బాణాల,
కాశీ కొత్త, రామక ృష? అలా, సుధీర్ దామిడి, శ్రీధర్ తిరిపతి, పరమేష్ భీంరెడ్డి, రాజు కక్కెర్ల, రఘువీర్ మర్రిపెద్ది, వినోద్ కోడూరు, కిషోర్ గూడూరు, నర్సిరెడ్డి గడ్డికోపుల, విషు? మాధవరం, హరీష్ బత్తిని, సుమ ముప్పాల, వేణు నక్షత్రం, లక్ష్ చేపూరి, అనంత్ పజ్జూర్, అరవింద్ ముప్పిడి, తిరుమల్ మునుకుంట్ల, మీడియా సలహాదారు ఈశ్వర్ బండా తదితరులు వున్నారు.

# హైదరాబాద్ VS బెంగళూరు..

**హైదరాబాద్, డిసెంబర్ 19, పెన్ పవర్:** ప్రపంచం మొత్తాన్ని ఇప్పుడు ఐటీరంగం శాసిస్తోంది.. ఉదయం లేచిన దగ్గర్నుంచి మొదలు పెడితే రాత్రి పడుకునే వరకు మనిషి జీవితంలో ప్రతి దశను ఐటి నిర్దేశిస్తుంది.. తినే తిండి నుంచి తాగే నీటి వరకు.. వేసుకునేబట్టల నుంచి చదువుకునే చదువు వరకు.. చేసే ఉద్యోగం నుంచి ఉండే నివాసం వరకు.. ఇలా ప్రతి అంశాన్ని ఐటి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ప్రభావితం చేస్తోంది. అందువల్లే ఐటీ రంగంలో విరివిగా ఉద్యోగాలులభిస్తున్నాయి. అనేక కంపెనీలు ఐటీ రంగంలో భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి.ప్రపంచ ఐటీ రంగాన్ని అమెరికాలోని సిలికాన్ వ్యాలీ నిర్దేశించేది. కాలానుగుణంగా ప్రపంచంలోని అనేక ప్రాంతాలు ఐటి కేంద్రాలుగాఏర్పడ్డాయి. మనదేశంలో బెంగళూరు, హైదరాబాద్, పూణే, నోయిడా వంటి ప్రాంతాలలో ఐటీ కంపెనీలు కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఇందులో బెంగళూరు, హైదరాబాద్ ఊహించని విధంగా అభివ ృద్ధి చెందుతున్నాయి.బెంగళూరు అయితే ఏకంగా భారతదేశ ఐటీ రాజధానిగా మారిపోయింది. హైదరాబాద్ కూడా అదే స్థాయిలో అభివ ృద్ధి చెందుతోంది. ఇప్పటివరకు బాగానే ఉన్నప్పటికీ.. ఇప్పుడు హైదరాబాద్ వర్సెస్ బెంగళూరుఅన్నట్టుగా పరిస్థితి మారిపోయింది.. దీనికి సంబంధించి చర్చ కూడా మొదలైంది.బెంగళూరు నగరం ఐటి ఎగుమతులు, స్టార్టప్ రంగాలలో దూసుకుపోతోంది. ఇక్కడ అమెజాన్ నుంచి మొదలు పెడితే టిసిఎస్ వరకుకార్యాలయాలు ఉన్నాయి. ప్రభుత్వం కూడా ఐటీ పరిశ్రమ అభివ ృద్ధికి విపరీతంగా సహకారం అందిస్తోంది.. బెంగళూరు నగరంలో భారీగా ఐటీ కంపెనీలు ఉన్నప్పటికీ.. జీతాలు కూడా అదే స్థాయిలో లభిస్తున్నప్పటికీ..

ఖర్చు కూడా అదేవిధంగా ఉంటున్నది. భారతదేశపు సిలికాన్ వ్యాలీగా బెంగళూరు నగరం ప్రసిద్ధి చెందింది. ఇక్కడ పెద్ద సంఖ్యలో ఐటీ కంపెనీలు ఉన్నాయి. గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు కూడా ఉన్నాయి. ఇక స్టార్టప్ లగురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఐటీ పరిశ్రమ ఏ స్థాయిలో అయితే అభివ ృద్ధి చెందిందో.. మిగతా రంగాలు కూడా అదే స్థాయిలో ఇక్కడ ఉన్నాయి. దీంతో జీవన వ్యయం పెరిగిపోయింది. ఐటీ పరిశ్రమలుఉన్న ప్రాంతాలలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రెంట్




దాదాపు 50 నుంచి 70 వేల వరకు ఉందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. దీనికి తోడు ఇక్కడ ట్రాఫిక్ అత్యంత దారుణంగా ఉంటుంది.. సాయంత్రం,ఉదయం పూట ప్రయాణాలు సాగించాలంటే నరకం చూడాల్సి ఉంటుంది. ఇక్కడ రెంటు మాత్రమే కాదు, ఇళ్ళు కొనుగోలు చేయాలంటే కూడా భారీగా ఖర్చుపెట్టాలి.బెంగళూరు నగరంలో వైట్ ఫీల్డ్, ఎలక్ట్రానిక్ సిటీ, ఓ ఆర్ఆర్ దూర ప్రాంతాలుగా ఉన్నాయి. ఇక్కడికి పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ కూడా సరిగా ఉండదు. దీనికి తోడు ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇక్కడ మెరుగుపడేందుకు చాలా సమయం పడుతుందని ఆర్థికవేత్తలు చెబుతున్నారు. బెంగళూరునగరంలో ట్రాఫిక్ జామ్ సామాన్యులకే కాదు, సెలబ్రిటీలకు కూడా చుక్కలు చూపిస్తోంది.హైదరాబాద్ నగరంలో ఐటీ మాత్రమే కాకుండా ఫార్మా రంగాలు కూడా విపరీతంగా అభివ ృద్ధి చెందుతున్నాయి. బెంగళూరు నగరంతోపోల్చి చూస్తే ఇక్కడ జీవన వ్యయం చాలా తక్కువ. జీతభత్యాలు కూడా చాలా ఎక్కువ. పైగా ఇక్కడ జిసిసిలకు హైదరాబాద్ బలమైన కేంద్రంగా మారుతోంది. స్టార్టప్ లకు కూడా గమ్యస్థానంగా రూపాంతరం చెందుతోంది.మౌలిక సదుపాయాలు కూడా బెంగళూరు నగరంతో పోల్చి చూస్తే చాలా ఎక్కువగా ఉన్నాయి.హైదరాబాద్ నగరంలో రోడ్లు విస్తారంగా ఉంటాయి. రియల్ ఎస్టేట్ కూడా తక్కువ స్థాయిలోనే ఉంటాయి. గచ్చిబౌలి,హెచ్ఐటీఈసి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటివి కేంద్రీక ృత జోన్ ల పరిధిలో ఉన్నాయి. పైగా బెంగళూరు నగరంతో పోసి చూస్తే 20 నుంచి 30% వరకు తక్కువ ధరలోనే నివాస గ ృహాలను సొంతం చేసుకోవడానికిసాధ్యమవుతుందని ఆర్థికవేత్తలు చెబుతున్నారు. కెరియర్ పరంగా చూసుకుంటే ఐటి ఉద్యోగులకు బెంగళూరు ఫస్ట్ ఛాయిస్. స్టార్ట్ అప్, నిచ్ డొమైన్ లు ఉన్న ఐటీ ఉద్యోగులకు మాత్రం హైదరాబాద్ నగరం ఒక మైనస్‌పాయింట్ అని చెప్పుకోవచ్చు.ఈ ఏడాది జనవరి నుంచి మార్చి మధ్యలో హైదరాబాదులో బంజారా హిల్స్ నుంచి మొదలు పెడితే గచ్చిబౌలి వరకు భూముల ధరలలో 8 శాతం వరకు పెరుగుదల నమోదు చేశాయి. ఇక బెంగళూరు ప్రాంతాలలో భూముల ధరలు సగటున 13వేల నుంచి 15 వేల వరకు పెరిగాయి. బయటి ప్రాంతాలలో 9000 నుంచి పదివేల పరిధిలో ఉన్నాయి. అద్దెల ప్రకారం చూసుకుంటే బెంగళూరులో రెంటల్ రిటర్న్స్ మూడు నుంచి నాలుగు శాతం వరకు పెరిగితే.. హైదరాబాద్ నగరంలో అది మూడు నుంచి 3.5 శాతం వరకు ఉంది.

## ఎమ్మెల్యేలు పనితీరు పై నెగిటివ్ ఉందా

**విజయవాడ, డిసెంబర్ 19, పెన్ పవర్:** ప్రభుత్వ అధినేత తీసుకునే నిర?యాలు కొంత వరకే పనిచేస్తాయి. కానీ ఎమ్మెల్యేల పనితీరు మాత్రం తీవ్రంగా ప్రభావం చూపుతాయి. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలను మాత్రమే చూస్తారు. ఇప్పుడు కూటమి పార్టీలకు కూడా ఇదే తలనొప్పిగా మారింది. 164 స్థానాల్లో కూటమి పార్టీలైన టీడీపీ, జనసేన, బీజేపీలు గెలిచాయి. అది మొన్నటి ఎన్నికల్లో వరంగా కనిపించినా రానున్న ఎన్నికల్లో శాపంగా మారనున్నాయి. ఎందుకంటే ఖచ్చితంగా లోకల్ ఎమ్మెల్యేలపై ప్రతికూలత ఉంటుందన్నది వాస్తవం. ఒకసారి ఎమ్మెల్యేగా గెలిచిన వారు అన్ని సమస్యలను పరిష్కరించలేరు. అదేసమయంలో అనేక కొత్త సమస్యలు వచ్చిపడతాయి. వాటిని పరిష్కరించుకోవాలంటే ప్రభుత్వం నుంచి నిధులు అందడం లేదుగతంలో సంక్షేమ పథకాలు తక్కువగా.. అభివృద్ధి పనులకు ఎక్కువగా నిధులు వినియోగించేవారు. కానీ 2019 నుంచి ఆ పరిస్థితి మారింది. నాడు జగన్ ప్రభుత్వమైనా, నేడు కూటమి ప్రభుత్వమైనా సంక్షేమానికి పెద్దపీట వేస్తుంది. అభివృద్ధికి అవసరమైన నిధులను కేటాయించలేకపోతుంది. మరొకవైపు కూటమి ప్రభుత్వానికి రాజధాని అమరావతి ప్రధానంగా మారింది. దీంతో నిధులు, తీసుకు వచ్చిన అప్పులు రాజధాని అమరావతిలోనే కుమ్మరిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సయితం అమరావతికి తీసుకు వచ్చిన రుణాలను వేరే వాటికి ఉపయోగించలేమని, అలాగే తీసుకున్న అప్పులను కూడా కొన్నింటికే పరిమితం చేస్తామని పదే పదే చెబుతున్నారు.మరొకవైపు ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో పనులు జరగకపోవడంతో పాటు మద్యం, ఇసుక వంటి వాటిల్లో వేలుకాదు.. ఏకంగా చేతులే పెట్టేశారు. అదీ కూటమికి ఇబ్బందికరంగా మారింది. 164 మంది కూటమి ఎమ్మెల్యేల్లో అత్యంత తక్కువగా అంటే దాదాపు నలభై మంది ఎమ్మెల్యేలు మాత్రమే నిధులు ఎలాగోలా తెచ్చుకుని తమ నియోజకవర్గాల్లో సమస్యలను పరిష్కరించుకుంటున్నారు. మిగిలిన 120కి పైగా స్థానాల్లో ఎమ్మెల్యేలు మంత్రుల చుట్టూ తిరిగినా ఫలితం కనిపించడం లేదని వాపోతున్నారు. దీంతో ఇటు ఎమ్మెల్యేల అక్రమాలు, అవినీతి మరొకవైపు నియోజకవర్గాల్లో సమస్యలు పేరుకుపోవడం కూటమి పార్టీకి మైనస్ గా మారింది. మరో మూడేళ్లలో వీటి నుంచి బయటపడాలంటే మాత్రం పెద్దయెత్తున కసరత్తు జరగాల్సి ఉంటుంది.

### స్వర్ణగ్రామాలుగా సచివాలయాలు

**విజయవాడ, డిసెంబర్ 19,పెన్ పవర్:** ఏపీ సీఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. ఏపీలో గ్రామ, వార్డు సచివాలయాల పేర్లను మారుస్తూ నిర?యం తీసుకున్నారు. వాటి పేర్లను స్వర్ణగ్రామం శాఖగా మార్చుననట్లు ప్రకటించారు. కలెక్టర్ల సమావేశంలో చంద్రబాబు ఈ ప్రకటన చేశారు. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు జారీ అవుతాయని తెలిపారు. ఒకటి లేదా లేదు రోజుల్లో దీనికి సంబంధించి జీవో జారీ చేసే అవకాశముందని తెలుస్తోంది. గత వైసీపీ ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాటిల్లో చాలా మార్పులు చేస్తుండగా.. ఇప్పుడు పేరును మార్చడం చర్చనీయాంశంగా మారింది.అమరావతిలోని సచివాలయంలో బుధవారం కలెక్టర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థపై చర్చ జరిగింది. ఈ సందరరేగా వాటి పేరును స్వర్ణగ్రామంగా త్వరలో మార్చుతున్నట్లు చంద్రబాబు స్పష్టతిచ్చారు. వీటి పేరును మార్చుతారనే ప్రచారం ఎప్పటినుంచో జరుగుతోంది. స్వర?ంధ్ర విజన్-2047లో భాగంగా గ్రామ, వార్డు సచివాలయాను విజన్ యూనిట్లుగా ఉపయోగించుకోవాలని గతంలో చంద్రబాబు సూచించారు. విజన్ సాధించడంలో వీటి పాత్ర కీలకమని తెలిపారు. ఆ విజన్‌లో భాగంగా రాష్ట్రాభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళిక తయారుచేశారు.ఈ క్రమంలో గ్రామ, వార్డు సచివాలయాల పేర్లు మార్చడం హాట్‌టాపిక్‌గా మారింది.గ్రామ స్థాయిలో గ్రామ, వార్డు సచివాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఇంతకముందు ఏదైనా ప్రభుత్వ సేవలు, సర్టిఫికేట్లు పొందాలంటే ఎమ్మార్వో ఆఫీస్‌కు వెళ్లాల్సి వచ్చింది. ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ రోజులపాటు తిరగాల్సి వచ్చేది. కానీ గ్రామ సచివాలయాలు వచ్చాక ఊర్లోనే ప్రజలు అన్నీ ప్రభుత్వ సేవలు పొందుతున్నారు. ఏదైనా సర్టిఫికేట్ కావాలన్నా ఇక్కడికి వెళ్లి దరఖాస్తు పెట్టుకుంటే వెంటనే మంజూరు చేస్తున్నారు. అందుకేకాకుండా సచివాలయ ఉద్యోగులు నేరుగా ఇంటికి వచ్చి సేవలు అందిస్తున్నారు.ద

## వైసీపీలో తిరుగుబాటు!



**ఒంగోలు, డిసెంబర్ 18, పెన్ పవర్:** సాధారణంగా ఏదైనా రాజకీయ పార్టీకి ఓటమి ఎదురైతే గుణపాఠాలు నేర్చుకుంటుంది. తనలో కొన్ని రకాల మార్పులు తెచ్చుకుంటుంది. కానీ ఎందుకో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఆ పరిస్థితి లేదు. ఆ పార్టీ నాయకత్వంలో మార్పు కంటే.. పార్టీలో నేతల మార్పున కే ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తోంది. అలా ఎందుకు చేస్తుందో అర్థం కావడం లేదు. ఒక నేతను అధికారుల మాదిరిగా బదిలీ చేస్తున్నట్టు వేరే జిల్లాల్లో పోటీ చేయించడం అనేది ఇండియన్ పొలిటికల్ హిస్టరీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే చూసాం. ఎంతకాలం ఈ మార్పులతో అని సొంత పార్టీ నేతలు అధినేత జగన్మోహన్ రెడ్డి వైఖరిపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. అధికారంలో ఉన్నప్పుడు బదిలీ చేస్తే ఊరుకున్నాం కానీ.. ఇప్పుడు అపోజిషన్ లో ఉండగా బదిలీ చేయడం ఏమిటని.. సొంత జిల్లా, సొంత ప్రాంతం వదులుకొని వేరే చోట రాజకీయం చేయడం ఏమిటనేది నేతల వాదన. ఒక ప్రయోగం వికటించింది. మళ్లీ అటువంటి ప్రయోగాన్ని అనుసరించడం ఎంతవరకు కరెక్ట్ అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు నిలదీసినంత పని చేస్తున్నారు.2014 ఎన్నికల్లో కొత్తవారితో ప్రయోగం చేశారు జగన్మోహన్ రెడ్డి. కానీ మిశ్రమ ఫలితాలు వచ్చాయి. రాయలసీమలో కొత్త వారితో పాటు సీనియర్లు గెలవగలిగారు. కోస్తాలో సైతం కొంత ఫలితం ఇచ్చింది. గోదావరి తో పాటు ఉత్తరాంధ్రలో అరకొర స్థానాలను అలా కైవసం చేసుకున్నారు. 2019 విషయానికి వచ్చేసరికి కొత్త వారికి ఎక్కువగా చాన్స్ ఇచ్చారు. దాదాపు అందరూ గెలిచేశారు. అయితే అప్పటివరకు తన ముఖం చూసి వేశారని భావించారు జగన్మోహన్ రెడ్డి. మరి అదే ధీ మా 2024 ఎన్నికల్లో ఉండాలి కదా. తన పాలన రెఫరెండం అనుకోవచ్చు కదా. కానీ అలా అనుకోలేదు. తాను గుడ్.. మీరు బ్యాడ్ అన్నట్టు ఎమ్మెల్యే అభ్యర్థులను మార్చేశారు. 80 చోట్ల మార్పులు చేశారు. కానీ ఆ ప్రయోగం దారుణంగా విఫలమయింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి దారుణ పరాజయం ఎదురయింది.ఇప్పుడు కూడా అదే ప్రయోగం మొదలుపెట్టారు జగన్మోహన్ రెడ్డి. ఇప్పటికీ అదే ధోరణితో ముందుకు వెళుతున్నారు. ఎక్కడో చిలకలూరిపేట లో ఉన్న విడదల రజిని తీసుకొచ్చి రేపల్లెలో పోటీ చేయమంటున్నారు. ఎక్కడో నెల్లూరు జిల్లాకు చెందిన అనిల్ కుమార్ యాదవ్ ను తెచ్చి గుంటూరులో పోటీ చేయమంటున్నారు. ఇప్పటికీ ఆ నియోజకవర్గాల ప్రయోగం అలానే చేస్తున్నారు. గత ఎన్నికల్లో మార్చిన 80 మంది అభ్యర్థులను సొంత ప్రాంతాలకు పంపించడం లేదు. తెలియని ఊరిలో రాజకీయం చేయమంటే ఎలా అని ఆవేదనతో ఉన్నారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఉన్న ఊరిలోనే రాజకీయం చేస్తామంటే కుదరని రోజులు ఇవి. ఎక్కడికో వెళ్లి రాజకీయాలు చెయ్యమనడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి పులివెందులను కాదని ఉత్తరాంధ్రకు వచ్చి పోటీ చేయగలరా? అంతెందుకు పులివెందులను విడిచిపెట్టి కడప జిల్లా కేంద్రానికి రాగలరా? ఇలా ఎన్నెన్నో నిలదీసినంత ప్రశ్నలు వైసిపి నుంచి వస్తున్నాయి. మళ్లీ చేర్పులు మార్పులు అంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే అసహనం పెరగడం ఖాయం. ఇక తేల్చుకోవాల్సింది జగన్మోహన్ రెడ్డి మాత్రమే.

# కొత్త అధ్యక్షులపై లోకేష్ మార్క్



**విజయవాడ, డిసెంబర్ 19, పెన్ పవర్:**
కూటమిలో ఆయనదే కీరోల్. ఏపీ సర్కార్‌ను నడిపించడంలో కూడా కీలక పాత్ర. తెలుగు దేశం పార్టీలో ఆయనే నంబర్ 2. అటు ప్రభుత్వంలో, ఇటు పార్టీలో కీలక వ్యవహారాలన్నీ లోకేశ్ చక్కబెడుతున్నారు. ఈ క్రమంలో లేటెస్ట్‌గా టీడీపీ జిల్లా అధ్యక్షుల నియామకం ఆసక్తికరంగా మారింది. 26 జిల్లాలకు అధ్యక్షులను ఖరారు చేశారు. రాష్ట్ర కార్యవర్గం కూర్పును పూర్తి చేశారు. ఇప్పటికే ఖరారు చేసిన 26 మంది ఎంపిక సమయంలో పార్టీ త్రిసభ్య కమిటీ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్‌తో చర్చించినట్లు తెలుస్తోంది.
అయితే టీడీపీ జిల్లా రథసారథుల లిస్ట్‌ను చూస్తే ఎక్కువగా కొత్తవారే ఉన్నారు. ఇందులో ఎక్కువ మంది లోకేశ్ టీమ్‌లోని కీలక లీడర్లుగా చెబుతున్నారు. జిల్లా అధ్యక్షుల నియామకంలో క్యాస్ట్ ఈక్వేషన్స్‌కు, సీనియారిటీకి ప్రయారిటీ ఇవ్వడంతో పాటు యువనేతలకు ప్రాధాన్యం ఇచ్చింది టీడీపీ హైకమాండ్. కొత్తగా అధ్యక్ష బాధ్యతలు తీసుకోబోయేవారిలో సీనియర్ లీడర్లు, మాజీ మంత్రులు పనబాక లక్ష్మి, కాలువ శ్రీనివాసులు, ఎమ్మెల్యే ఉగ్ర నరసింహరెడ్డి, మాజీ జడ్పీ ఛైర్మన్ గద్దె అనురాధ, మాజీ ఎమ్మెల్యేలు మంతెన రామరాజు, కొమ్మాలపాటి శ్రీధర్, పిల్లి మాణిక్యాలరావు, బీద రవిచంద్ర, సుగవాసి ప్రసాద్ ఉన్నారు.సేమ్‌టైమ్ యువతకు కూడా అదే స్థాయిలో ప్రయారిటీ ఇచ్చారు. కిమిడి నాగార్జున, మోజోరు తేజోవతి, పట్టాభిరామ్, కోట్ని బాలాజీ, జ్యోతుల నవీన్, బొడ్డు వెంకటరమణ చౌదరి, గుత్తల సాయి, సలగల రాజశేఖర్, ఎంఎస్ రాజు, సి.భూపేష్ రెడ్డి వంటి వారు 40 నుంచి 50 ఏళ్ల మధ్యలోపు వారే. వీరంతా లోకేశ్ టీమ్‌గానే చెబుతున్నారు.లోకేశ్ టీమ్ అంటే అంతా యువనేతలే. పార్టీ రాష్ట్ర కార్యవర్గంలోనూ యంగ్ లీడర్లు..దూకుడుగా పనిచేసే నాయకులే ఉన్నారు. అయితే 26 జిల్లా అధ్యక్షుల్లో పదికి పైగా జిల్లాలకు పార్టీ పగ్గాలు..యువ నేతలకు ఇచ్చారు. అయితే ఈ క్రమంలో వైజాగ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో లోకేశ్ చేసిన కామెంట్స్ చర్చకు దారి తీస్తున్నాయి. యువ నాయకులంతా మిస్సైల్స్‌లాగా పనిచేస్తుంటే..సీనియర్ లీడర్లు జీపీఎస్‌లాగా డైరెక్షన్స్ ఇస్తున్నారని చెప్పారు లోకేశ్‌అంటే యువ నేతలంతా మిస్సైల్స్ లాగా దూసుకెళ్తుంటే ..సీనియర్ లీడర్లు జీపీఎస్ లాగా దారి చూపుతున్నారని చెప్పడం ఆసక్తికరంగా మారింది. ఏ మిస్సైల్ టార్గెట్‌ను చేజ్ చేయాలన్నా జీపీఎస్ మస్ట్ అన్నారు లోకేశ్. ఏపీ అభివృద్ధికి యువనేతలంతా మిస్సైళ్లలా పనిచేస్తుంటే..సీనియర్ నాయకులు జీపీఎస్‌లా మార్గదర్శకత్వం చేస్తున్నారని తెలిపారు. సీఎం చంద్రబాబు, అశోక్ గజపతిరాజు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు జీపీఎస్‌లైతే..కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యేలు, తాను మిస్సైళ్లమని స్పష్టం చేశారు. అదే వేదికపై సీనియర్ లీడర్లు కూడా లోకేశ్‌కు ఎలివేషన్ ఇవ్వడం మరింత ఇంట్రెస్టింగ్ డిస్కషన్ అవుతోంది.యువగళం పాదయాత్రకు ముందు లోకేశ్‌ను చాలామంది లీడర్‌గా యాక్సెప్ట్ చేయని పరిస్థితి. అదే లోకేశ్‌ను ఇప్పుడు ఫ్యూచర్ లీడర్‌గా..ఇక చిన్నబాబే తమ పార్టీ అధినేత అన్నట్లుగా చెప్పుకుంటున్నారు. తమ వారసులను కూడా లోకేశ్ వెంట నడిచేలా ప్రోత్సహిస్తున్నారు టీడీపీ లీడర్లు. దీంతో టీడీపీలో టీమ్ లోకేశ్ కీరోల్ అయిపోయింది. ఇష్యూ ఏదైనా..పార్టీలో ఏ చిన్న పాబ్లమ్ ఉన్నా ఇట్టే సమసిపోయేలా చేయడంతో పాటు..నో డౌట్స్, నో కన్‌ఫ్యూజన్స్..వీఆర్ వన్ అనే ఇండికేషన్స్ పంపిస్తున్నారు.టీడీపీని మరో ముప్పై ఏళ్లు పవర్ ఫుల్ పార్టీగా ఉంచేలా..యంగ్ టీమ్‌ను ఎంకరేజ్ చేస్తున్నారు. సేమ్‌టైమ్ ఇప్పటివరకు ముప్పై ఏళ్లుగా పార్టీకి అండగా, పునాదుల్లా నిలిచిన నేతలను కూడా అదే స్థాయిలో గౌరవిస్తున్నారు. సలహాలు, సూచనలు మీవి..దూకుడుగా పనిచేసేది తామంటూ యువనాయకులతో స్ట్రాంగ్ ఫోర్స్‌గా నిలబడుతున్నారు లోకేశ్. ఈ స్ట్రాటజీ టీడీపీకి ఫ్యూచర్ బేస్డ్‌గా ఎంతో యూజ్ అవుతుందని..లోకేశ్ పనితీరు పార్టీకి రోజురోజుకు హైప్ తీసుకొస్తుందని అంటున్నారు తెలుగు తమ్ముళ్లు.

# పర్యాటక శాఖ పరిధిలోకి రుషికొండ ప్యాలెస్



**విశాఖపట్టణం, డిసెంబర్ 19,పెన్ పవర్:**
గత వైసీపీ ప్రభుత్వంలో కోట్లు ఖర్చు పెట్టి వైజాగ్‌లో నిర్మించిన రిషికొండ భవనాన్ని టూరిజం శాఖకు ఆదాయం తెచ్చేలా డెవలప్ చేస్తామన్నారు ఏపీ మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్, డోలా బాలవీరాంజనేయస్వామి. రుషికొండ ప్యాలెస్‌ను ఏ విధంగా వినియోగించాలన్న అంశంపై నిర?యం తీసుకునేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సబ్ కమిటీలో వీరు సభ్యులు.గత ప్రభుత్వం అధునాతనంగా నిర్మించిన రిషి కొండ ప్యాలెస్ ఖర్చు 500 కోట్లు అంటూ అప్పటి విపక్షాలైన టీడీపీ, జనసేన పదే పదే ఆరోపించాయి. అయితే తాము అధికారంలోకి వచ్చాక ఆ భవనాన్ని ఎలా వాడాలి అన్నది అర్థం కావడం లేదు అన్నట్టు చెప్పుకొచ్చారు. ప్రతీ నెలా దాని నిర్వహణ ఖర్చు ప్రభుత్వానికి భారంగా మారింది. అందుకే రిషి కొండ ప్యాలస్‌ని ఏం చెయ్యాలి అనే దానిపై చర్చించడానికి మంత్రుల కమిటీ వేసింది ప్రభుత్వం. వారి భేటీ వెలగపూడి సచివాలయంలో జరిగింది. ఈ భేటీలో మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్, డోలా బాలవీరాంజనేయస్వామి, పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్, టూరిజం ఎండీ, ఏపీటీఏ సీఈవో ఆమ్రపాలి పాల్గొని సుదీరంగా చర్చించారు గత భేటీలో సూచనల మేరకు ప్రజలు, స్టేక్ హోల్డర్స్ అభిప్రాయాన్ని పర్యాటక శాఖ అధికారులు సబ్ కమిటీ ముందుంచారు. రుషికొండ ప్యాలెస్ ను ఏ విధంగా వినియోగించాలన్న అంశంపై వెబ్ సైట్ లో స్పందన కోరగా 1517 మంది ప్రజలు, 44 మంది స్టేక్ హోల్డర్స్ అభిప్రాయం వ్యక్తం చేశారని అత్యధిక శాతం ప్రజలు గత ప్రభుత్వం చేసిన తప్పును త్వరితగతిన సరిదిద్ది ప్రజలకు ఉపయోగపడేలా చేయాలని కోరారని వెల్లడించారు. మరికొందరు హోటల్, రిసార్ట్, మ్యూజియం, ఆర్ట్ గ్యాలరీ, సైన్స్ ప్లానిటోరియం, మైస్, వెల్ నెస్ సెంటర్ గా, ప్రభుత్వ కార్యాలయంగా వినియోగిస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేసినట్లు సబ్ కమిటీ వెల్లడించింది. అంతిమంగా సంస్థల సమర్థతను పరిగణలోకి తీసుకొని ప్రజలకు ఉపయోగపడుతూనే, ప్రభుత్వానికి ఆదాయం తెచ్చిపెట్టేలా రుషికొండ ప్యాలెస్ ను వినియోగించేలా నిర?యం తీసుకుంటామని సబ్ కమిటీ పేర్కొంది. ఈ సందరరేగా హైదరాబాద్ లోని ఫలక్ నామా ప్యాలెస్ కట్టడాన్ని సహజత్వం కోల్పోకుండా ఏ విధంగా వినియోగిస్తున్నారనే అంశాన్ని ఉదహరించారు.మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్, డోలా బాలవీరాంజనేయ స్వామి మాట్లాడుతూ గత ప్రభుత్వం రుషికొండపై పర్యాటక శాఖకు అధిక ఆదాయాన్నిచ్చే హరిత రిసార్ట్స్ స్థానంలో విజయనగర, కళింగ, చోళ, పల్లవ, గజపతి, వేంగి, ఈస్టర్న్ గంగ తదితర పేర్లతో కూడిన 7 బ్లాక్ లతో 19,968 చదరపు మీటర్లలో రాజప్రాసాదం లాంటి ప్యాలెస్ ను నిర్మించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని విమర్శించారు. గత ప్రభుత్వ నిర?యం వల్ల ప్రస్తుతం ప్రతి నెలా 25-30 లక్షల మెయింటెనెన్స్ చార్జీల భారం పడుతోందన్నారు. ఈ నేపథ్యంలో త్వరితగతిన వినియోగంలోకి తీసుకువచ్చేందుకు ప్రజలు, స్టేక్ హోల్డర్స్ అభిప్రాయాన్ని తీసుకున్నామని త్వరలోనే దీన్ని పర్యాటక శాఖకు ఆదాయం వచ్చేలా, ప్రజలకు కూడా ఉపయోగపడేలా సముచిత నిర?యం తీసుకుంటామన్నారు. ఇప్పటికే టాటా, అట్మోస్పియర్ కోర్, ఐహెచ్ సీఎల్, హెచ్ఈఐ తదితర సంస్థలు ప్యాలెస్ ను ఏ విధంగా వినియోగిస్తే బాగుంటుందో తమ అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లిబుచ్చాయని, మరికొన్ని విదేశీ సంస్థలు కూడా అభిప్రాయాన్ని వ్యక్తం చేశాయన్నారు. కొన్నింటికి పూర్తిస్థాయి స్పష్టం రావాల్సి ఉందన్నారు. మరో భేటీకి పూర్తి స్పష్టత వస్తుందని అనంతరం రెండు మూడు ప్రతిపాదనలు కేబినెట్ దృష్టికి తీసుకెళ్లి ఆ తర్వాత సీఎం చంద్రబాబునాయుడు సూచనల మేరకు తుది నిర?యం తీసుకుంటామన్నారు. సాధ్యమైనంత త్వరగా మరోసారి భేటీ అయి రుషికొండ ప్యాలెస్ పై కీలక నిర?యం తీసుకుంటామని సబ్ కమిటీ పేర్కొంది. సమావేశంలో పర్యాటక శాఖ అధికారులు రుషికొండ ప్యాలెస్ కు సంబంధించిన ప్రజెంటేషన్ ఇచ్చారు.

# సిమలో సైలెంట్ వేవ్...

**కర్నూలు, డిసెంబర్ 19,పెన్ పవర్:**
రాయలసీమలో వైసీపీ క్రమంగా పుంజుకునట్లు కనిపిస్తుంది. కూటమి పార్టీ నేతల్లో విభేదాలతో పాటు వైసీపీ పట్ల సానుకూలత ఒకరకంగా వైసీపీకి వచ్చే ఎన్నికల్లో కలసి వచ్చే అంశంగా కనిపిస్తుంది. రాయలసీమలో మొత్తం యాభై రెండు శానససభ నియోజకవర్గాలున్నాయి. అయితే సిట్టింగ్ ఎమ్మెల్యేలపై తీవ్ర వ్యతిరేకత ఎదురవుతుండటంతో పాటు పంటలకు సరైన గిట్టుబాటు ధర లభించకపోవడంతో పాటు రాజధాని అమరావతికే తెచ్చిన రుణాలన్నీ పెడుతున్నారన్న ప్రచారం కూడా కూటమి పార్టీలకు ఇబ్బందికరంగా మారిందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. గత ఎన్నికల్లో ఒక ఊపు ఊపిన కూటమి ఈసారి మాత్రం కొంత ఇబ్బందికరమైన పరిస్థితులు నెలకొన్నాయని ఖచ్చితంగా చెప్పాలి. అందులోనూ ప్రభుత్వం తీసుకుంటున్న నిర?యాల ప్రభావం కూడా కూటమి పై ప్రతికూలత చూపుతుందని అంటున్నారు.గత ఎన్నికల్లో కర్నూలులో పథ్నాలుగు స్థానాలుంటే రెండు స్థానాల్లో మాత్రమే వైసీపీ గెలిచింది. అది కూడా ఆలూరు, మంత్రాలయంలో మాత్రమే ఫ్యాన్ పార్టీ గలిచింది. ఆదోనిలో బీజేపీ, మిగిలిన పదకొండు నియోజకవర్గాల్లో టీడీపీ విజయం సాధించింది. అనంతపురం
జిల్లాలో పథ్నాలుగు నియోజకవర్గాలుంటే కూటమి గత ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేసింది. ధర్మవరంలో మాత్రం బీజేపీ గెలిచింది. మిగిలిన పదమూడు చోట్ల టీడీపీ అభ్యర్థులు విజయం సాధించారు. కడపలో పది నియోజకవర్గాలుంటే అందులో మూడింటిలో వైసీపీ మిగిలిన చోట్ల టీడీపీ, జనసేన, బీజేపీ గెలుచుకున్నాయి. వైసీపీ బద్వేలు, కడప, మైదుకూరుల్లో మాత్రమే గెలిచింది. ఇక చిత్తూరు జిల్లాలో పథ్నాలుగు నియోజకవర్గాలుంటే రెండింటిలో మాత్రమే వైసీపీ గెలిచింది. తంబళ్లపల్లి, పుంగనూరులో వైసీపీ గెలుపొందగా తిరుపతిలో జనసేన గెలిచింది.ఇప్పటికే కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో పరిస్థితులు మారాయన్న సంకేతాలు వెలువడుతున్నాయి. ఇక్కడ కూటమి నేతలు యాక్టివ్ గా లేకపోవడంతో పాటు వైసీపీ నేతలు క్రమంగా బలం పుంజుకుంటున్నట్లు కనపడుతుంది. ఇక వచ్చే ఏడాది ప్రారంభంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత వైసీపీ మరింత బలపడే అవకాశాలున్నాయని అంటున్నారు. వేవ్ ఇప్పుడు సీమ జిల్లాల్లో మారిందన్నది నిఘా వర్గాలు కూడా ప్రభుత్వానికి అందించినట్లు సమాచారం. ప్రజల్లో అధికార పార్టీపై ఎప్పుడూ అసంతృప్తి ఉంటుంది. అది ప్రతిపక్ష పార్టీకి కొంత అనుకూలంగా మారుతుంది. మరొకవైపు జగన్ ను సీమ ప్రాంత వాసిగా చూడటంతో మరికొంత ప్లస్ అయిందని అంటున్నారు. మరి చివర వరకూ ఇదే పరిస్థితి కొనసాగితే మాత్రం రాయలసీమలో కూటమికి కష్టాలు.. వైసీపీకి వేవ్ మామూలుగా ఉండవన్న విశ్లేషణలు బలంగా వినిపిస్తున్నాయి.

## బుమ్రా, శాంసన్, సుందర్ ఇన్..
## సౌతాఫ్రికాపై ఐదో టీ20లో ఆ ముగ్గురిపై వేటు



**హైదరాబాద్ పెన్ పవర్:** సౌతాఫ్రికాతో ఐదో టీ20లో గెలుపే లక్ష్యంగా టీమిండియా బరిలోకి దిగుతోంది. శుక్రవారం (డిసెంబర్ 19) అహ్మదాబాద్ వేదికగా నరేంద్ర మోడీ స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ లో విజయం సాధిస్తే భారత జట్టు 3-1 తేడాతో విజయం సాధిస్తుంది. నాలుగో టీ20 పొగమంచు కారణంగా రద్దు కావడంతో ఐదో టీ20లో ఇండియా, సౌతాఫ్రికా జట్లు ఖచ్చితంగా విజయం సాధించాలనే లక్ష్యంతో ఉన్నాయి. తొలి మూడు టీ20 మ్యాచ్ లు చూసుకుంటే.. భారత జట్టుకు రెండు విజయాలు బౌలింగ్ ద్వారానే వచ్చాయి. దీంతో చివరి టీ20లో భారత జట్టు బ్యాటింగ్ పై ఫోకస్ చేయనుంది.

మూడో టీ20లో గెలిచి ఫుల్ జోష్ లో ఉన్న టీమిండియా ఐదో టీ20లో మూడు మార్పులు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. వ్యక్తిగత కారణాలతో మూడో టీ20కి దూరమైన బుమ్రా.. చివరి టీ20కి జట్టులోకి వచ్చేశాడు. హర్షిత్ రానా స్థానంలో బుమ్రా జట్టులోకి రానున్నాడు. కుల్దీప్ యాదవ్ స్థానంలో వాషింగ్ టన్ జట్టులోకి రానున్నాడనే వార్తలు వస్తున్నాయి. అక్షర్ పటేల్ జట్టుకు దూరం కావడంతో బ్యాటింగ్ డెప్త్ కోసం సుందర్ ప్లేయింగ్ 11లో చోటు దక్కించుకునే ఛాన్స్ ఉంది. ఓపెనర్ శుభమాన్ గిల్ స్థానంలో సంజు శాంసన్ ప్లేయింగ్ 11 లోకి రానున్నాడు. నాలుగో టీ20 మ్యాచ్ కు ముందు గిల్ పాదానికి గాయమైంది. గిల్ అహ్మదాబాద్ వెళ్లినా చివరి టీ20 ఆడే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఈ మూడు మార్పులు మినహాయిస్తే ఎలాంటి సంచలన మార్పులు చోటు చేసుకోకపోవచ్చు. సఫారీల చేతిలో 0%--%2తో టెస్ట్ సిరీస్ కోల్పోయిన ఇండియా వన్డే సిరీస్‌ను గెలిచి కాస్త ఉపశమనాన్ని కలిగించింది. ఇప్పుడు టీ20 సిరీస్‌ను కూడా కైవసం చేసుకుంటే టీ20 వరల్డ్ కప్ ముంగిట జట్టు ఆత్మవిశ్వాసం రెట్టింపవుతుంది. పొగమంచు వల్ల నాలుగో టీ20 రద్దు కావడంతో ఈ మ్యాచ్‌లో ఇరుజట్లు గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగుతున్నాయి. సూర్యకుమార్ ఫామ్‌పై తీవ్ర ఆందోళన కొనసాగుతోంది. ఈ ఏడాది 20 మ్యాచ్‌లు ఆడిన అతను 18 ఇన్నింగ్స్‌ల్లో ఒక్క హాఫ్ సెంచరీ కూడా చేయలేదు. 14.20 సగటుతో 213 రన్స్ మాత్రమే చేశాడు. దీనికి తోడు శుభ్‌మన్ గిల్ టీ20 సెటప్‌కు సరిపోవడం లేదు. అతని కోసం ఓపెనింగ్‌లో అభిషేక్ శర్మతో మంచి జోడీ కుదిరిన శాంసన్‌ను తప్పించడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఇప్పటివరకు ఇరు జట్ల మధ్య నాలుగు టీ20మ్యాచ్ లు జరిగాయి. ఇండియా 2-1 ఆధిక్యంలో నిలిచింది. తొలి టీ20లో ఇండియా గెలిస్తే.. సఫారీలు రెండో టీ20లో విజయం సాధించారు. మూడో టీ20లో అదిరిపోయే కంబ్యాక్ ఇచ్చిన టీమిండియా.. అలవోక విజయాన్ని అందుకుంది. తాజాగా నాలుగో టీ20 పొగమంచు కారణంగా రద్దయింది. సిరీస్ లోని చివరి మ్యాచ్ శుక్రవారం (డిసెంబర్ 19) అహ్మదాబాద్ వేదికగా నరేంద్ర మోడీ స్టేడియంలో జరుగుతుంది. ఈ మ్యాచ్ లో ఇండియా గెలిస్తే 3-1 తేడాతో సిరీస్ గెలుస్తుంది. ఒకవేళ సౌతాఫ్రికా గెలిస్తే సిరీస్ 2-2తో సమం అవుతుంది.

## శ్రీలంకతో అండర్-19 ఆసియా కప్ సెమీ ఫైనల్.. టీమిండియా టార్గెట్ ఎంతంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రీలంకతో జరుగుతున్న అండర్-19 ఆసియా కప్ సెమీ ఫైనల్లో టీమిండియా బౌలర్లు రాణించారు. శుక్రవారం (డిసెంబర్ 19) దుబాయ్ వేదికగా ఐసీసీ అకాడమీలో జరుగుతున్న మ్యాచ్ లో వర్షం కారణంగా 50 ఓవర్లకు జరగాల్సిన మ్యాచ్ 20 ఓవర్లకు కుదించారు. భారత బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో మొదట బ్యాటింగ్ చేసిన శ్రీలంక ఒక మాదిరి స్కోర్ కే పరిమితమైంది. నిరీ?త 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 138 పరుగులు చేసింది. 42 పరుగులు చేసిన చమిక హీనతిగల టాప్ స్కోరర్ గా నిలిచాడు. భారత బౌలర్లలో కనిష్క్ చౌహాన్, హెనిల్ పటేల్ చెరో రెండు వికెట్లు తీసుకున్నారు. కిషన్ కుమార్ సింగ్,దీపేష్ దేవేంద్రన్,ఖిలాన్ పటేల్ తలో వికెట్ పడగొట్టారు. వర్షం కారణంగా మొదట బ్యాటింగ్ చేయాల్సిన వచ్చిన శ్రీలంకకు మంచి ఆరంభం లభించలేదు. ఆ జట్టు 28 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. దుల్నిత్ సిగేరా (1), విరాన్ చాముదిత (19), కవిజ గమాగే (2) ముగ్గురూ తక్కువ స్కోర్ కే ఔటై నిరాశపరిచారు. ఈ దశలో శ్రీలంక జట్టును విమత్ దిన్సారా, చమిక హీనతిగల ఇన్నింగ్స్ ను ముందుకు తీసుకెళ్లారు. జట్టు వికెట్ల పతనాన్ని ఆపుతూ భాగస్వామ్యాన్ని నిర్మించి జట్టును ఆదుకున్నారు. నాలుగో వికెట్ కు 45 పరుగులు జోడించిన తర్వాత లంక కెప్టెన్ విమత్ దిన్సారాను కనిష్క్ చౌహాన్ పెవిలియన్ కు పంపాడు. కెప్టెన్ ఔట్ కావడంతో శ్రీలంక 73 పరుగుల వద్ద నాలుగో వికెట్ ను కోల్పోయింది. కిత్మా విథనాపతిరణ, ఆదం హిల్మీ కూడా ఎక్కువ సేపు క్రీజ్ లో నిలబడలేకపోవడంతో లంక జట్టు 84 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో సేథ్మికా సెనెవిరత్నే, చమిక హీనతిగల అదుతేంగా ఆడుతూ లంక జట్టుకు ఒక మాదిరి స్కోర్ ను అందించారు. సేథ్మికా సెనెవిరత్నే 22 బంతుల్లోనే 30 పరుగులు చేసి చివర్లో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఒకే మాదిరి టార్గెట్ తో బరిలోకి దిగిన ఇండియా ప్రస్తుతం 5 ఓవర్లు ముగిసేసరికి 2 వికెట్ల నష్టానికి 30 పరుగులు చేసింది. వైభవ్ సూర్యవంశీ (9), ఆయుష్ మాత్రే (7) స్వల్ప స్కోర్ కే ఔటయ్యారు

## శ్రీలంకతో అండర్-19 ఆసియా కప్ సెమీ ఫైనల్.. టీమిండియా టార్గెట్ ఎంతంటే..?




**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రీలంకతో జరుగుతున్న అండర్-19 ఆసియా కప్ సెమీ ఫైనల్లో టీమిండియా బౌలర్లు రాణించారు. శుక్రవారం (డిసెంబర్ 19) దుబాయ్ వేదికగా ఐసీసీ అకాడమీలో జరుగుతున్న మ్యాచ్ లో వర్షం కారణంగా 50 ఓవర్లకు జరగాల్సిన మ్యాచ్ 20 ఓవర్లకు కుదించారు. భారత బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో మొదట బ్యాటింగ్ చేసిన శ్రీలంక ఒక మాదిరి స్కోర్ కే పరిమితమైంది. నిరీ?త 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 138 పరుగులు చేసింది. 42 పరుగులు చేసిన చమిక హీనతిగల టాప్ స్కోరర్ గా నిలిచాడు. భారత బౌలర్లలో కనిష్క్ చౌహాన్, హెనిల్ పటేల్ చెరో రెండు వికెట్లు తీసుకున్నారు. కిషన్ కుమార్ సింగ్,దీపేష్ దేవేంద్రన్,ఖిలాన్ పటేల్ తలో వికెట్ పడగొట్టారు. వర్షం కారణంగా మొదట బ్యాటింగ్ చేయాల్సిన వచ్చిన శ్రీలంకకు మంచి ఆరంభం లభించలేదు. ఆ జట్టు 28 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. దుల్నిత్ సిగేరా (1), విరాన్ చాముదిత (19), కవిజ గమాగే (2) ముగ్గురూ తక్కువ స్కోర్ కే ఔటై నిరాశపరిచారు. ఈ దశలో శ్రీలంక జట్టును విమత్ దిన్సారా, చమిక హీనతిగల ఇన్నింగ్స్ ను ముందుకు తీసుకెళ్లారు. జట్టు వికెట్ల పతనాన్ని ఆపుతూ భాగస్వామ్యాన్ని నిర్మించి జట్టును ఆదుకున్నారు. నాలుగో వికెట్ కు 45 పరుగులు జోడించిన తర్వాత లంక కెప్టెన్ విమత్ దిన్సారాను కనిష్క్ చౌహాన్ పెవిలియన్ కు పంపాడు. కెప్టెన్ ఔట్ కావడంతో శ్రీలంక 73 పరుగుల వద్ద నాలుగో వికెట్ ను కోల్పోయింది. కిత్మా విథనాపతిరణ, ఆదం హిల్మీ కూడా ఎక్కువ సేపు క్రీజ్ లో నిలబడలేకపోవడంతో లంక జట్టు 84 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో సేథ్మికా సెనెవిరత్నే, చమిక హీనతిగల అదుతేంగా ఆడుతూ లంక జట్టుకు ఒక మాదిరి స్కోర్ ను అందించారు. సేథ్మికా సెనెవిరత్నే 22 బంతుల్లోనే 30 పరుగులు చేసి చివర్లో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఒకే మాదిరి టార్గెట్ తో బరిలోకి దిగిన ఇండియా ప్రస్తుతం 5 ఓవర్లు ముగిసేసరికి 2 వికెట్ల నష్టానికి 30 పరుగులు చేసింది. వైభవ్ సూర్యవంశీ (9), ఆయుష్ మాత్రే (7) స్వల్ప స్కోర్ కే ఔటయ్యారు

# జమ్ము బ్యూటీ అరవ స్టార్లతో బిజీ!







నేహా శెట్టి మెత్తని గులాబీ చీరలో అబ్బురపరి చింది, కాలాతీత గాంభీర్యాన్ని ఆలింగనం చేసుకుంది

మిషా నారంగ్ సాధారణ దుస్తులలో అప్రయత్నంగా మనోజ్ఞతను ప్రదర్శిస్తుంది

శ్రద్ధా శ్రీనాధ్ కెరీర్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. %-%జెర్సీ%-%తో టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చిన అమ్మడు తొలి సినిమాతోనే మంచి పెర్ఫార్మర్ గా ప్రూవ్ చేసుకుంది. %-%జోడీ%-,-% కృష్ణా అండ్ హిజ్ లీలా%-, -%మెకానిక్ రాకీ%-, -%డాకు మహారాజ్%-% లాటి చిత్రాల్లో నటించింది. కానీ నటిగా మాత్రం టాలీవుడ్ లో స్థిరపడలేకపోయింది. అందం, అభినయం అన్ని ఉన్నా? బిజీ స్టార్ గా మారలేకపోయింది. అందుకు ట్యాలెంట్ ఒక్కటే ఉంటే సరిపోదు. గ్లామర్ పాత్రలకు సై అంటే నిలబడగలం అన్న విషయాన్ని అమ్మడు ఆరంభంలోనే గుర్తించింది. ఆ రకంగా వచ్చిన చాలా అవకాశాలను వదలుకుంది.

**నాలుగేళ్ల తర్వాత బిజీ:**

నటిగా కొన్ని పరిమితులు విధించుకునే పని చేసింది. దీంతో ఆమె కంటే వెనుకొచ్చిన చాలా మంది తారలు అగ్ర హీరోయిన్లగా ఎదిగారు. ఇండస్ట్రీలో గ్లామర్ పాత్రలకు వచ్చే గుర్తింపు పెర్ఫార్మెన్స్ ఓ రియేంటెడ్ పాత్రలకు రాదు? అన్నది ఈ బ్యూటీ విషయంలో మరోసారి ప్రూవ్ అయింది. %-% జెర్సీ%-% తర్వాత రెండుమూడు సినిమాలు వెంట వెంటనే చేసినా ఆ తర్వాత కొత్త ఛాన్సులందుకోవడానికి ఏకంగా నాలుగేళ్లు సమయం పట్టింది. ఇదంతా అమ్మడి గ్రాఫ్ పరిశీలిస్తే అర్థమైన విషయం. చివరిగా సొగసరి తెలుగులో కమిట్ అయిన చిత్రం %-%కలియుగం 2064%- .

**రెండు సినిమాలతో బిజీ:**

కానీ ఈ సినిమా ఇంకా రిలీజ్ అవ్వలేదు. ఏడాది కాలంగా సెట్స్ లోనే ఉంది. అప్పటి నుంచి ఎలాంటి అప్ డేట్ కూడా రాలేదు. మరి శ్రద్ధా శ్రీనాద్ తాజా అప్ డేట్ ఏంటి? అంటే అరవ స్టార్లతో బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది విష్ణు విశాల్ కి జోడీగా -ఆర్యన్- అనే చిత్రంలో నటించింది. ఈ భారీ యాక్షన్ థ్రిల్లర్ లో అమ్మడు పేరుకే హీరోయిన్ తప్ప! అందులో శ్రద్ధాకి పెద్దగా గుర్తింపు అంటూ లేదు. ప్రస్తుతం %-%బ్రో కోడ్%-% అనే చిత్రంలో నటిస్తోంది. ఇదీ డీలే అవుతోన్న ప్రాజెక్ట్ . రెండు నెలల క్రితమే ప్రారంభమైంది. కానీ ఆ తర్వాత మళ్లీ ఎలాంటి అప్ డేట్ లేదు.

**అక్కడ ఎంట్రీకి భిన్నంగా:**

నటిగా కన్నడ, మలయాళ భాషల్ని కూడా టచ్ చేసింది. బాలీవుడ్ లో మాత్రం ఇంకా అడుగులు పెట్టలేదు. మరి కొత్త ఏడాదిలో అక్కడా అవకాశాల కోసం ప్రయత్నాలు మొదలు పెడుతుందేమో చూడాలి.

అమ్మడు నేటివ్ జమ్ము అండ్ కశ్మీర్. ఈ ప్రాంతం నుంచి వచ్చే బ్యూటీలు ముందుగా బాలీవుడ్ లోనే అడుగు పెడతారు. అటుపై సౌత్ సినిమాలపై దృష్టి పెడతారు. శ్రద్ధా శ్రీనాధ్ మాత్రం అందుకు భిన్నంగా మాలీవుడ్ లో లాంచ్ అయి అటుపై ఇతర భాషల్లోకి ఎంట్రీ ఇచ్చింది. మరి ఈ బ్యూటీ మళ్లీ టాలీవుడ్ ప్రయత్నాలు చేస్తుందా? అన్నది చూడాలి.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001
and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965